ఆంధ్ర పత్రిక
చందా వివరాలు

	విజయవాడ లో — రు. పై.	పోస్టుద్వారా — రు. పై.
1 నెలకు	9-40	10-00
3 నెలలకు	28-20	30-00
6 నెలలకు	56-40	60-00
12 నెలలకు	112-80	120-00

ఉదయం

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

విజయవాడ
శనివారం
11—2—1978
THEANDHRAPATRIKA
Regd. H/ VJ No. 4

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 64
సంచిక : 305
పుటలు : 8
వెల : 30 పైసలు

అందం-ఆకర్షణ-మన్నిక వేటికలయిక.,
చంద్రా ఆభరణములు నమ్మదగినవి.
H.O. చిలకలకప్పుడి, మచిలీపట్నం-2.

అత్యవసర వస్తువుల అధికోత్పత్తి. రవాణా. పంపిణీలకు కొత్త పథకం

పౌర సరఫరాల శాఖ ఖరారు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 : సమూహిక వినియోగ అత్యవసర వస్తువులు సామాన్య వస్తువులను సరసమైన ధరలకు లభించేట్లు కూడి చేసేందుకు సౌరసరఫరాలు, సహకార మంత్రిత్వశాఖ, ఉత్పత్తి పెంపుదలకూ, పంపిణీకి సంబంధించిన ఒక పథకాన్ని ఖరారు చేసింది. ఈ పథకంలో, ఉత్పత్తి, సేకరణ, పంపిణీ ముప్పగు వివిధ అంశాలు చేరివున్నాయి.

ఇదివరకు మాదిరిగా తాత్కాలిక పద్ధతులూ, స్వల్పకాలిక పరిష్కారాలూ కాకుండా, శాశ్వతమైన పరిష్కారాలు పద్ధతిని వెలకోల్పటం యింతకి ముఖ్య ఉద్దేశ్యం అని ఒక అధికార పత్రికా ప్రకటన పేర్కొంటున్నది.

ఈ కొత్త పథకంలో ఒక ప్రధాన లక్ష్యం యిదివరకే చోటువున్న అత్యవసర వస్తువులు పంపిణీని పటిష్టం చేయటం, కొత్త వస్తువులను అదనంగా, పంపిణీ వ్యవస్థ కిందకు తీసుకు రావటం. తృణధాన్యాలూ, చక్కెర, కిరోసిన్, వస్త్రాలూ, శాకతైలాలు, వనస్పతి, సామూహిక వినియోగానికి సంబంధించిన/కొన్ని ఎంపిక చేసిన ఉత్పాదన వస్తువులూ వీటిని ప్రారంభంలో యీ పథకం క్రిందకి వర్గీకరించారు.

టాయ్‌లెట్ సబ్బులు, బట్టల సబ్బులూ, ఉప్పు, తేయాకు, ఎక్సర్‌సైజ్ పుస్తకాలు, నోటుబుక్కులు మందులూ వంటి సామూహిక వినియోగానికి సంబంధించిన ఉత్పాదన వస్తువుల విషయంలో, వీటి నిర్వహణకు సంబంధించిన ఆయా మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతించి, ఉత్పత్తి, వాటి ఉత్పత్తి వాటిని లభించేయటం, వాటి పంపిణీ బాధ్యతలు యీ విషయాల గురించిన బాధ్యతను వహించవలసి వుంటుంది.

మొత్తం మీద ఆయా వస్తువుల అవసరాలను గురించి, తక్కువ స్థితిగతులలోని ప్రజల అవసరాలను గురించి, పదింపుచేసే బాధ్యతా అయా మంత్రిత్వశాఖలే వహించవలసి వుంటుంది.

తృణధాన్యాలూ, పప్పుధాన్యాలూ, వంట నూనెలూ, నమూనా గింజలూ, ప్రత్యామ్నాయ వస్తువుల అవాంతర విస్తరణ, ఏర్పాటు చేయటం యీ పథకంలో ముఖ్యమైన అంశంగా, వుంటుంది. అదేరీతిగా, కావలసిన అత్యవసర వస్తువుల దిగుమతుల అంశం కూడా, పథకంలో ముఖ్యంగా కన్పిస్తుంది.

నిల్వచేయటం, రవాణా పంపిణీ వ్యయాలలో హేతుబద్ధతను సాధించుటకు కూడా ప్రయత్నం జరుగుతుంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో వస్తువులు కొటాయింపులోను, ధరలలోనూ తేడాలను తొలగించుటకు కూడా ప్రయత్నం జరుగగలదు.

ప్రభుత్వం ప్రయివేటు రంగాల్లో ప్రస్తుతం వున్న అనుబంధ సరుపాయాలను పూర్తి ప్రయోజనం పొందగల మేరకు వుపయోగించుకోవాలని కూడా, పంకల్పించినట్లు యీ పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

పట్టణ ప్రాంతాల్లో వినిమయ సహకార ఏర్పాట్లను విస్తృతం చేయటానికి ప్రాధాన్యం యివ్వబడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, మార్కెటింగ్ వ్యవస్థను పటిష్టం చేయుటకు ప్రాముఖ్యం ఇవ్వబడుతుంది.

వినిమయ వస్తువులు సక్రమంగా పంపిణీ జరిగేటట్లు చూడటానికి యీ విధంగా ప్రాధాన్యం ఇస్తారు. గ్రామపంచాయితీలకు కూడా, యీ విషయంలో బాధ్యత ఏర్పరచేందుకు ప్రాధాన్యం జరుగుతుంది.

2 వేలమంది జనాభాకు కనీసం ఒక దుకాణం వుండేట్లుగా, రిటయిలు దుకాణాలను అధికం చేయాలని కూడా ప్రతిపాదించబడింది.

ప్రభుత్వం పంపిణీ వ్యవస్థపైని నిఘా, పర్యవేక్షణ వుండేట్లుగా వినియోగదార్లకి ప్రవేశం వుండేలా, చట్టబద్ధమైన అధికారాలను నిఘా కమిటీలను నెలకొల్పాలని కూడా సూచించబడింది.

శ్రీమతి గాంధి భద్రతకు ఏర్పాట్లకై విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 : తమ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గాంధి ప్రసంగించే ఎన్నికల సభలపట్ల ప్రభుత్వం గట్టి భద్రతా ఏర్పాట్లు చేయాలని ఇందిరా కాంగ్రెస్ అగ్రనాయకులు 12 మంది నేడు కోరారు.

శ్రీ కమలాపతి త్రిపాఠి, శ్రీమతి ఎం. చంద్రశేఖర్, డాక్టర్ శంకర్ దయాల్ శర్మ, ఎ. పి. శర్మ మున్నగు ప్రభృతులు యీ ప్రకటన విడుదల చేశారు.

ఎన్నికల సభల్లో శ్రీమతి గాంధిపై దాడులు జరిగినట్టు ధార్వార్‌నుంచి వచ్చిన ఆందోళనకరమైన వార్తలను గురించి వారు ప్రస్తావిస్తూ, అన్ని పక్షాల నాయకులు ఎన్నికలలో ఎలాంటి అవరోధాలు లేకుండా స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి, వారి వ్యక్తిగత భద్రతకు ఏర్పాట్లు చేయడం ప్రభుత్వం ప్రాథమిక బాధ్యత అని వీరు పేర్కొన్నారు.

పశ్చిమ బెర్లిన్‌లో ఇద్దరు ఆనంద్ మార్గీయుల ఆత్మాహుతి

పశ్చిమబెర్లిన్, ఫిబ్రవరి 10 : ఈనెల 8వ తేదీన ఇక్కడ బహిరంగ ప్రదేశంలో ఆనందమార్గానికి చెందిన ఒక పురుషుడు, ఒక స్త్రీ ఆత్మాహుతి చేసుకున్నారని పోలీసులు నిన్న తెలియజేశారు.

నగరం కేంద్రభాగంలో ప్రసిద్ధిచెందిన ఒక చర్చివద్ద వారు ఆత్మాహుతి చేసుకున్నారు.

ప్రకంపనలతో పేదరికం వున్నందుకు విరసనగా తాము ప్రాణ త్యాగం చేసినట్లు వారి పత్రికావున్న సూట్‌కేసు ప్రక్కనవున్న కరపత్రాలలో పేర్కొనబడి వున్నది. ఈ కరపత్రాలు ఇంగ్లీషు, జర్మన్ భాషలలో ముద్రించబడి వున్నవి.

ఎర్ చీఫ్ మార్షల్ పి. సి. లాల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: ఎర్ ఇండియాకు ఇండియన్ ఏర్‌లైన్స్‌కు రెండింటికీ, పూర్తికాలపు చైర్మన్‌గా ఎర్ చీఫ్ మార్షల్ శ్రీ పి. సి. లాల్ నియమితులైనట్లు నేడిక్కడ అధికారపూర్వకంగా ప్రకటన చేయబడింది.



9వ తేదీ మధ్యాహ్నం నెల్లూరు సమీపమున వేదాయపాళెం స్టేషనులో గూడ్సుబండికి డీ కొన్న మద్రాసు—హౌరా జనతా ఎక్స్‌ప్రెస్ దృశ్యము

జనతా తిరుగుబాటుదార్లకు పార్టీ బహిష్కరణ: ప్రధాని హెచ్చరిక

బెంగుళూరు, ఫిబ్రవరి 10 : రానున్న అసెంబ్లీ ఎన్నికలలో జనతా అధికారాభ్యర్థులపై పోటీని విరమించుకోనట్లయితే పార్టీనుంచి తొలగించడం జరుగుతుందని ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు జనతా తిరుగుబాటు అభ్యర్థులకు గట్టి హెచ్చరిక చేశారు.

కోలార్‌లో పెద్ద బహిరంగ సభలో శ్రీ దేశాయ్ ప్రసంగిస్తూ తిరుగుబాటు దారులకు బోటు చేసే ముందు ఒకటి, రెండు సార్లు ఆలోచించ వలసిందిగా వోటర్లకు విజ్ఞప్తి చేశారు. తిరుగుబాటు అభ్యర్థులు పార్టీకి విరోధులుగా వ్యవహరించ లేనప్పుడు ప్రజలకు విరోధులుగా ఎలా వ్యవహరించ గలరని ఆయన అడిగారు. ఏదో కొంత క్రమశిక్షణ అవసరం వుండాలి. ఆ క్రమశిక్షణను అమలు జరపడం జరుగుతుంది అని ఆయన సభికుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

ఒక స్థానానికి ఒకరికంటే ఎక్కువ మంది అభ్యర్థులు వున్నప్పుడు ఒకరిని మాత్రమే ఎంపిక చేస్తామని అంతిమాత్రాన ఇతరులు అనర్హులు అని అర్థం కాదని ఆయన చెప్పారు. చట్టం ద్వారానే క్రమశిక్షణను తేలేదని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణను అలవరచుకోవాలని జరుగుతున్న ఉద్యోగుల ద్వారాకాకుండా ఆచరణ ద్వారా సాధించాలని ఆయన అన్నారు.

జనతాపార్టీ ఈ సంప్రదాయాన్ని నెలకొల్పదలచిందని ఆయన చెప్పారు. ప్రజాస్వామ్యం సక్రమంగా పని చేయకపోయినట్లయితే సగటు మనిషిలో నిర్భయంగా వుండలేదని, అభివృద్ధి అర్థవంతం కాబోదని ఆయన అన్నారు. అత్యవసర పరిస్థితి, ఏమీరుంలో ఇవి హెచ్చరించబడినాయన్నారు. లోక్‌సభ ఎన్నికలు జరిగినప్పుడు మాత్రమే ప్రజలు భయాన్ని వీడబోవారని ఆయన తెలిపారు.

కర్నాటక ప్రజలు రానున్న అసెంబ్లీ ఎన్నికలలో డబ్బును లేదా సంబంధాలను లేదా బలగాలబడికి పరిగణన యివ్వకుండా ఓటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఓటుచేయాలని ఆయన కోరారు.

దేశంలో ఎక్కడా లేకుండా అవినీతి కర్నాటకలో ప్రబలడం మొలంగానే దేవరాజఅర్స్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయడం జరిగిందని ఆయన వివరించారు.

ప్రధానినే ప్రత్యవమానం చేయగల నిర్భయ స్థితి

ఎవరయినా సరే ఎంత హీనస్థితిలో, కడు పేదరికంలో మగ్గుతూ వుండే వాళ్ళైనా సరే, ప్రధాన మంత్రిని ఆ వాక్తివి కనుక అవమాన పరిచినట్లయితే తిరిగి బదులుకు బదులు అప్పగించటం జరిగే స్థితి దేశం చెరుకోవాలి, అని ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ పేర్కొన్నారు.

ఇక్కడికి సుమారు 60 కిలోమీటర్ల దూరంలోని కోరులో ప్రధాని పెద్ద బహిరంగ సభలో మాట్లాడుతూ, దేశం ఎంత నిర్భయమైన స్థితిని సాధించాలని కోరుతున్నామూ అంటే, ఒకవేళ ప్రధాని మంత్రి ఎంతటి పేదరికంలోనూ, హీన స్థితిలోను వున్న వాక్తివయినా సరే అవమాన పరిచేట్లయితే, తిరిగి అవ్యక్తి ప్రధానిని జాగ్రత్త, వాళ్ళ అట్లా వ్యవహరించవద్దు అని చెప్పగల ధైర్యం వుండేటంతటి నిర్భయమైన దశకు చేరుకోవాలని అభిలషిస్తున్నాను. అని ప్రధాన మంత్రి చెప్పారు.

భయం మీరాలనే, ప్రజలు తమ అసరపరిస్థితిలో ఏ మాత్రము ప్రతిఘటన శక్తిలేనివారుగా వుండిపోయారు. అని శ్రీ మొరార్జీ అన్నారు. ప్రజలు నిర్భీకులై వుండాలని జనతా ప్రభుత్వం వాంఛిస్తోంది. ప్రజలు శక్తియుతంగా వుంటే, వారికి సేవ సేసేవారునూ శక్తిమంతంగా, పటిష్ఠంగా వుండగలరు, అని ప్రధాన మంత్రి వాకుచ్చారు.

జనతా పార్టీ విచ్ఛిన్నం కాబోదు, అని ప్రధాన మంత్రి స్పష్టీకరించారు.

అట్లా (విచ్ఛిన్నం అవుతుందనే) ఆలోచనలు చేస్తున్న వారే విచ్ఛిత్తికి లోనైనారు. జనతా పార్టీ విచ్ఛిన్నం కాబోదు. కాకపోగా దినదిన ప్రవర్ధమానంగా శక్తి సంపన్నం అవుతుంది అని శ్రీ మొరార్జీ పేర్కొన్నారు.

బ్రహ్మచారి విమానం వ్యవహారంలో మాజీ ప్రధాని కుటుంబం ఆసక్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 : అత్యవసర పరిస్థితిలో స్వామి వీరేంద్ర బ్రహ్మచారి దిగుమతి చేసుకున్న విమానం, నిషేధిత రద్రవ్యంతో కొనుగోలు చేసిందే నని, బ్రహ్మచారి చెప్పినట్లుగా అది విరాళంగా ఇవ్వబడ్డది కాదని షా కమిషన్‌వద్ద తగిన సాక్ష్యాధారాలు ఉన్నాయి.

కమిషన్‌వద్దగల ఈ సాక్ష్యాధారాలవల్ల, విమానం దిగుమతిలో మాజీ ప్రధాని భవనంలో ఎవరికయినా సౌక్యం వున్నదా, లేదా అన్నది కమిషన్ పరిశీలన చేస్తున్నదని పదవీ న్యాయమూర్తి షా కేంద్రమాజీ వాణిజ్యమంత్రి ప్రొఫెసర్ డి.పి. చటోపాధ్యాయకు చెప్పారు.

మాజీ ప్రధాని కుటుంబ సభ్యులలో ఎవరికయినా, ఈ దిగుమతి వ్యవహారంలో ఆసక్తి లేదన్న విషయాన్ని తాము పూర్తిగా కొట్టివేయజాలమని, అయితే లేనప్పుడు గట్టి బుజువేదీ లేదని శ్రీ చటోపాధ్యాయ కమిషన్‌కు చెప్పారు.

స్వామి వీరేంద్ర బ్రహ్మచారి పెట్టుకున్న దరఖాస్తు చాలా వేగంగా పరిశీలించబడిందని వ్యాయమూర్తి షా వ్యాఖ్యానించారు. అందులో ఎం. ఫైఫ్ మోడల్ విమానాన్ని జమ్ము కాశ్మీర్‌లోని ఉధంపూర్ జిల్లాలోగల అర్జిన్ ఆశ్రమంలో, విమానం ఉత్పత్తిదారుల సంస్థ ఎయిర్ క్రాఫ్ట్ కార్పొరేషన్ (అమెరికా) తమకు బహూకరించారని బ్రహ్మచారి పేర్కొన్నారు.

వీరేంద్ర బ్రహ్మచారికి దరఖాస్తుకు చెందిన ఫైలు, ఒకశాఖనుండి మరొకశాఖకు చాలా వేగంగా తరలించబడిందని, ఇలా తరలించడం వల్ల, ఈ దరఖాస్తును త్వరగా పరిష్కరించడం వల్ల ఎవరయినా ఆసక్తి కలిగి ఉన్నారేమో అన్న ప్రశ్న ఉత్పన్న మయిందని న్యాయమూర్తి షా చెప్పారు.

ఫైళ్లను వేగంగా పరిష్కరించాల్సివచ్చి తమ అభిలాష అయినప్పటికీ— ఇంత వేగంగా పరిష్కరించడం వల్ల తమకు కొన్ని అపోహలు ఏర్పడ్డాయని ఆయన తెలిపారు.

విమానం దిగుమతిలో ఎవరో అసాధారణమయిన ఆసక్తిని కలిగిఉన్నట్లు తాము కూడా భావిస్తున్నామని శ్రీ చటోపాధ్యాయ అంగీకరించారు.

ఫైళ్ల త్వరగా తరలించబడడంలోనూ ఆసక్తి కలిగి ఉన్నారన్న విషయాన్ని తాము ఖండించజాలమని ఆయన అన్నారు.

ఆ ఫైలు తమవద్దకు వచ్చినప్పుడు, అందుకు సంబంధించిన అధికారులు పరిశీలించినట్లు చూశామని, అప్పటి పౌరవిమానయాన శాఖ డైరక్టర్ జనరల్ శ్రీ ఎస్. రామామ్మూరం అంటే తమకు విశ్వాసం కలదని, అందువల్లనే ఫైలుపై తాము సంతకం చేశామని శ్రీ చటోపాధ్యాయ వివరించారు.

హెచ్.ఎమ్.టి.వాచీలఉత్పత్తి ఏటా 10లకలకు పెంచేలక్ష్యం

—రజతోత్సవాలలో ప్రధాని ప్రకటన

బెంగుళూరు, ఫిబ్రవరి 10 : ప్రభుత్వ యాజమాన్యంలోని హిందుస్థాన్ యంత్ర పరికరాల కర్మాగారం — హెచ్. ఎమ్. టి — చేతిగడియారాల (వాచీలు) ఉత్పత్తి వచ్చే 5 ఏండ్లమీద, 60 లక్షల వాచీలకు పెంచటం జరుగుతుందని ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడ హెచ్. ఎం. టి. రజతోత్సవాలను ప్రారంభిస్తూ ప్రసంగించారు.

హెచ్. ఎం. టి ఇప్పటివరకు 50 లక్షల వాచీలను ఉత్పత్తి చేసిందనీ, ఏటా 10 లక్షల వాచీలను ఎక్కువగా వుత్పత్తి చేయాలని నిర్ణయించబడిందనీ, అరేతిగా, వచ్చే అయిదు సంవత్సరాలలో హెచ్. ఎం. టి. చేతి గడియారాల ఉత్పత్తి లక్ష్యాన్ని 60 లక్షలకు పెంచాలని ఉద్దేశించబడిందని, శ్రీ దేశాయ్ వివరించారు.

దేశం తిరోగతికి హెచ్. ఎం. టి. చేసిన దోహదాన్ని శ్రీదేశాయ్ ప్రశంసించారు. ఈ కృషివలన, ప్రభుత్వరంగం సంస్థల ప్రయోజనం గురించిన సందేహాలు అన్నీ పటాపంచలైనవని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ రంగంలో సాధించగల్గింది ఏమిటో హెచ్. ఎమ్. టి. ఒక మంచి ఉదాహరణ అని, యిందులో, మీరూ ఘనత అందరికీ — పేచీకి పెంటులూ, కార్మికులూ సహా అందరికీ— చెందుతుందనీ ప్రధానమంత్రి చెప్పారు.

హెచ్. ఎమ్. టి. తన ఉత్పత్తులను విస్తృతం చేసిందనీ, హెచ్. ఎమ్. టి. ఉత్పత్తులు, ప్రపంచం అంతటా ప్రశంసకు పాత్రం అయినదనీ, ప్రధాని చెప్పారు.

"నాకు ఈ రజతోత్సవాలూ, స్వర్ణోత్సవాలూ అంటే పరిగణనలేదు. కాని, యీ హెచ్.ఎమ్. టి. రజతోత్సవాలు జరపటానికి హెచ్.ఎమ్.టి. మంచి అర్హత, యోగ్యత సంపాదించుకొన్నది అని ఆయన చెప్పారు.

—:o:—

కాంగ్రెస్ ప్రచారానికి తుఫాన్ నిధులు వినియోగించలేదు

లి. యే ఆరోపణ ముఖ్యమంత్రి ఖండన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 10: తుఫాను బాధితుల సహాయ కార్యక్రమాలకు కేంద్రం కేటాయించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రచారానికి వాడిస్తున్నదని జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మధులిమాయే చేసిన ప్రకటనను ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ ఖండించారు.

శ్రీ లిమాయే ఆరోపణనిరాధారమయినదనే కాక, ఎన్నికల సమయంలో చేస్తున్న దుష్ప్రచారాని నిదర్శనమని శ్రీ వెంగళరావు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పేర్కొన్నారు. జనతా పార్టీ చేసే అసత్య ప్రచారాలకు ప్రజలు యోగ్యపాఠం నేర్పుతారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

తుఫాను బాధితుల సహాయ కార్యక్రమాలకు కేంద్రం కేటాయించిన నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదనే విషయాన్ని శ్రీ లిమాయే గ్రహించవలసిందని శ్రీ వెంగళరావు అన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నిధులు ముందుగా మంజూరు చేసిన మొత్తాలు వివిధ రంగాలకు నిర్దుష్టంగా కేటాయించబడినవని ముఖ్యమంత్రి అన్నారు.

తుఫాను నిధులను రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రచారానికి దుర్వినియోగం చేస్తున్నట్లు శ్రీ మధులిమాయి కాకినాడ సభలో ఆరోపించారు.

తుఫాను బాధితుల సహాయ కార్యక్రమాలకు కేంద్రం ఇచ్చిన గ్రాంటులు కంటే రాష్ట్ర ప్రభుత్వమే ఎక్కువ మంజూరు చేసిందని శ్రీ వెంగళరావు చెప్పారు.

తుఫాన్ దెబ్బ తిన్న ప్రాంతాల్లో పునరావాస కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేసిన కార్యక్రమం ప్రజలకు బాగా తెలుసునని ముఖ్యమంత్రి అన్నారు.

కరీంనగర్‌లో గోపాలరావుకు మద్దతు

కరీంనగర్ నియోజక వర్గంలో జనతా పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి, శ్రీ బి. లక్కారావు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ జి. ఆర్. గోపాలరావుకు కాంగ్రెస్ పార్టీ బలపరుస్తుందని శ్రీ వెంగళరావు ప్రకటించారు.

అలాగే కర్నూలు జిల్లా నంది కొట్కూరులో ఇండిపెండెంట్ అభ్యర్థి పోటీ చేస్తున్న మాజీ మంత్రి శ్రీ పుట్టా సుబ్బారెడ్డిని కాంగ్రెస్ పార్టీ బలపరుస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

వచ్చే పార్లమెంటు సమావేశంలో పార్టీ ఫిరాయింపులనిరోధంబిల్లు:రవీంద్రవర్మసూచన

ఏలూరు, ఫిబ్రవరి 10 : రాజకీయ పార్టీ ఫిరాయింపులు అరికట్టడానికి ప్రతిపక్షాలతో సంప్రదింపులు పూర్తి అయిన తర్వాత వచ్చే పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టబడుతుందని కేంద్రారోగ్యశాఖ మంత్రి శ్రీ రవీంద్రవర్మ నేడిక్కడ హెచ్. ఎమ్. హైస్కూల్ లో జరిగిన జనతాపార్టీ నగర ఎన్నికల బహిరంగసభలో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ రవీంద్రవర్మ తన ప్రసంగంలో, ఇందిరాగాంధి అధికారపరమైన నిర్ణయాలను విధానాలను నిరసిస్తూ పదవులకు రాజీనామాలు సమర్పించి స్వతంత్రులయినా, అదే ఎన్నికలలో పోటీచేసినా, ప్రజల న్యాయపు వ్యవస్థలో అధికారం ఉన్నదనేదాన్ని నిరూపించడం జరిగిందని అన్నారు. ఫిరాయింపులు అరికట్టడం కోసం ఇప్పుడు ఆలోచిస్తున్నారు, అందువల్ల నిరుద్యోగ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి అని ఆయన అన్నారు.

జనతా అభ్యర్థి శ్రీ ఏ. శ్రీరాములు రాష్ట్రంలోనే గాక అఖిలభారత స్థాయిలో ఖ్యాతినహెంచిన ఎస్. బి. బి. నాయకులని ఆయనను గెల్పించవలసిన బాధ్యత ప్రజలపై ఉన్నదని అన్నారు.

అంతకుముందు, జనతాఅభ్యర్థి శ్రీ శ్రీరాములు ప్రసంగిస్తూ జనతాపార్టీకి ప్రజాస్వామ్య విలువల పట్ల గౌరవం వున్నకారణంగా ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఏ తప్పులూ చేసినా యిప్పటికీ చేస్తున్నా ఆయనను ముఖ్యమంత్రిగానే, రాజమండ్రి ఎంపీగానే ఎన్నుకుంటారని అన్నారు.

జిల్లా జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ శర్మ, బ్రహ్మయ్య, కేంద్రమంత్రి శ్రీ వర్మ పరిచయం చేశారు.

శ్రీ వర్మ చమర్యాన్ని, శ్రీ పొందమూడి శ్రీరామమూర్తి తెలుగులోకి అనువదించారు. శ్రీ సరుకుమార్తి ఎంపీపీపదర్శన చేశారు. (స్వ. వి.)

కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై చర్చకు ఏప్రిల్ లో

ముఖ్యమంత్రుల సభ: అబ్దుల్లా, జ్యోతిబాసు సూచన

కలకత్తా, ఫిబ్రవరి 10 :కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై జాతీయ స్థాయిలో సమిష్టి అభిప్రాయాన్ని సాధించేందుకు అభిప్రాయ సామ్యం కల ముఖ్య మంత్రులు, వివిధ రంగాలకు చెందిన నాయకుల సమావేశం ఏప్రిల్ చివరలో జరుగుతుంది.

ఈ సమావేశం తదితర అంశాలతో పాటు కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నిన్న రాత్రి ఇక్కడ విలేకరులకు చెప్పారు.

ఈ విషయాన్ని సవివరంగా చర్చించడానికి ముఖ్యమంత్రులు తిడ్డరు నిన్న రెండవ రోజుగా 45 నిమిషాలపాటు సమావేశం జరిపారు.

ఈ సందర్భంలో ఇటీవల తాము పాట్నాలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను కలుసుకున్నప్పుడు తమ అభిప్రాయాలలో అయిన "స్నేహంలాగా ఏకీభవించారని" షేక్ అబ్దుల్లా తెలిపారు. భద్రతా ఆరోగ్యస్థితిలో శ్రీ నారాయణ్ ఆ సమావేశానికి హాజరు కాలేక పోవచ్చునని, అయితే ఆయన ఆరోగ్యం మెరుగుపడి సమావేశానికి హాజరు కాగలుగుతారని ఆశిస్తున్నామని కూడా షేక్ చెప్పారు.

కేంద్ర—రాష్ట్ర సంబంధాల సమస్యపై విస్తృత స్థాయిలో చర్చలు అవసరమనీ, ఈ సందర్భంలో పశ్చిమబెంగాల్ ముఖ్య మంత్రి తో కూడా తాము సమాలోచనలు జరుపుతున్నామని ఆయన అన్నారు.

సమావేశంలోపాటుగా ముగ్గురు సభలుగురు రోజు ఐదుగురు ముఖ్యమంత్రులు ప్రమేయం కల్పించాలని తాము భావిస్తున్నామని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ అబ్దుల్లా చెప్పారు. అధికారంబదలి, వికేంద్రీకరణ సమస్యకు ఇదమిత్థమైన రూపం ఇవ్వవలసి ఉంది అని ఆయన అన్నారు.

అధికార వికేంద్రీకరణ, రాష్ట్రాలకు స్వయం నిర్ణయాధికారం ఈ రెండు ఒకటే కాదా? అని ప్రశ్నించగా, ఎందుకుకాదు, లేదనేమిటి? అని శ్రీ అబ్దుల్లా సమాధానం చెప్పారు. కేంద్రం లాక్కొనేట్టుకోవలసిన అధికారాలు ఏమిటో పరిశీలించవలసి ఉంటుంది అని శ్రీదాసు అన్నారు.

అధికార వికేంద్రీకరణ ఏందాయితేస్థాయివరకు జరగాలని ప్రధానమంత్రి చేసిన సూచనను ధరువపురి ముఖ్యమంత్రుల దృష్టికి తీసుకురాగా, ముందు తేలజపింది కేంద్రం రాష్ట్రం సమస్య. రాష్ట్రాల నుంచి పంచాయితీల వంటి సంస్థలకు అధికారం బదలీ సమస్య అ తరువాత వస్తుంది అని షేక్ చెప్పారు.

రాష్ట్రాలకు ఇరువైపులగా అధికారం అవసరమనీ, కేంద్రాన్ని పటిష్టం చేయడానికిరాష్ట్రాలు సహకారాత్మక స్థాయికి దిగజార్చరాదని షేక్ ఉద్ఘాటించారు.

మరిది ఫెడరల్ రాజ్యాంగమూ కాదు, యూనిటరీ రాజ్యాంగమూ కాదు. ఈ విషయంలో ఉన్న సందేహాలు పర్యవసానాలు అని షేక్ అన్నారు. జనతాపార్టీ ఎన్నికల ప్రణాళికలోని కొన్ని అంశాలను ఉటంకిస్తూ, ఆర్థిక, రాజకీయ అధికారాన్ని వికేంద్రీకరించడం అవసరమని జనతా పార్టీ భావిస్తున్నదనీ, ఆ ప్రతిపాదికమీదనే అధికారం పంచాలని అన్నారు.

అత్యవసర పరిస్థితి, ఏమీరుంలో ఇవి హెచ్చరించబడినాయన్నారు. లోక్‌సభ ఎన్నికలు జరిగినప్పుడు మాత్రమే ప్రజలు భయాన్ని వీడబోవారని ఆయన తెలిపారు.

కర్నాటక ప్రజలు రానున్న అసెంబ్లీ ఎన్నికలలో డబ్బును లేదా సంబంధాలను లేదా బలగాలబడికి పరిగణన యివ్వకుండా ఓటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఓటుచేయాలని ఆయన కోరారు.

దేశంలో ఎక్కడా లేకుండా అవినీతి కర్నాటకలో ప్రబలడం మొలంగానే దేవరాజఅర్స్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేయడం జరిగిందని ఆయన వివరించారు.

వేదాయపాలెం ప్రమాదం

పురస్కరించుకొని ముగ్గురు ఉద్యోగుల సస్పెన్షన్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 : దక్షిణ మధ్య రైల్వే సూపరింటెండెంట్—విట్టగుంట జంట రైలుమార్గం సెక్షన్‌లో, నిన్న వేదాయపాలెం స్టేషనువద్ద 9 మంది మృతికి 10 మంది గాయపడడానికి దారితీసిన రైలు ప్రమాదం సందర్భంగా, ఒక అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్‌నూ, ఒక స్విచ్ మెన్‌నూ ఒక సిగ్నల్ ఇన్‌స్పెక్టర్‌నూ, యీ ముగ్గురినీ రైల్వే పరిపాలనాధికార వ్యవస్థ సస్పెండు చేసింది.

రైల్వే భద్రతా మహాపాల అడిషనల్ కమిషనర్ (సేఫ్టీ వర్క్స్) ఫిబ్రవరి 13 న నెల్లూరులో, యీ ప్రమాదం గురించి పట్టుబడ్డమైన దర్యాప్తు నిర్వహిస్తారు.

ప్రమాదం గురించి విస్తరోదనీ, రైల్వే మంత్రి శ్రీ మధు దండావతే, ఆ వ్యక్తులనీ పార్లమెంటులో క్షమాపణ చెప్పి పొందుతున్నట్లు చూచి వారిని వివరాలు అడిగారు.

చనిపోయిన వారి ఆత్మాంతి సన్నిహిత బంధువులకు రు. 1000 వంతునా, గాయపడిన వారికి రు. 750 చొప్పున సహకరంగా సహాయం చెల్లించబడింది.

WANTED : Advertisement Executive

"REPU" Telugu Monthly requires a dynamic, impressive advertisement executive with proficiency in English. His responsibilities cover the collection of advertisements for the Journal besides seeing them through print. Selected candidates will be put on probation for 3 months, during which period he will be paid Rs. 300/ per month Candidates may apply with full particulars within 10 days to REPU, Telugu Monthly, Eluru Road, Vijayawada - 520 002.

పాండిచేరి ప్రభుత్వము

ప్రజా పనులశాఖ - కారైకల్

No. 216 PW/DB1/D2/2.2A/78 Dt. 4.2.78

టెండరు నోటీసు

భారత ప్రెసిడెంటు తరపున అర్హత గలిగిన, గుర్తింపబడిన కంట్రాక్టర్లనుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

ప.నెం.	పని పేరు	సుమారు అంచనా విలువ	ధరావతు
1.	యానాంవద్ద పి.డబ్ల్యు.డి.ఆఫీసు భవనముల నిర్మాణము.	రు. 1,94,760	రు. 4869

టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్—1, పి.డబ్ల్యు.డి., కారైకల్ వారిచే తేది 21—2—78 సా. 3—30 గం. వరకు స్వీకరించబడి అదేరోజు సా. 4—00గం. కు తెరువబడును. టెండరు ఫారములు, కంట్రాక్టు నిబంధనలను రు. 30 + సేల్సుటాక్సు (ముప్పయి రూపాయలు, ఆన్లైన్ సేల్సుటాక్సు చెల్లించి) 17—2—78 సా. 5 గం. వరకు అసిస్టెంటు ఇంజినీర్, పి.డబ్ల్యు.డి., యానాం వారి ఆఫీసు నుండి పొందవచ్చును.

స్థితిపత్రములో ధరావతు సొమ్ము నెల్లించని కంట్రాక్టర్ల టెండర్లు నిరాకరించబడును.

కె ఎ ఇన్డ్రూస్

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్—1, పి.డబ్ల్యు.డి. కారైకల్

జిమ్మలమడుగు గ్రామ పంచాయితి

టెండరు నోటీసు

ఆర్. ఒ. పి. నెం. 370/77. తేది 9—2—78

ఇందుమూలముగా తెలియ జేయడమేమనగా, జమ్మలమడుగు గ్రామ పంచాయితి వారి వాటర్ ఎర్కు ఎక్స్టెన్షన్ పని చేయుటకు గ్రామ పంచాయితి కార్యనిర్వహణాధికారి వారిచే పంచాయితి ఆఫీసు వద్ద 20—2—78 తేదీ ఉదయము 10—30 గంటలమొదటి సాయంత్రము 4.00 గంటల వరకు టెండర్లు తీసుకోబడును టెండరు దాఖలు చెయువారు ఎస్టిమేటు మొత్తములో 5% డిపాజిట్టు చెల్లించి రశీదు టెండరుకు జతపరచి పంపుకోవలెను. ఏకాలములో రాని టెండర్లు డిపాజిట్టు చెల్లించకుండా పంపుకున్న టెండర్లు నిరాకరించబడును. అదే దినము సాయంత్రము. 4.30 గంటలకు హాజరైన టెండరు దార్లు సమక్షములో టెండర్లు తెరువబడును టెండరు కండిషనులు, మిగత వివరములు ఆఫీసు పని చెయు దినములందు తెలుసుకొనవచ్చును.

పని వివరము	రమారమి ఎస్టిమేటు	చెల్లించ వలసిన డిపాజిట్టు	కాలపరిమితి
18,800 అడుగులు 3 అంగుళాల పైపులైను వేయుట (జాయింటింగు ఫిట్టింగు మట్టివనితోకలిపి)	రు. 40,000	రు. 2,000	6 నెలలు

వేలము నోటీసు

ఇందుమూలమున యావన్మందికి తెలియజేయడ మేమనగా 1978—79 సం. జమ్మలమడుగు గ్రామ పంచాయితి వారి (1) దినమార్కెట్టు, (2) బండ్ల మెట్ట, (3) కమేల (4) బస్సు స్టాండులలో పంకములు వసూలు చేయుటకున్ను, (5) పంచాయితి వారి 6 స్థల్పు బొడ్డుగ ఇచ్చుటకు బహిరంగ వేలములు 4—3—78వ తేది శనివారము సాయంత్రము 3 గంటలకు జమ్మలమడుగు గ్రామపంచాయితి కార్యాలయములో శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచే గాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని వేయబడును. వేలము కండిషనులు వగైరాలు ఈ ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

పేటముపేరు	వివరములు	కట్టవలసిన డిపాజిట్టు
1. దిన మార్కెట్టు		రు. 1000 —
2. బండ్ల మెట్ట		రు. 500 —
3. కమేల		రు. 500 —
4. బస్సు స్టాండు		రు. 500 —
5. స్థల్పు		రు. 200 — ఒక్కొక్కదానికి

మరియు

ఈ పంచాయితీ క్రింద తెలిపిన వాటిని 1978—79 సం.నకు వస్సూలు చేయుటకు టెండర్లు 6—3—78వ తేది సోమవారము ఉదయము 10 గంటల నుంచి సాయంత్రము 4 గంటలకు టెండర్లు శ్రీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే తీసుకొని అదేదినము సాయంత్రము 4—30 గంటలకు హాజరైన కంట్రాక్టర్ల సమక్షములో తెరువబడును.

1. ఈ పంచాయితికి రెండు కనువు బండ్లకు ఎద్దులు, డ్రైవర్లు బండ్లు సప్లై చేయుటకున్ను మరియు మైలుబండికి ఒక ఎద్దును డ్రైవరును సప్లై చేయుటకు. బండి ఒక్కొక్క దానికి రు. 200—00 డిపాజిట్టు చెల్లించవలయును.
2. పంచాయితికి కావలసిన స్టేషనరీ సామానులు సప్లై చేయుట.
3. (ఎ) రుసుం యు పెరకవుల్లలు కట్టుట, (బి) పాడిమున్నుడు, (సి) గంపలు మరియు పిరిశెట్లకు ఎలక్ట్రిక్ బల్బులు, ట్యూబులు, చోకులు వగైరాలు పై రెండు మూడు బాటములకు రు. 25/— వంతున ఒక్కొక్కదానికి డిపాజిట్ చెల్లించవలయును. టెండరు కండిషనులు వగైరాలు ఈ ఆఫీసు పనిచేయుకాలములో తెలిసికొనవచ్చును.

[సం] జి. ఓబయ్య,
కార్యనిర్వహణాధికారి.

గ్రామపంచాయితి ఆఫీసు.
జమ్మలమడుగు, తేది. 9—2—78.

ఆర్. సి. నం. 210/78 ఏ — తేది : 6—2—1978

గుంతకలు మునిసిపాలిటి

1978-79 సాంవత్సరికి వేలము ప్రకటన

1978—79 సంవత్సరమునకు అనగా 1—4—1978 నుండి 31.3.1979 వరకు యీ క్రింద కనబడిన వాటిలో గుత్తలను, మరియు ఫీజులు వసూలు చేసుకొను అధికారమును మునిసిపలు కమీషనరుగారిచే గాని, లేక వారిచే అధికారము పొందిన వారిచే గాని బహిరంగముగా మునిసిపలు ఆఫీసు నందు 1—3—1978 తేదీ బుధవారము ఉదయము 11 గంటలనుండి వేలము వేయబడును. అదినమందు వేలము పూర్తి కాని ఎడల, వేలము పూర్తి అగువరకు ఏ తేదికైనను సదరు వేలము కమీషనరు గారిచే పొడిగించబడును. సదరు వేలములన్నియు ఫిబ్రవరి నెల అనంతపురం జిల్లా గజెట్టులో ప్రచురించబడిన, గుంతకల్లు మునిసిపలు కౌన్సిలు నోటిఫికేషనులోని షరతులకు లోబడి యుండును. ఇతర వివరములు మునిసిపల్ ఆఫీసునుండి పొందవచ్చును.

గుత్త వివరములు.	వసూలులోపల్గొనుటకు కట్టవలసిన ధరావత్తు మొత్తం	కమీషనర్చెప్పిన పర్సెంటేజి మొత్తము.
1. దినము వారమునకు జరుపబడు పబ్లిక్ మార్కెట్టులో రుసుము వసూలుచేయు అధికారము, మరియు లోడ్జింగ్ హౌస్సులలో వస్తువుల అమ్మకం సంకరుసుము వసూలు చేసుకొను హక్కు.	రు. 1000	రు. 75000
2. దినము జరుప బడు మార్కెట్టు లోని మాంసము దుకాణములపై రుసుము వసూలు చేసుకొను హక్కు.	రు. 200	రు. 30000
3. పశువధ శాలలో రుసుము వసూలుచేయు అధికారము: పశు మాంస దుకాణములపై ప్రతి దినము రుసుము వసూలు చేసుకొనువాక్కు	రు. 100	రు. 3000
4. మేకలు గొర్రెల వధ శాలలో రుసుము వసూలు చేసుకొను హక్కు	రు. 200	రు. 8000

మునిసిపలు ఆఫీసు
గుంతకల్లు
తేది : 6—2—78

(సం) కె వెంకట రెడ్డి
కమీషనరు మరియు ప్రత్యేకాధికారి,

అమ్మకం

మామిడి తిరిగి ఇంజిన్ నం. [illegible] అమ్మకానికి వున్నది. బేరం సూచన — 1973 [illegible] నం. [illegible] MZ 3641 వారంటీ [illegible] కలుసుకోవలెను.

మెస్సర్స్. సయ్యద్ [illegible] మొయిద్దీన్
రాజమహల్ విలాస్,
పోస్ట్ నం. 199
H.No. 30/36 సెట, కర్నూలు.

వైద్యం

హోమియోపతి వైద్య శిక్షణ వివరాలు ఇంటిమీద తపాలు మూలంగా తెలుసుకోవచ్చును. ఉచిత వివరాలకు:
హోమియోపతి స్టడీ వర్కిల్,
21, టవరు హౌస్ రోడ్డు,
మధురై—625001. తమిళనాడు.

విశాఖపట్నం పోర్టుట్రస్టు

ఓర్హాండ్లింగ్ కాంట్రాక్ట్స్

టెండరునోటీసు నెం CME/26/78

"వార్ఫ్ క్రేకౌటర్‌పై సెక్యూరిటీ టవర్‌కు పవర్ సరఫరా, ఎలెక్ట్రిఫికేషన్ పనులకు" అమలుపరచ గల కంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు 8—3—1978 ఉ. 11 గంటలవరకు కోరబడుచున్నవి. అంచనా విలువ రు.53,000. టెండర్లు అదేరోజు ఉ. 11.05 గంటలకు తెరువబడును. టెండరు డాక్యుమెంట్లు 6,3.78 వరకు మాత్రమే ఆఫీసు పనివేళలలో జారీచేయబడును. పై తెలిపిన తేది, సమయమునకు తర్వాత అందిన టెండర్లు పరిశీలించబడవు. టెండరర్లు టెండరు డాక్యుమెంట్ల సరఫరా కోసం తమ దరఖాస్తులతో పాటు పై తరహా పనులను లోగడ నిర్వహించిన వివరములు, బుజువులు, ఇటీవలి పాత్రసీ సర్టిఫికెట్, బ్యాంకుఖాతా క్లియరెన్సు సర్టిఫికెట్, మరియు పరంజాపుడు పార్టిసిపేషన్ ఫీజ్‌ను దాఖలు చేయవలెను.

అనక్షరులు టెండర్లు రు.25/—ఇరవై అయిదు రూపాయలు మాత్రం) వగైరాగా సైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసర్, విశాఖపట్నం పోర్టు ట్రస్టు (Allocation No. 778/005/007) వారికి చెల్లించి, వారినుండి తీసుకొన్న రసీదును దరఖాస్తులో జతపర్చి చీఫ్ మెకానికల్ ఇంజినీర్, విశాఖపట్నం అవుటర్ హార్బర్, విశాఖపట్నం—1 వారికి టెండరు ఫారములు సరవరానిమిత్తం దాఖలు చేయవలెను. పోస్టుద్వారా డాకుమెంట్లు పొందదలచినవారు పోస్టల్ ఖరీదునిమిత్తం అదనంగా రు. 5 (అయిదు రూపాయలు మాత్రం) చెల్లించవలెను. టెండరు డాకుమెంట్ల ఖరీదు, పోస్టల్ చార్జీలు ఎట్టి పరిస్థితిలో వాపసు యివ్వబడవు.

పై నిబంధనలకు లోబడక ఏ పార్టీ కైనను టెండరు ఫారములు జారీచేయకుండుటకు చీఫ్ మెకానికల్ ఇంజినీర్, విశాఖపట్నం, అవుటర్ హార్బర్, విశాఖపట్నం పోర్టుట్రస్టు, విశాఖపట్నం వారు హక్కు కలిగియుండురు.

చీఫ్ మెకానికల్ ఇంజినీర్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు

టెండరు గడువు పొడిగింపు ప్రకటన

స్పెసిఫికేషన్ ఏపిటి 97/77 కు సంబంధించి గరిష్ఠ — కెక్కలి కొరకు 132 కె.వి. డి.సి. గాల్వనైజుడు టవర్లు సప్లయి చేయుటకు, స్పెసిఫికేషన్ ఏపిటి 98/77 కు సంబంధించి నిజదరోలు— తీసుకరం కొరకు 132 కె.వి. డి.సి. గాల్వనైజుడు టవర్లు సప్లయి చేయుటకు సంబంధించిన టెండర్లు వేయవలసిన ఆఖరు తేది— 28—2—1978 వరకు పొడిగించబడినది.

తంతి : VIDYUCH KTI
ఫోను నెం : 30506
ఎక్స్‌టెన్షన్ : 246
టెలెక్స్: APSEB - HD—318
c 1496 78

సిహెచ్ వి [illegible],
చీఫ్ ఇంజినీర్, ఎలక్ట్రిసిటి
(ప్రాజెక్టులు)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - అటవీ శాఖ

ప్రకటన

ఈ క్రింద తెలుపబడిన కలప, వెదురు, పుల్లలకట్ట వేలము బహిరంగముగా అయా తేదీలలో, అయా డిపోలలో, జిల్లా అటవీశాఖాధికారి వారిచే గాని తెరువబడును. వేటకు సంబంధించిన యితర వివరములు, నిబంధనలు, జిల్లా అటవీశాఖాధికారి ఆఫీసు, వేలారునుండి పొందవచ్చును.

వేలము స్థలము	సాటతేది, కాలము	సరుకు వివరములు
కొయ్యలగూడెం వెదురు డిపో.	6—2—78 ఉ. 10.00గం.లకు.	సుమారు 1,00,000 అన్ని రకముల పైన వెదురు, చేబోలుల శ్వేస్టేషనులోని వెదురులో సహా.
పోలవరం వెదురుతోటలో (నూజివీడు తాలూకా) పోలవరం, నూజివీడు నుండి పోలవరము వరకూ విస్తృతపాట మార్గము.	9—2—78 ఉ. 10.00గం.లకు.	సుమారు 50,000 అన్ని రకముల వెదురు— కాళ్ల వెదురుతో టపాసరుకుతో సహా.
ఏలూరు డివిజను ఆఫీసునందు	10—2—78 ఉ. 11.00గం.లకు.	సుమారు 3,000 ఘ.మీ. పుల్ల.
ప్రభుత్వ డిపో జంగారెడ్డిగూడెం —డిపో— కన్నాపురం	15—2—78 ఉ 10.00గం.లకు.	సుమారు 300 సి.ఎం.టి. టేకు మారుజాతి కలప.
	16—2—78 ఉ 10.00గం.లకు.	సుమారు 300 సి.ఎం.టి. టేకు మారుజాతి కలప.
—డిపో— జంగారెడ్డిగూడెం —డిపో— కన్నాపురం.	22—2—78 ఉ 10.00గం.లకు.	సుమారు 300 సి.ఎం.టి. టేకు మారుజాతి కలప.
	28—2—78 ఉ. 10.00గం.లకు.	సుమారు 300 సి.ఎం.టి. టేకు మారుజాతి కలప.

వివరమైన సరుకు జాబితాలు పిటకాలమందు తెలుపబడును.

(సం) బి. వి. రావు,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, ఏలూరు.

IPR No. 143 Advt 78

కేంద్రంలో అధ్యతనభావిలో జనతా ప్రభుత్వ పతనం అసాధ్యం : ఇందిరాగాంధి ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 10 : కేంద్రంలో జనతా ప్రభుత్వం అధ్వరం. భారిలో జరుగు సమావేశంలో తాము అనుసరించవలసిన వ్యూహాన్ని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ చెప్పారు.

ఆంతరంగికమయిన విభేదాలవల్ల ప్రభుత్వం కొనసాగుతుందని, అయితే పాలక పక్షంలోని పెద్దపార్టీ చిన్నపార్టీని కలపివేయవచ్చునని ఆమె అన్నారు.

జనతాలో పెద్దపార్టీ ఆర్. ఎస్. ఎస్.అని అనుకొంటున్నారా అని విలేకరులు ప్రశ్నించగా, తాము జనసంఘం గురించి చెబుతున్నానని, జనసంఘానికి ఆర్. ఎస్ ఎస్. దేనికి వంటిదని ఆమె వివరించారు

అధ్యక్షత భావిలో తమ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదని, తనకు ఏ ఎన్నికలోను పోటీ చేసే ఆలోచన లేదని ఆమె చెప్పారు

రాజకీయంగా మీపార్టీకి వున్న అవకాశాలు ఏమిటని అడుగగా, ఇది అంత తేలికయిన విషయంకాదు అనిఆమె సమాధానమిచ్చారు.

తమపార్టీ నిజమయిన కాంగ్రెస్ అని, మెజారిటీ కార్యకర్తలు ఇందులోనే వున్నారని ఆమె పేర్కొన్నారు.

ఎం. ఎల్. ఎ. ఎల్. ఎంలో అధికశాతంగా శ్రీ నెల్లి దాయకత్వాన వున్న కాంగ్రెస్‌లో వుండివుండవచ్చునని, కాని కార్యకర్తలు అంతా జనతాపార్టీలోనే వున్నారని ఆమె తెలిపారు.

నానిర్ణయంలో మార్పులేదు: శ్రీ నిజలింగప్ప

బెంగుళూరు— ఫిబ్రవరి 10: జనతా పార్టీని వదలిపెట్టాలనుకున్న నిర్ణయం బాగా ఆలోచించిన మీదటనే తీసుకున్నానని అది తుది నిర్ణయమేనని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

పార్టీ ఫిరాయింపుదారులకు జోనలోకి ప్రవేశం కల్పించడం పట్ల తాము పార్టీని వదలవలసి వచ్చిందని అన్నారు.

13 మంది పార్టీ ఫిరాయింపుదారులకు జనతా టిక్కెట్టు యిచ్చారని, ప్రత్యామ్నాయ పేరులు సూచించినా లెక్కలోకి తీసుకోలేదని శ్రీ నిజలింగప్ప అన్నారు. ఇందిరా కాంగ్రెస్‌లో చేరమని అడిగారా అని ఆయన అన్నారు.

భారత్ - మంగోలియా విదేశాంగ మంత్రుల చర్చలు

— వాణిజ్య, సాంస్కృతిక ఒప్పందాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: భారతదేశం వచ్చిన మంగోలియన్ విదేశాంగ మంత్రి శ్రీ మంగలిన్ దుగర్‌సురేన్‌తో భారత విదేశాంగమంత్రి శ్రీ వాజపేయి నిన్న లుది విడత సంభాషణలు జరిపారు.

పరస్పరం ఆసక్తికరమైన పలు విషయాలను కాబూలో నియుక్తుడైన మన్మోహన్ సోమరియా ఇథియోపియా సంపూర్ణ మున్నగు అంశాలన్నిటిని వారు చర్చించినట్లు విదేశాంగ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఈసమస్యలకు సంబంధించిన వారు వానిని పరస్పరం సంప్రదింపులతో శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఉభయులు పునర్నిశ్చయించుకొనడం జరిగిందని తెలియ వచ్చింది.

బుధవారం రాత్రి శ్రీ దుగర్‌సురేన్ గౌరవార్థం శ్రీ వాజపేయి విందు చేశారు. నేడు శ్రీ వాజపేయి గౌరవార్థం శ్రీ దుగర్‌సురేన్ విందునేర్పరుచ్చి.

తాము జరిపిన విందులో ప్రసంగిస్తూ శ్రీ వాజపేయి— అన్ని దేశాలతో పరస్పర ప్రయోజనకరమైన విధానం అవలంభిస్తూనే, పక్కన ఉన్న పొరుగు రాజ్యాలతో సంబంధాలు మెరుగు పడడానికి ప్రథమ స్థానం ఈయడం భారత విధానం అన్నారు. ఈ ప్రయత్నంలో మరింత సన్నిహిత స్నేహ సంబంధాలు సాధించడం గత కొలవు అపోహలను తొలగించడం పరస్పరం ప్రయోజనకరమైన కొత్త సహకార అవకాశాలను గుర్తించడం తమ కృషి అన్నారు శ్రీ వాజపేయి.

ఆసియా ఉద్యమ విజయాన్ని గురించి శ్రీ వాజపేయి వక్కాణిస్తూ బుద్ధుని కాలం నుండి కూడా సంబంధాలు గల భారతి ఆసియా పేర్కొన్నారు.

ఎం. ఎల్. ఎ. ఎల్. ఎంలో అధికశాతంగా శ్రీ నెల్లి దాయకత్వాన వున్న కాంగ్రెస్‌లో వుండివుండవచ్చునని, కాని కార్యకర్తలు అంతా జనతాపార్టీలోనే వున్నారని ఆమె తెలిపారు.

బెంగుళూరులో ప్రధానికి ఘనస్వాగతం

బెంగుళూరు, ఫిబ్రవరి 10: కర్ణాటకలో రెండురోజుల పర్యటనకు నిన్న రెండుగంటకు ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ విడిక్కడకు వచ్చినప్పుడు అయనకు ఘనస్వాగతం లభించింది.

గవర్నరు శ్రీ గోవింద్ నారాయణ, జనతా పార్టీ నాయకులు శ్రీ వీరేంద్రపాటిల్, శ్రీ హెచ్. డి. దేవెగౌడ, సివిల్ పోలీసు దళాధిపతులు శ్రీ మొరార్జీకి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

శ్రీ దేవెగౌడ వెంటపాగా, ప్రధానమంత్రి పాలికార్టర్‌లో కోలారుకు బయలుదేరి వెళ్లారు.

మాండ్య, మైసూరు, మంగళూరు, బెల్గాం, హుబ్లి, దేవంగెరె, తుంకూరు ముప్పుగు ప్రాంతాల్లో బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగిస్తారు.

వణికిన కమిషన్‌పట్ల సం. పతిపుల సంఘం సమావేశంలో కూడా ఆయన పాల్గొనవలసి ఉంది. హెచ్. ఎం. టి. రజితోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. రేపు రాత్రి మద్రాసుకు వెడతారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 : ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో ఇటీవల సంభవించిన తుఫాను వల్ల దెబ్బతిన్న వారి పునరావాస కృషిలో తోడ్పడేందుకై మారిషస్ ప్రధానమంత్రి శ్రీదామగూలామ్ భారత ప్రధానమంత్రి నిమిత్తం 6 లక్షల రూపాయలు విరాళం పంపారు.

మద్రాసు యూనివర్సిటీ ఉపకులపతి ఉద్యోగానికి దరఖాస్తు

[illegible] 10 : మద్రాసు— [illegible] ఉపకులపతి పదవికి మద్రాసులో ప్రస్తుతం మెజిస్ట్రీరియల్ అధ్యక్షులు ఉద్యోగ విచ్ఛేదనకు నిల్వారు జిల్లా కలెక్టరు శ్రీ టి. మునె వెంకటప్ప ఆంధ్రప్రభుత్వ విశేషాధికారి తెలియజేశారు.

విద్యుదీకరణకై పాతిన స్తంభాలు ఈ ప్రమాదం కారణంగా పడిపోయినవాయి.

బాట్లీవ్వ వద్దకి చెందిన ఎడ్వర్డ్ జామునా ప్రమాద స్థలానికి వెళ్లి, గాయపడిన వారిని ఆస్పత్రికి పంపారు.

ప్రమాదం జరిగినప్పుడు రెండు రైళ్లూ లాడ్‌లైను మీదే ఉన్నాయి. గూడ్సు రైలు విలివిడ్సు రైలు మీదకే, అత్యంత వేగంగా వచ్చిన ఎక్స్‌ప్రెస్‌రు రప్పించడం కంట్రోలర్ తప్పు అని భావించబడుతోంది.

ప్రమాదం జరిగినప్పుడు, సంభవించిన కుదుపు కారణంగా కలకత్తాకు చెందిన యూనిక్రుల బోగీలో ఇద్దరికి స్వల్ప గాయాలు తగిలాయి.

రైల్వేమంత్రి శ్రీ దండావతే దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ దామన్ ప్రభృతులు వెళ్లారు ఆస్పత్రి సందర్శించి, బాధితులను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాల సాయం చదగలమని మంత్రి హామీ ఇచ్చారు.

ప్రధానిక సాధ్యాలను ఆధారంగా తీసుకొని అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్, స్విచ్‌మన్, సిగ్నల్ ఇన్ స్పెక్టరును సస్పెన్షన్ లోపుంచారు.

చనిపోయినవారి కుటుంబాలకు పదేసి రూపాయలు చొప్పున, గాయపడినవారికి 750 రూపాయల చొప్పున ఇచ్చారు. యూనిక్ రైల్వే శాఖ ప్రకటించింది.

కాకినాడ నుంచి జపాన్‌కు నల్లరాళ్ళ ఎగుమతి

కాకినాడ, ఫిబ్రవరి 10 : 70 వేల రూపాయల విలువయిన 155 టన్నుల నల్లగ్రానైట్ రాళ్ళను నిన్న మొదటిసారిగా కాకినాడ రేవునుంచి జపాన్‌కు ఎగుమతి చేశారు. సింగపూర్ నౌక కటా సబాన్ అనే నౌకలో ఈ రాళ్ళు జపాన్‌లో నిషోకాపోను రేవు రవాణా అవుతాయి. ప్రతినల్లరాతి బరువు అయిదు క్వింటాళ్ళ నుంచి అయిదున్నర టన్నుల వరకు వుంది. జపాన్‌లో కట్టడాలకోసం వీటిని తీసుకువెడుతున్నారు.

రాళ్ళను నౌకలోకి ఎక్కించే కార్యక్రమాన్ని పర్యవేక్షించిన కెప్టెన్ ఎం. జి. పి. పర్యరాజ విలేకరులతో మాట్లాడుతూ, నిన్న రేవులో ఈ రాళ్ళను రవాణా చేయడం ఇదే మొదటిసారి అన్నారు. ఇప్పుడల్లా నుంచి వచ్చిన ఈ రాళ్ళను ఆంధ్రలోని రేవు గుండా ఎగుమతి చేయడం కూడా ఇదేమొదటిసారి అని ఆయన చెప్పారు. ఇంతవరకు మద్రాసు రేవుద్వారా యిని ఎగుమతి అయ్యేవి. విదేశాలలో ఈ నల్లరాళ్ళకు మంచిగిరాకీ వున్నది. ప్రతినెలా కాకినాడ రేవునుంచి 500 టన్నుల వరకూ ఈ రాళ్ళు నౌకలలో ఎగుమతిఅవుతాయి. కటా సబాన్ నౌకకు జి. రోజారావు అనే భారతీయుడు కెప్టెన్‌గా వున్నారు. నల్లరాళ్ళను కొనిపించిన చెందిన థిరస్కాక్ట్ కన్సన్ కంపెనీ ఎగుమతి చేస్తోంది. ఆపంత కృష్ణా స్టీవర్ ఏజెంట్లుగాను డి. ఎన్. నారాయణ స్టీవ్‌డోర్‌గాను వున్నారు. (స్వ. వి.)

—:o:—

బారత్‌కు యిద్దరు గాంధీలు : రెండు '42'లు

లాండాలు, ఫిబ్రవరి 10 : భారత దేశ చరిత్రలో విశిష్టమైన యిద్దరు గాంధీలు, రెండు 42 లు వున్నాయని, రైల్వేశాఖామంత్రి ప్రొఫెసర్ మధు దండావతే పేర్కొన్నారు.

ఇద్దరు గాంధీలలో మహాత్మా గాంధీకాగా, రెండవవారు శ్రీమతి ఇందిరా గాంధీ. జాతిపిత మనకు చిరస్మరణీయమైన 42, పోరాటాన్ని స్వాతంత్ర్యాన్ని అందజేయగా, శ్రీమతి గాంధీ అత్యవసర పరిస్థితిని, రాజ్యాంగం 42వ సవరణను, యిచ్చి మన స్వాతంత్ర్యాన్ని హరించేశారని, ఆయన వివరించారు.

ఏ గాంధీ వారసత్వాన్ని పరిరక్షించుకోదలుచుకున్నారో వోటర్లు తమంతట తామే నిర్ణయించుకోవాలి, అయితే మొన్న యిర్కడ ఎన్నికల ప్రచారసభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

కెనడా నుంచి 13 మంది రష్యన్ గూఢచారుల బహిష్కరణ : విదేశాంగ మంత్రి ప్రకటన

ఆట్టావా, ఫిబ్రవరి 10 : కెనడాభద్రతా దళాలలోకి చొరబడేందుకు ప్రయత్నించారన్న ఆరోపణపై 13 మంది సోవియట్ జాతీయులను కెనడా ప్రభుత్వం దేశం నుంచి బహిష్కరించింది.

విదేశాంగమంత్రి డాన్ జామిసన్ విలేకరులకు తెలియజేశారు.

బహిష్కృతులైన వారిలో ఇద్దరు రష్యన్లు దేశం విడిచి వెళ్లి పోయారు. మరి 11 మందిని వెళ్లి పోవలసిందిగా ఆదేశించామని జామిసన్ విలేకరుల సమావేశంలో చెప్పారు.

ఈ రష్యన్ అధికారి రహస్యాలు చట్టానికి, కెనడాలో వారికి గల ప్రతిపత్తికి విరుద్ధంగా వ్యవహరించారని ఆయనఅన్నారు.

వారి కార్యకలాపాల పట్ల తీవ్ర విరసత తెలుపుతూ కెనడా ప్రభుత్వం సోవియట్ ప్రభుత్వానికి లేఖ పంపింది.

బహిష్కరించబడిన వారిలో తొమ్మిది మంది ఇక్కడి సోవియట్ రాయబార కార్యాలయంలో ఉద్యోగులుగావున్నారు.

మిగతా ఇద్దరిలో ఒకరు సోవియట్ వాణిజ్య కార్యాలయంలో అధికారి.

మరొకరు ఎంబాంట్రియల్‌లో అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ కార్యదర్శి పర్వ సభ్యుడు.

కెనడా విదేశాంగ మంత్రి ఇవాన్ బాలా పేర్కొన్నారు:

1977 ప్రారంభంలో సోవియట్ గూఢచారి నాలు ఆధికారులు ఇక్కడి రాయల్ కెనడా పోలీసు (భద్రతాదళం) దళానికిచెందిన ఒక ఉద్యోగిని కలుసుకుని పెద్ద మొత్తంలో లంచమిచ్చి తమకు గూఢచారిగా వుండవలసిందిగా కోరారు. కెనడా ఉద్యోగి ఆ విధంగానే వ్యవహరించాడు.

లంచం తీసుకున్న కెనడా ఉద్యోగి 1977 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు సోవియట్ గూఢచారి శాఖ ప్రధాన విభాగపు రహస్యంగా ఏడు సార్లు కలిశాడు.

సోవియట్ అగ్ర నాయకులకు భారత్ ఆహ్వానం

మాస్కో, ఫిబ్రవరి 10 : ఈ ఏడాది భారతదేశం సందర్శించవలసిందిగా సోవియట్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నేవ్, ప్రధానమంత్రి శ్రీ కోసిగిన్‌లను భారతదేశం మళ్లీ ఆహ్వానించింది.

భారత రాయబారి శ్రీ వి. కె. గుజ్రాల్ నిన్న క్రెమ్లిన్‌లో శ్రీ కోసిగిన్‌ను కలుసుకొన్నప్పుడు ఈ ఆహ్వానాన్ని అందజేశారు. ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్, సోవియట్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నేవ్‌కు పంపిన వ్యక్తిగత సందేశాన్ని కూడా రాయబారి అందజేశారు.

ఆహ్వానం పట్ల క్రెమ్లిన్‌లో వ్యక్తమయిన హర్షం దృష్ట్యా ఈ ఏడాది విసోయట్ ఉన్నతాధికారులు భారతదేశం సందర్శించడం దాదాపు ఖాయంగానే కనిపిస్తున్నది.

అంతేకాక మామూలుగా ఉన్నతాధికారులు జరిపే పర్యటనలు దృష్ట్యా చూచినా కూడా త్వరలో సోవియట్ నాయకులు భారతదేశం సందర్శించవలసి వస్తుంది.

తుఫాను దెబ్బతిన్న చేనేత కార్మికులకు రు. 1 కోటి ఖర్చు

— ఖాదీ సంస్థ నిర్ణయం

విశాఖపట్నం, ఫిబ్రవరి 10 : నవంబర్ తుఫానువల్ల దెబ్బతిన్న సదిచేల మంది చేనేత కార్మికులకు పునరావాసం కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామీణ పరిశ్రమలసంస్థ కోటి రూపాయలను ఖర్చు పెడుతుంది.

విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి లలో మూడు కొత్త సంస్థలను ప్రారంభించాలని కూడా సంస్థ నిర్ణయించింది.

సంస్థ వర్తమానార్థిక సంవత్సరంలో 2—5 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయింపును పరిగణిస్తుంది. సంస్థ అధ్యాయిషీలో ప్రస్తుతం హైదరాబాద్‌లో నూలుతో ఒక ఏర్పాటు ఉన్నది.

చేనేత పనివారిచ్చగలుంచి ఉత్పత్తులను సేకరించి, వాటిని విక్రయించాలని కూడా సంస్థ నిర్ణయించింది.

దేశాన్ని సమైక్యంగా నడప గలిగేది జనతా ఒక్కటే

— రాజీవ్ ఉద్ఘాటన

జైపూర్, ఫిబ్రవరి 10: ఐదుగురు రాష్ట్రాలలో శాసనసభకు జరగనున్న ఎన్నికలలో జనతాపార్టీ అభ్యర్థులను, దక్షిణాదిలోను సమన్వయ సహకారాలు కలిగిన జాతీయపార్టీగా రూపొందించిన రాజీవ్ కాంగ్రెస్‌ని, జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజీవ్ మొరార్జీ ఇక్కడి పత్రికా కారులతో చెప్పారు.

వచ్చే ఎన్నికలలో తమ పార్టీకి విజయావకాశాలున్నవన్నారు.

ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతున్నదని, జనతాపార్టీ ఒక్కటే మద్దతు పలవ నెలకొలగలదని, కాంగ్రెసుపార్టీ చీలిపోయినందున జనతాపార్టీ మాత్రమే దేశాన్ని సమైక్యంగా ముందుకు నడిపించగలదని శ్రీ రే పేర్కొన్నారు.

జనతాపార్టీ అత్యవసర పరిస్థితిని తొలగించి ప్రాథమిక హక్కులను పునరుద్ధరించినదని, పైనారిటీల సంక్షేమాన్ని విలువ నించిపోయిందని అయన అన్నారు.

మధ్యిమాలో మితవాద శక్తుల విజయం తప్పదంగాని, అతివాద శక్తుల విజయం తప్పదంగాని రాకుండ ప్రజాస్వామ్యాన్ని అశక్తంతం చేయాలన్నారు.

బహార్ రాష్ట్ర సంస్థల పట్ల తమ పార్టీకి వ్యతిరేకమయిన అభిప్రాయాలు కలవని, మనదేశంలోని సాంకేతిక పరిజ్ఞానాన్ని విదేశాల నుంచి

శ్రీరాయలసీమ పేపర్ మిల్స్ లిమిటెడ్,

(1956 కంపెనీల చట్టం క్రింద 20 ఆగస్టు 1974న స్థాపించబడినది)

రిజిస్టర్డు ఆఫీసు : టి. జి. ఎల్. బిల్డింగ్, టి. జి. ఎల్. రోడ్,

ఆదోని - 518301, ఆంధ్రప్రదేశ్.

ఇది ఒక పకటన మాత్రమే - ప్రాస్పెక్టసు కాదు

ఒక్కొక్కటి రు. 10 విలువగల 44,83,500 ఈక్విటీ షేరులు మరియు ఒక్కొక్కటి రు. 100 విలువగల 11% క్యుములేటివ్ రిడీమబుల్ ప్రిఫరెన్సు షేరులు 90,000 లు కలుపుకొని మొత్తమునకు జారీచేయుటకుగాను ప్రకటన.

పూర్తి వివరములు తెలుసుకొనుటకు ఆసక్తిగల వ్యక్తులు ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తు ఫారములను, కంపెనీ రిజిస్టర్డు ఆఫీసునుండి, అండర్‌రైటర్స్, మేనేజర్స్ టు ది యిష్యూ, బ్రోకర్లు, స్టాక్ ఎక్స్ఛేంజీలు మరియు అర్హతగల సంఘాల నుండి వారివారి పేర్లకు ఎదురుగా తెలిపిన చిరునామాల నుండి మరియు రెజిస్ట్రారు గ్రాంథీల నుండి పొందవచ్చును.

చందాల జాబితా బుధవారం, 15 ఫిబ్రవరి 1978 బ్యాంకింగ్ పనివేళలతో ప్రారంభించబడి, సోమవారం, 27 ఫిబ్రవరి 1978 బ్యాంకులు పని ముగించే వేళకు గాని లేక కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్సు నిర్ణయము ప్రకారము అంతకు ముందుగాగాని పూర్తి చేయబడును. కాని 17 ఫిబ్రవరి 1978 శుక్రవారం బ్యాంకింగ్ పనివేళలు పూర్తి అయ్యేలోపల మాత్రము పూర్తి చేయబడదు.

ప్రస్తుతపు ఈక్విటీ షేరులను లిస్టింగ్ కొరకు పంపు కోసం, జారీచేస్తున్న ఈక్విటీ మరియు ప్రిఫరెన్సు షేరుల విషయంలో వ్యవహరించుటకు అనుమతి కోసం బొంబాయి, హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజీలకు దరఖాస్తు పెట్టడమైనది.

కంపెనీ వ్యాపారము, చరిత్ర

1974 ఆగస్టు 20న పై కంపెనీ ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో ఒక పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా స్థాపించబడినది. వ్యాపారము ప్రారంభించుటకు సర్టిఫికేట్ 2 డిసెంబరు 1974 న రిజిస్టరు చేయబడింది.

కంపెనీ ప్రతిపాదన

కాగితము తయారీ ప్రాథమిక నెలకొల్పే పుష్పేక్షంలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ (ఎ. పి. ఐ. డి. సి.) మరియు శ్రీ టి. జి. వసంతగుప్త కలసి ఉమ్మడి రంగంలో ఈ కంపెనీ స్థాపించారు. శ్రీ టి. జి. వసంతగుప్త ప్రముఖ వ్యాపార కుటుంబ మునకు చెందిన వ్యక్తి వీరి కుటుంబములోని వ్యక్తులలో టి. జి. ఎల్. గ్రూపు పరిశ్రమలు నిర్వహించబడుచున్నవి. ప్రస్తుతం టి. జి. ఎల్. గ్రూపు నిర్వహిస్తున్నవాటిలో పనస్పతి, లాక్షాడ్‌ఆయిల్, కొబ్బరినూనె, వాషింగ్‌సోపు, ఎరువులు, కోళ్ల దాణా మొదలైనవి పుట్టించి చేస్తున్నారు. టి. జి. ఎల్. గ్రూపుకు శ్రీ వసంతగుప్త ప్రధాన నిర్ణాయక అధినేత. పంట్రాగం ఎరుమతిలోనూ, వంటనూనె దిరుమతిలోనూ టి. జి. ఎల్. దక్షిణభారతలో ఒకపెద్ద సంస్థగా తెలుపబడును. కొనుగోళ్లు, ఉత్పత్తి, మార్కెటింగ్, ఆర్థికరంగాలలో శ్రీ టి. జి. వసంతగుప్త గణనీయమైన అనుభవం గడించియున్నారు.

ఏ పి ఐ డి సి — ఒక లిమిటెడ్ కంపెనీ. ఇది పూర్తిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యాజమాన్యం లోనిదనూ, లిస్టెడ్ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ అనీ హైదరాబాదులో కలిగియున్నది. రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఏపి ఐడిసిని స్థాపించింది.

పారిశ్రామిక లైసెన్సు

సాలుకు 35000 వేల టన్నుల కాగితము, గుజ్జు, వ్రాత, ముద్రణ కాగితము ఉత్పత్తికొరకు మెస్సర్స్ శ్రీ రాయలసీమ పేపర్ మిల్స్ లిమిటెడ్, ఆదోని, ఆంధ్రప్రదేశ్ అనే పేరుతో ఏ పి ఐ డి సి, భారతప్రభుత్వము నుండి పారిశ్రామిక లైసెన్సును నెం సి/ బి. ఎల్/343 (75) తేది 11 సెప్టెంబరు 1975 మరియు లెటర్ నెం. 4 (4)/74 తేది 23.9.77 ద్వారా సవరించిన విధంగా ఒక క్రొత్త పరిశ్రమ స్థాపనకు లైసెన్సు పొందియున్నది.

లైసెన్సుకు తెలిపిన 35000 టన్నుల నుండి 42000 రు ఉత్పత్తి స్థాయికి పెంచవలసిందిగా కంపెనీ 29—6—1977 నెం. కె— 78— 18392 పుత్రకం ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. ప్రభుత్వము నుండి తగిన అనుమతి రావలసియున్నది.

ప్రాజెక్టు

కేంద్ర ఆర్థిక సర్వేకి ఆర్థమైన గుర్తించిన వెనుకబడిన ప్రాంతమైన కర్నూలు జిల్లా, గొందిపర్ల గ్రామంలో, వెదురు, గట్టికలప మొదలగు ముడిసరుకుల సహాయంతో తయారు చేయగల వ్రాతకాగితము, ముద్రణ కాగితం ఉత్పత్తికి ఈ ప్రాజెక్టు స్థాపనకు కంపెనీ పుట్టుకొచ్చింది. వివిధ రకముల కాగితం మాన్‌లిత్, లైటి వెయిట్ కోటెడ్‌పేపర్, క్రీమ్‌వోవ్, టెల్లుముద్రణ కాగితం మొదలైన వాని ఉత్పత్తికి ఉద్దేశ్య గలదు.

ముడి సామగ్రి

ధాగితం తయారీకి వెదురు, గట్టికలప ముడి పదార్థములుగా వుపయోగించు ఉద్దేశ్యముతో, సాలుకు 49350 టన్నుల వెదురు, 54306 టన్నుల గట్టి కలప కావలసి యుండుచున్నదని అంచనా. కంపెనికి కావలసిన వెదురు, గట్టికలపకు కర్నూలుజిల్లాలోని ఎల్లమంద అరణ్య ప్రాంతాన్ని రాష్ట్రప్రభుత్వము కేటాయించింది. కంపెనికి సోడియం సల్ఫేట్, కాస్టిక్‌సోడా, క్లోరిన్, ఆలం, రోసిన్, టాల్కం మొదలైన రసాయనిక పదార్థాల అవసరము కూడా వున్నది. ఇవి స్థానికంగా అభివృద్ధిచేయవలసి వుండగా కావలసిన ముడి పదార్థముల సేకరణలో కంపెనీ ఎట్టి లిక్కుల ఎదుర్కొనే భయపడరు లేదు.

మేనేజిమెంటు

ఏ. పి. ఐ డి సి మరియు టి. జి. ఎల్. గ్రూపు ప్రతినిధులు యిరువురు ప్రసిద్ధులైన వ్యాపార వేత్తలు నిర్వహిస్తున్న డైరెక్టర్ల బోర్డు కంపెనీ వ్యవహారములు చూస్తుంది. కంపెనీ రోజువారీ కార్యక్రమాన్ని మేనేజింగ్ డైరెక్టర్ అజమాయిషీ చేస్తారు. వీరు కంపెనీ డైరెక్టర్ల బోర్డు పర్యవేక్షణ, కంట్రోల్, సూచనలను పాటించగలరు. కంపెనీ శ్రీ టి. జి. వసంతగుప్తను మేనేజింగ్ డైరెక్టరునా నియమించినది. పారిశ్రామిక సంస్థల నిర్వహణలో శ్రీ టి. జి వసంతగుప్తకు అపారమైన అనుభవం వున్నది.

వ్యాపారాభివృద్ధి

ధేశంలోని జీవితంలో కాగితం ఒక ప్రధానమైన వస్తువు. ఆర్థికంగా అభివృద్ధి చెందేకొద్దీ తగితానికి కూడా గిరాకి పెరుగుతూనేవుంది. పేపరుకు గిరాకి పెరగడానికి జనాభా పెరుగుదల, అక్షరాస్యత పెరుగుదల, జాతీయాభివృద్ధి, పాకింగ్ పరిశ్రమలో అధిక వాడకం కూడా కారణం.

ప్రాజెక్టు స్థాపన ప్రస్తుత స్థితి

కంపెనీ యిదివరకే కావలసిన స్థలాన్ని సేకరించి అభివృద్ధి పర్చింది. కంపెనీ భవన నిర్మాణ కార్యక్రమం చురుకుగాసాగుతోంది. యంత్రముల సరఫరాదారులకు; కంపెనీకి కావలసిన యంత్రసామగ్రి సేకరణ ఆర్డర్లు పెట్టబడినది. కొన్ని యంత్రముల భిగటికే కంపెనీ స్థలంకు చేర్చి, వెంట్ స్థితిలో యున్నవి. స్టోర్సు, వర్కుషాపు, ఆఫీసుభవనము, సైట్ సిద్ధంచేసి క్వార్టర్సు నిర్మించబడినవి. ఈ ఫ్యాక్టరీ 1978 జనవరి/డిసెంబరులో వుత్పత్తి ప్రారంభించగలదని అంచనా. అనివార్య కారణములు ఏవైనా ఎదురైనప్పటికీ కంపెనీ 1979 జనవరి కల్లా వాణిజ్య పరంగా వుత్పత్తి ప్రారంభిస్తుంది.

ప్రాజెక్టు ఖర్చు

ఈ ప్రాజెక్టు మొత్తం అంచనా ఖర్చు రు. 4100 లక్షలు.

ఆర్థిక వనరులు

ప్రాజెక్టు ఖర్చును ఈ క్రింది ఆర్థిక వనరుల ద్వారా కంపెనీ పూరించవలసియున్నది.

	(రు. లక్షలలో)
ఈక్విటీ, ప్రిఫరెన్సు షేరు మూలధనం. . . .	1005
రాష్ట్రప్రభుత్వం / డిబెంచర్లు (కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం రు. 15 లక్షలుకలుపుకొని)	2995
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముండివడ్డీలేనిఋణము.	100
	—4,100

లాభాలు, డివిడెండ్లు

అనుకొని పరిస్థితులను, దృష్టిలో వుంచుకొన్నప్పటికి, అరుగుదల మొదలైనవి తీసివేయగా, భవిష్యత్ ఉత్పత్తిని మదింపు చేయడంద్వారా, కంపెనీ వాణిజ్య పరమైన ఉత్పత్తి ప్రారంభించిన తర్వాత కొద్ది కాలంలోనే డివిడెండ్లను చెల్లించగల స్థితిలో వుండగలదని కంపెనీ డైరెక్టర్లు భావిస్తున్నారు.

బోర్డు ఆఫ్ డైరెక్టర్లు

పేరు, అడ్రసు, వృత్తి	ఇతర డైరెక్టర్‌షిప్స్ వివరములు
డా. రావు కె వేపా, బి. ఎ. ఎస్. (S/O డా వేపా వి నరసింహారావు) వరి శివా భవనం, పబ్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్ - 500029 చైర్మన్.	చైర్మన్ : సెలిడ్ స్టేట్ డివైసెస్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, హైదరాబాద్‌కెమికల్స్ లిమి. మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లి.
శ్రీ పి. ఎస్. రావు, బి. ఎఫ్ ఎస్., (సన్ ఆఫ్ శ్రీ పి. వి. చలపతిరావు) 10—5—30/1 మాసాబ్‌ట్యాంక్‌రోడ్, హైదరాబాద్ — 500028. నర్సీస్.	డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ హార్టికల్చరల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్, ట్రావెల్ అండ్ టూరిజం కార్పొరేషన్.
శ్రీ జి. కుమారస్వామిరెడ్డి, బి. ఏ. ఎస్., (సన్ ఆఫ్ లేట్ శ్రీ జి రామిరెడ్డి), రిజిస్ట్రార్ ఆఫ్ కొఆపరేటివ్ సొసైటీస్, హైదరాబాద్. నర్సీస్.	డైరెక్టర్, డిటర్జెంట్స్ ఇండియా లిమిటెడ్.
శ్రీ రాధాకృష్ణ లక్ష్మణ్ ప్రభు, (సన్ ఆఫ్ ఆర్ లక్ష్మణమాల్పు ప్రభు) 9 ఎ త్యాగరాజన్, సిట్నాదేవి సెంచుల్‌రోడ్, మహిం, బొంబాయి—400016. నర్సీస్.	డైరెక్టర్, వండినాడ్ లెదర్స్ లి. మధ్యప్రదేశ్ ఉద్యోగి నిధాన్‌ఫినాన్స్ లిమి.
శ్రీ టి కార్తికలాల్ కపాడియా, (సన్ ఆఫ్ లాల్ కపాడియా) 4—3—336 బాంక్‌వీధి, హైదరాబాద్ — 500001. వరిశ్రామికవేత్త.	డైరెక్టర్ అండ్ ప్రెసిడెంట్ హైదరాబాద్ ఆయిల్ అండ్ సీడ్స్ ఎక్స్ఛేంజి లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ ఆయిల్ మిల్స్ అసోసియేషన్ లిమిటెడ్.
శ్రీ విట్టా వీరయ్యసెట్టి, బి ఎ., (ఎస్ఆఫ్ నిట్టా దొడ్డి హనుమంతప్ప) బెంగుళూరురోడ్, బళ్లారి. పారిశ్రామికవేత్త.	మేనేజింగ్ డైరెక్టర్, బ్యూరి స్పిన్నింగ్ అండ్ వీవింగ్, కం. లి. బళ్లారి.
శ్రీ మాటం టి. మూర్తి, ఎం ఎస్.సి., ఎం. ఎస్. (సన్ ఆఫ్ మాటం నారాయణదాసర్) పారిజాత 6—3—1186—5/ఎ. పంజాగుట్ట, హైదరాబాద్ — 500016 మెడికేషన్ కన్సల్టెంటు.	డైరెక్టర్, ఇండోనిప్పన్ ప్రెసిషన్, బేరింగ్స్ లిమిటెడ్
డా ఏ వెంకట్ సి రాజ్, M.A., (Psg) M A (Phil) D B A, (Ha vard) (S/O అరుమాయ్‌సామ్యూల్) అరుమనాయగం, 6—3—594 అనంతనగర్, హైదరాబాద్ — 500004. సర్జీన్.	గంగన్ షేల్స్ లిమిటెడ్ కోస్టల్ పేపర్స్ లిమిటెడ్ డైరెక్టర్ ఆఫ్ స్టడీస్, లడ్విగ్ స్టేట్ ఫ్రీస్టాప్ కాలేజీ ఆఫ్ ఇండియా.
శ్రీ టి. జి వసంతగుప్త, బి. ఎస్‌సి, బి. కాం. (సన్ ఆఫ్ టి జి కృష్ణమూర్తి) టి. జి ఎల్. బిల్డింగ్, 5—టి జి ఎల్. రోడ్, ఆదోని—518301. మేనేజింగ్ డైరెక్టర్, పారిశ్రామికవేత్త.	డైరెక్టర్ : మాలెకెమ్ ఇండస్ట్రీస్, (మైసూర్) లిమి. ఆంధ్రా చాంబర్ఆఫ్‌కామర్స్ హైదరాబాద్.

వాటా ధనం

ఏ	ఆధారిజాదు	రు.
13500000	ఈక్విటివాటాలు ఒక్కొక్కటిరు.10వంతున	13,50,00,000
150000	ప్రిఫరెన్సువాటాలు ఒక్కొక్కటిరు 100వంతున	1,50,00,000
		15,00,00,000

బి. ప్రస్తుత జారీ :

91,50,000	ఈక్విటీ,వాటాలు, ఒక్కొక్కటి రు. 10 వంతున	9,15,00,000
90,000	11% రిడీమబుల్‌క్యుములేటివ్ ప్రిఫరెన్సు వాటాలు ఒక్కొక్కటిరు. 100 వంతున.	90,00,000
		10,05,00,000

సి. ప్రస్తుత జారీలో :

		రు.
	జారీచేసిన వాటాలు, చందాలు కట్టినవి, చెల్లించినవి.	
7,50,000	ఈక్విటీవాటాలు ఒక్కొక్కటి రు. 10 విలువ గలవి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధిసంస్థ (ఏ పి ఐ డి సి) వెనమాన మొత్తమునకు సబ్ స్క్రయిబ్ చేయబడి, కేటాయించబడినవి. వీనికి సమాన మొత్తం చెల్లించబడినది.	75,00,000
750000	ఈక్విటీ వాటాలు ఒక్కొక్కటిరు. 10విలువ గలవి శ్రీ టి. జి. వసంతగుప్తగారిచే సబ్ స్క్రయిబ్ చేయబడి, వారికి, వారి స్నేహితులు, సన్నిహితులకు కేటాయించబడి, సమాన మొత్తమునకు పూర్తిగా చెల్లించబడినవి.	75,00,000
*15,37,500	ఈక్విటి వాటాలు ఒక్కొక్కటి రు. 10 విలువ గలవి ఏ పి ఐ డి సి చే సబ్‌స్క్రయిబ్ చేయబడగా కేటాయించబడినవి. వాటా 1కి రు. 5 వంతున సమాన మొత్తమునకు చెల్లించబడినది.	76,87,500
*15,37,500	ఈక్విటి వాటాలు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు శ్రీ టి. జి వసంతగుప్త, వారి స్నేహితులు, సన్నిహితులుచే సబ్‌స్క్రయిబ్ చేయగా కేటాయించబడినది. అందుకు వాటా 1కి రు. 5 వంతున సమాన మొత్తం చెల్లించబడినది.	7687500
45,75,000		3,03,75,000

గమనిక: *శ్రీ టి. జి వసంతగుప్త మరియు అసోసియేట్సు నుండి రు. 76,87,500 కు, ఏ పి ఐ డి సి నుండి రు. 7687500 కు, తిరిగి చెల్లించబడిన ఎడ్జీలేని డిపాజిట్లుగా, వారికేటాయించబడిన పై వాటాలకుగాను వారు చెల్లించవలసిన కాల్‌మనీ బ్యాలన్సు మొత్తంగా కంపెనీ స్వీకరించినది.

డి. ఫరం అలాట్‌మెంటుకు రిజర్వుచేసినది

91,500	ఈక్విటి వాటాలు ఒక్కొక్కటిరు. 10విలువ గలవి ఏ పి ఐ డి సి కి గాను ఫరం అలాట్‌మెంట్లుకు నాన్ రిఫండబుల్ ఇంటరెస్టు ప్రీడిపాజిటు 9,15,000 గాను వాటా 1కి రు. 10 వంతున కంపెనీవద్ద ఏ పి ఐ డి సి చే డిపాజిటు చేసిందుకు గాను రిజర్వు చేయబడినది.	9,15,000
	సమాన మొత్తానికి సరిదు చెల్లింపులకు ఈ ప్రాస్పెక్టసు నిబంధనలనుసరించి ప్రజలకు యివ్వజూపిన చందా.	
44,83,500	ఈక్విటి వాటాలు ఒక్కొక్కటి రు. 10 వంతున	4,48,35,000
90,000	11% క్యుములేటివ్ రిడీమబుల్ ప్రిఫరెన్సు 11వాటాలు ఒక్కొక్కటి రు. 100 (కంపెనీ టాక్సు మండి మినహాయించబడినది. కాని, నిర్ణీత రేటుననుసరించి అట్‌సోర్స్‌వద్ద టాక్సు మినహాయింపుకు లోబడి)	90,00,000
		5,38,35,000

చెల్లించు షరతులు

ఈ క్రింది మొత్తములు దరఖాస్తుపైనను, పరిశీలనలో అలాట్‌మెంటు జరిగినపుడు చెల్లించవలెను.

	ఈక్విటి వాటాలు (వాటా 1కి)	ప్రిఫరెన్సు వాటాలు (వాటా 1కి)
	రు	రు
దరఖాస్తు మీద	2—50	25—00
అలాట్‌మెంటు పైన	2—50	25—00

ఈక్విటివాటాలో మిగితారు 5 నెలలు, రిడీమబుల్ క్యుములేటివ్ ప్రిఫరెన్సు వాటాలలో మిగతారు. 50 నెలలు రెండువిడతలుగా కోరినపుడు క్రమంగా ఒక్కొక్కటిరు .2-50 మరియు రు. 25—00 వంతున, బోర్డుఆఫ్ డైరెక్టర్లు నిర్ణయించినపుడు చెల్లించవలెను. అలాట్‌మెంట్ నుండి మొదటి పిలుపుకు మరియు రెండవ పిలుపుకు మధ్య నెలరోజుల వరకు గడువు వుండవలెను.

న్యాయ సలహాదారుడు

శ్రీ ఎస్. వాగీంద్రదాసరెడ్డి, బి. ఎస్. సి., బి. ఎల్., అడ్వకేటు, ఎస్. ఆర్. పేట, కర్నూలు — 518004, ఆంధ్రప్రదేశ్.

ఆడిటర్లు పిన్నిస్సా. క్రిష్ణయ్య & కో., చార్టర్డ్ అకౌంటెంట్స్, ఎస్ కె. డి కాలని, ఆదోని—518301 ఆంధ్రప్రదేశ్.

అండర్ రైటర్స్

పబ్లిక్ యిష్యూలో ఒక్కొక్కటి రు. 10 విలువగల 4483500 ఈక్విటి వాటాలలోనూ, రు. 100 విలువగల 11% ప్రిఫరెన్సువాటాలు 90,000లలోనూ ఒక్కొక్కటి రు. 10 విలువగల ఈక్విటివాటాలు 30,00,000 నూ, రు. 100 విలువగల ప్రిఫరెన్సువాటాలు 90,000లనూ ఈ క్రింది విధంగా అండర్‌రిటర్ కాబడినవి.

అండర్‌రైటర్స్ పేరు, చిరునామా	అండర్ రిటన్ మొత్తం (రు.లక్షలలో) ఈక్విటీ	ప్రిఫరెన్స్
ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, (IDBI) జాలిమేకర్ చాంబర్స్, నెం. 1227. బాక్‌బేరిక్లమేషన్, బొంబాయి — 400021.	150—00	—
ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (IFCI) బ్యాంక్ ఆఫ్ బరోడా బిల్డింగ్, 16 పార్లమెంటు వీధి, న్యూఢిల్లీ — 110001.	45—00	25—00
ది ఇండస్ట్రియల్ క్రెడిట్ & ఇన్‌వెస్టుమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (I. ICI) 163. బాక్‌బేరిక్లమేషన్, బొంబాయి—400020.	45—00	25—00
లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (L. I. C) యోగక్షేమ, జీవన్‌బీమాభవన్, బొంబాయి — 400020.	10—00	25—00
జనరల్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ఆఫ్ఇండియా (GIC) ఇండస్ట్రియల్ అస్యూరెన్స్ బిల్డింగ్ చర్చిగేట్, బొంబాయి — 400020.	—	3—00
నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ 3. మిడిల్‌టన్ వీధి కలకత్తా—700071.	—	3—00
ది న్యూ ఇండియా అస్యూరెన్సు కం. లిమిటెడ్ న్యూఇండియా అస్యూరెన్సు బిల్డింగ్ 87 మహాత్మా గాంధీరోడ్, పోర్టు, బొంబాయి — 400023	—	3—00
ది యోరియంటల్ ఫైర్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, జీవన్‌ఉద్యోగ్ 25, 27 ఆసఫ్ ఆలీరోడ్, న్యూఢిల్లీ — 110002.	—	3—00
ది యునైటెడ్ ఇండియా ఫైర్&జనరల్ ఇన్సూరెన్సు కం లిమిటెడ్ 24. కైట్స్‌రోడ్ పి బి నెం 676 మద్రాసు — 600014	—	3—00
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (S B I) మిదాం కామారోడ్, పోస్టుబాక్సు నెం 12 బొంబాయి—400021	10—00	—
సిండికేట్ బ్యాంక్ (ఎస్. బి.) హెడ్‌ఆఫీసు, మణిపాల్.	5—00	—
కెనరాబ్యాంక్ (C. B) హెడ్ ఆఫీసు, కెనరా బ్యాంక్ బిల్డింగ్, 112 జయచామరాజేంద్రరోడ్, పి. బి. నెం. 648 బెంగుళూరు 560002.	5—00	—
బ్యాంక్ ఆఫ్ బరోడా (BOB) 3. వాల్‌చాంద్‌హీరాచంద్ మార్గ్ బల్లార్డ్‌పైర్, బొంబాయి—400001.	5—00	—
బ్యాంక్ ఆఫ్ ఇండియా (BOI) హెడ్ ఆఫీస్, ఎక్స్‌ప్రెస్ టవర్స్, నారిమన్‌పాయింట్ బొంబాయి — 400021	5—00	—
యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ (UCB) పోస్టుబాక్సు నెం 247. మహాబూబ్‌గంజ్, హైదరాబాద్ — 500012 (ఆ.ప్ర).	5—00	—
దేనాబ్యాంక్ (DB), హెడ్‌ఆఫీసు, హార్నిమాన్‌సర్కిల్, పోస్టుబాక్సు నెం 41 బొంబాయి—400001.	1—50	—
ది వైశ్యాబ్యాంక్ లిమిటెడ్, అలూర్ వెంకట రావు రోడ్, బెంగుళూరు — 560018.	2—00	—
లూయిస్&జోస్, బ్యాంక్ ఆఫ్ బరోడాబిల్డింగ్ బాలాజీ సమాచార్‌మార్గ్,బొంబాయి—400023.	5—50	—
వాల్టి బీస్&కో., 24. స్టాక్ ఎక్స్ఛేంజి సెంట్రల్ బిల్డింగ్, దలాల్‌వీధి, బొంబాయి—400023.	6—00	—
	300—00	90—00

డైరెక్టర్ల ఉద్దేశ్యము ప్రకారము, ఆయా అండర్ రైటింగ్ లక్షిణ్యేక అండర్ రైటర్స్ వనరులు సరిపోగలవు.

గమనిక: పబ్లిక్ యిష్యూకోసం కేటాయించిన రు.448-35 లక్షల ఈక్విటీ వాటాలుకు ప్రజలనుండి సముచితమైన రీతిలో చందాలు రాని సందర్భములో, అటువంటి పబ్లిక్‌సబ్‌స్క్రిప్షన్‌లోని తరుగును భరించేయుటకు రు. 148—35 లక్షలకు మించకుండా ప్రాజెక్టు ఖర్చు రు. 615 లక్షలకు తమ వాటాగా, అండర్ రైటర్స్‌ను అప్పగించుటకు ముందుగా ఒప్పించుటకు కంపెనీ ప్రమోటర్లయిన ఏ పి ఐ డి సి మరియు శ్రీ టి జి. వసంతగుప్త, గుప్త, వారి స్నేహితులు, బంధువులు, సన్నిహితులు చెల్లించియున్న రు 457- 50 లక్షల ఈక్విటివాటాల ధనంలో బాటు అదనంగా వాటాలు రు. 9 15 లక్షలకు తీసుకొనుటకు IDBI,CICI,IFCI, LIC,UTI లకు అండర్ టేకింగ్ యివ్వబడినది.

బ్రోకర్స్ టు ది యిష్యూ

అహమదాబాద్

చంపక్‌లాల్ బాయిలాల్ షాస్, మనెక్ చౌక్, స్పేర్ బజార్‌సమీపం, అహమదాబాద్—380001
లక్ష్మీనారాయన్ ఎస్.గుప్త & కో, ఆనంద్జీ కళ్యాణ్జీ బిల్డింగ్, ధనమ్రాత్రాస్ పోల్ ఎదుట, రిలీఫ్‌రోడ్, అహమ్మదాబాద్—380001

బెంగుళూరు

జాగిర్‌దార్&కో., 21 2వ మెయిన్ రోడ్, శేషాద్రిపురం, బెంగుళూరు—560020
ఎం. సంజప్పయ్య జాగిర్‌దార్,205, కావెల్రోడ్,బెంగుళూరు-560042
విజె&కో., 9. ఎదకొండవ మెయిన్‌రోడ్, మల్లేశ్వరం, బెంగుళూరు — 560001.
సత్యప్రకాష్&కో., ఇండియన్‌బ్యాంక్‌బిల్డింగ్,కెంపగౌడరోడ్, బెంగుళూరు — 560009

బొంబాయి

బాట్లీవాలా& కరాచి,యూనియన్ బ్యాంక్ బిల్డింగ్, దలాల్‌వీధి,బొంబాయి—400023.
భూపేంద్ర చంపక్‌లాల్ దేవిదాస్, రిజెంట్ చేంబర్స్, నరిమాన్‌పాయింట్, బాల్వార్డ్, నారిమన్ పాయింట్, బొంబాయి—400021.
చిమన్‌లాల్ మానెక్‌లాల్, 45. టామరిండ్ లేన్, 11. మోతిలాల్‌మాన్షన్, బొంబాయి—400023.
డి. ఎం. పి. మెహతా, 37. భూపేన్ చేంబర్స్, దలాల్ వీధి, బొంబాయి—400023.
దలాల్&బ్రోచా, స్టాక్ ఎక్స్ఛేంజి సెంట్రల్‌బిల్డింగ్, దలాల్‌వీధి,బొంబాయి—400023.
డి. ఎస్ పుర్‌భూదాస్&కో, స్టాక్‌ఎక్స్ఛేంజ బిల్డింగ్,బొంబాయి సమాచార్,మార్గ్ బొంబాయి—400023
హరిశ్చంద్ర గట్&కో.,45/47 బొంబే సమాచార్ మార్గ్, బొంబాయి.—400023
జమ్నాదాస్ మొరార్జీ&కో 5ఎ. హామాం వీధి, బొంబాయి—400023.
జస్వంత్‌లాల్ చగన్‌లాల్,భూపేన్ చేంబర్స్, 9/10దలాల్ వీధి,బొంబాయి—400023
జస్వంత్‌లాల్ చగన్‌లాల్&కో.,భూపేన్‌చేంబర్స్9/10దలాల్‌వీధి,బొంబాయి—400023
ఒస్వల్‌లాల్ చోలాలాల్ అండ్‌కో.,భూపేన్ చాంబర్స్, దలాల్‌వీధి,బొంబాయి—400023
లూయిస్ & జోస్,
బ్యాంక్‌ఆఫ్‌బరోడాబిల్డింగ్, బాంబేసమాచార్‌మార్గ్, బొంబాయి—400023
మేర్వాన్‌జీ జాంషెడ్‌జీ దలాల్,
అలహాబాద్‌బ్యాంక్‌బిల్డింగ్,బొంబేసమాచార్‌మార్గ్,బొంబాయి—400023
పారేఖ్ బ్రదర్స్, 19, స్టాక్ ఎక్స్ఛేంజి న్యూబిల్డింగ్, బొంబేసమాచార్ మార్గ్, బొంబాయి—400023.
ప్రభుదాస్‌లాల్‌ధర్ 54. హామాంవీధి, బొంబాయి—400023.
వాల్టి బీస్‌జీ&కో, 24. స్టాక్ ఎక్స్ఛేంజి సెంట్రల్ బిల్డింగ్, దాలాల్‌వీధి, బొంబాయి—400023.

కలకత్తా

ఎం. ఎం. మురార్కా&కో., 7. లయన్స్‌రేంజి, కలకత్తా—700001.
స్లేన్, పిడ్డాన్&గాడ్ సెక్యూరిటీస్ లిమిటెడ్, 6 లయన్స్ రేంజి,కలకత్తా—700001
స్టీవార్ట్&కో., 14 ఇండియా ఎక్స్ఛేంజి స్ట్రీట్, కలకత్తా—700001

న్యూఢిల్లీ

పవాలాల్&కో., స్టాక్ ఎక్స్ఛేంజి బిల్డింగ్, ఎంక్‌ఆలీరోడ్, న్యూఢిల్లీ — 110002.
భరత్ భూషన్&కో., ఇ—45. కాన్‌టాన్‌ప్లేస్, న్యూఢిల్లీ — 110001
భూపేంద్ర&కో., 49. స్టాక్ ఎక్స్ఛేంజి బిల్డింగ్, అసఫ్‌ఆలీరోడ్, న్యూఢిల్లీ —110002.
హెచ్ పి. మెహతా&కో., 304. మార్కెటిరన్, 3వ అంతస్తు, కస్తూర్బగాంధి మార్గ్, న్యూఢిల్లీ—110001.
లలన్ &కో., స్టాక్ ఎక్స్ఛేంజి బిల్డింగ్, అసఫ్‌ఆలీరోడ్, న్యూఢిల్లీ—110002.
జె. సి. మెహతా&కో., 45. స్టాక్ ఎక్స్ఛేంజి బిల్డింగ్, అసఫ్‌ఆలీరోడ్, న్యూఢిల్లీ—110002.
సురేందర్ రోడ్&కో., 3 స్టాక్‌ఎక్స్ఛేంజి బిల్డింగ్, అసఫ్‌ఆలీరోడ్, న్యూఢిల్లీ—110002.
వినోద్‌కుమార్&కో, ఎ 6 కాన్‌టాన్‌ప్లేస్, న్యూఢిల్లీ—110001.
వి.ఎస్ భసిన్&కో, 35 వీరాజి సుభష్‌మార్గ్, న్యూఢిల్లీ-110002.

హైదరాబాద్

లక్ష్మీనారాయణరతి,4-5-173హన్‌మాన్‌గంజ,సుల్తాన్‌బజార్, హైదరాబాద్-500001.
పి బి. అప్జల్ పుర్కార్, 4—5—195. సుల్తాన్‌బజార్, హైదరాబాద్—500001.

ఇండోర్

పుష్కర్‌లాల్ గౌదావాల్, 44. బడా పరవ, ఇండోర్—452002.

మద్రాస్

మహేశ్వరిబ్రదర్స్ మార్కెంటైల్ బ్యాంక్ బిల్డింగ్, మద్రాసు — 600001.
పెమయాజులు&కో - ఆంధ్రా ఇన్సూరెన్సు బిల్డింగ్, 337 తంబు చెట్టివీధి, మద్రాసు- 600001.
ఆర్ ఎం రామనాథన్, 106. ఆర్మీనియన్‌వీధి, మొదటి అంతస్తు,మద్రాసు—600001

ఇష్యూ హౌస్

ఎస్ డి. మేనేజిమెంట్ సర్వీసెస్ ప్రై.లిమి., 516, సర్వీటిల్‌దాస్ చేంబర్స్, 16. బాంబే సమాచార్‌మ

గంటల పంచాంగం

శ్రీ పింగళనామ సం. మాఘ శు తదియ : 1978వ సం ఫిబ్ర 11 శనివారం శని శు. చవితి: రా 12 40. ఉత్తరాషాఢ వ. 12.41. వర్జ్యం: రా. 12.57 మొదలు 2.35 వరకు.

1978వ సం. ఫిబ్రవరి 12 ఆదివారం ఆది: శు. పంచమి : వ. 12.34, రేవతి వ. 1.12, వర్జ్యం: లేదు.

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

(1938--1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరమర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముం కెల్లన్
(మహాభారతము)

శ్రీ పింగళనామ శని మాఘ శు. తదియ. శనివారం

ఎన్నికల ప్రచారం

ఎన్నికల ప్రచారం ఇంకా వేడిని అరుకోలేదనే అనిపిస్తుంది. మరూరు ఒక సంవత్సరం కింద హఠాత్తుగా కొన్ని నిర్బంధాలు పడలిపోయి ఎన్నికలు జరిగాయి. అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి గాంధీ ఎన్నికకేసు కోర్టులో పోగానే అత్యవసర పరిస్థితి రావటం, లక్ష మందికిపైగా జైళ్ళలో నిర్బంధించబడటం, వార్తలు పూర్తిగా అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా ఉండటం, ఇవన్నీ ఎన్నికల ప్రచారాన్ని ఎంతో తీవ్రంచేసి ఉండాలి. నిజానికి అలాగ జరగలేదు. శ్రీమతి గాంధీ ప్రభుత్వంచేత ఎన్నో నెలలు రహస్యంగా కారాగృహాలలో ఉంచబడినవారు కూడా మొత్తంమీద సంయమనంతోనే మాట్లాడారు. ఉత్తర భారతదేశంలో అత్యాచారాలు జరగడంవలన అక్కడి పరిస్థితికి ఆంధ్రప్రదేశ్‌లోని పరిస్థితికి కొంత తేడా ఉన్నమాటని ఎవరూ కాదనలేరు. అయినప్పటికి ఆంధ్రప్రదేశ్‌లో క్రమముగా వివిధాలు పెరుగుతూ వచ్చాయి. వీటికి కాంగ్రెస్‌లోని రాజకీయాలే ఎక్కువగా తోడువచ్చాయి. శ్రీమతి గాంధీ స్వయంగా ఎన్నికలలో ఓడిపోవటమే ఆమెకి వ్యతిరేకంగా సమాచారం బయటపడటం ఆమె పార్టీలోనే ఒక రకం తిరుగుబాటుకి దారితీశాయని అనిపిస్తుంది. శ్రీమతి గాంధీకి పూర్తిగా లొంగిఉన్నవారు సుతరాం ఆమెకి ఎదురు తిరిగారు. మాజీ ప్రధానమంత్రి ఇప్పుడు ఒకపక్క జనతాతో, మరొకపక్క శ్రీ బహ్మానందరెడ్డి కాంగ్రెసుతో పోట్లాడుతున్నారు. ఆమెచేసే ప్రచారంలో ఎప్పటిలాగా బలహీనవర్గాలపట్ల సానుభూతి వ్యక్తం అవుతుంది. ఇదే సానుభూతిని తక్కిన రాజకీయ పక్షాలవారూ చూపిస్తున్నారు. దీనిని తీసివేసినట్లయితే, శ్రీమతి గాంధీ ప్రచారంలో వ్యక్తిగతమయిన అంశాలు అధికంగా కనిపిస్తాయి. ఆమె ఒకప్పుడు అన్నట్లే ఇప్పుడు కూడా తమని చంపటానికి ప్రయత్నం జరిగిందట్లు కర్ణాటకలో తమ సభలో రాళ్ళుపడిన తరువాత అంటున్నారు. శ్రీమతి గాంధి అబద్ధాలు చెబుతారన్న శ్రీ చరణ్ సింగ్ ఆరోపణ, దానికి ఆమె సమాధానం — వీటికి వార్తలలో మంచి ప్రాముఖ్యం లభిస్తుంది. శ్రీ బ్రహ్మానందరెడ్డి కాంగ్రెసువారు చేసే ప్రకటనలలోకూడా శ్రీమతి గాంధీ నడవడి ఒక్కటే ప్రధానమయిన అంశంగాఉంటుంది. రాజకీయ వాగ్వివాదాలలో ఒక వ్యక్తి పేరు మాత్రం ఇంతగా వినబడటం రాజకీయ వ్యవస్థకి మంచిది కానేకాదు. ఎన్నికల ప్రచారం ఇంత మందకొడిగా ఉన్నప్పుడే శ్రీమతి గాంధీ గురించి ఇంత వాగ్వివాదంజరుగుతున్నప్పుడు అది మరింత చురుకుగా మారినప్పుడు ఇంకెంత జరుగుతుందో, అనిపించక తప్పదు. సమాచార ప్రసారంమీద శ్రీమతి గాంధి ప్రభుత్వం కొన్ని ఆంక్షలు విధించి దేశానికి ఎంతో హాని కలిగేట్టు చేశారు. దీనివలన నిజానిజాల మధ్య తేడాలు అస్పష్టం అయ్యాయి. దీనికితోడు ఒకప్పుడు ఆమె అభిమానులుగా చెలామణి అయినవారే ఆమెకి వ్యతిరేకంగా మాట్లాడడం వలన సామాన్య జనంలో అయోమయం అధికం కావచ్చు.

భారత్ వాణిజ్య ప్రముఖులతో చైనా ప్రతినిధివర్గం చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 : భారతీకు వచ్చిన చైనా వాణిజ్య ప్రతినిధి బృందం స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్, బహిజ వాణిజ్య సంస్థ, భారత ఉక్కుసంస్థ, హిందూస్థాన్ మెషీన్ సంస్థల ప్రతినిధులతో ఉభయదేశాల పరస్పర వాణిజ్యాభివృద్ధి అవకాశాల పరిశీలనకు చర్చలు జరపాలని నిర్ణయించారు.

శ్రీ లీడింగ్ నాయకత్వాన వచ్చిన 16 మంది సభ్యులు గల ఆ ప్రతినిధి వర్గం నిన్న మధ్యాహ్నం వాణిజ్య శాఖా కార్యదర్శి శ్రీ ఆర్. గోపాల్‌ను కలిసింది.

భారతదేశపు వివిధ సంస్థల ప్రతినిధులు అనేకమంది సంస్థల కార్యకలాపాలను గురించి చైనా ప్రతినిధి వర్గానికి వివరించి, ఆదేశపు సంస్థ కార్యకలాపాలను గురించి కూడా తెలుసుకున్నారని ఎస్. టి. సి. ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ప్రతినిధి వర్గానికి ఎస్. టి. సి. అధ్యక్షులు డా. ఎస్. సి. భట్టాచార్జీ స్వాగతం చెప్పగా ఈ పర్యటనవల్ల పరస్పర వాణిజ్యావకాశాలు గుర్తించబడుతాయనే శుభాభావం వెల్లడించారు.

శ్రీ లీడింగ్ మాట్లాడుతూ — వేల సంవత్సరాలుగా వాణిజ్యసంబంధాలున్న ఆసియా దేశాలు చైనా భాగస్థులు అన్నారు.

ఈ రెండు ఆసియా రాజ్యాల పరస్పరం సహకరించుకొని బాహ్యసహాయాలతో విరుత్తం లేకుండా అభివృద్ధి పొందే అవకాశాలున్నాయన్నారు.

భారతప్రతినిధి వర్గానికి ఎస్. టి. సి. డైరక్టరు శ్రీ టి. ఎస్. భాసర్ నాయకత్వం వహించారు.

భారతదేశపు రబ్బరు, ఇనుపఖనిజం, గడియారాలు, రసాయనాల విషయంలో చైనాకు ఆసక్తి ఉన్నదని అదే విధంగా పలుచైనా పరిశ్రమలు ఎడ భారత దేశానికి ఆసక్తిగలదని ఎస్. టి. సి. ప్రతినిధి చెప్పారు.

చైనా ప్రతినిధి వర్గం నేడు భారత ఇంజనీరింగ్ ప్రదర్శనను సందర్శించి, పలువురు వాణిజ్య ప్రతినిధులను కలుస్తారు. అనంతరం దేశంలో కూడా పర్యటిస్తారు.

విచారణలు జరుగుతున్నది అత్యాచారాలని గురించేనా?

2

(గత సంచిక తరువాయి)

శ్రీ మొరార్జీ దేశాయి ఇంకా శ్రీమతి గాంధి కాలంలోపుప్పుడేయున కొమతులు విగాను అనేది ఆలోచనలు వచ్చాయి. వాటిలో పేరు వారిలో ప్రముఖులు శ్రీచంద్రశేఖర్, మధులిమాయిలు. కొంత రాద్ధాంతం జరిగిన తరువాత శ్రీ చంద్రశేఖర్ శ్రీ దేశాయికి క్షమాపణ ఉత్తరం ఒకటి రాశారు. అందులో తమకి శ్రీ దేశాయి యొక్క విజ్ఞాయితి అంటే ఎప్పుడూ గౌరవం ఉన్నట్లు రాశారు. ప్రస్తుతం శ్రీ చంద్రశేఖర్ జనతాపార్టీ అధ్యక్షులు, శ్రీ లిమాయి ఆ రాజకీయపక్షం నాయకులలో ఒకరు.

పండిత నెహ్రూకాలంలోకాని, శ్రీమతి గాంధి కాలంలోకాని అనేకానేక ఆరోపణలు, వాటిగూర్చి వివరణలు జరిగినప్పుడు ఈ విశేషాలు తెలిసినంత వరకు పెద్ద సంచలనం రాలేదు. శ్రీ దేశాయి అంటే శ్రీమతి గాంధికి అభిమానం వుండేదని కాని, ఉన్నదని కాని ఎవరూ గట్టిగా అనలేదు.

జవహర్‌లాల్ నెహ్రూ కాలంలో, ఆ తరువాత కూడా శ్రీ మొరార్జీదేశాయికి వ్యతిరేకంగా నామపక్షంవారుగా చెలామణి అయ్యేవారే అధికంగా ప్రచారం చేసేవారు. అయన ప్రధానమంత్రి పదవికి పోటీ చెయ్యగలిగిన వారు కనుక ఈ ప్రచారం ఎవరెవరి ఆమోదంతో కాకపోయినా ఒక విధమయిన అంగీకారంతో జరిగిందో పుహించటం కష్టంకాదు. అయినా, శ్రీయుతులు తట్టాయన్, మాలవీయా, కరుణాపథం విగాన్ ఒకరి పట్లుగా అయన (శ్రీ దేశాయి) విగాను విచారణలు జరుపలేదు.

ఎందుకు?

ఈ ప్రశ్నకి సమాధానం దీనిలో రెండుకొమతులలో తప్పులేదు కాని ఆ సమాధానం మాత్రం తెలియటం లేదు!

అందరికీ ఇప్పటికి తెలిసినది ఏమంటే — శ్రీమతి గాంధి తమ ఎన్నికకేసు పోగానే :

1. ఎమర్జెన్సీలో మహామహాపాపం త్యాగం,

2. కృషి పరిలంగా స్వరాంగ్రల ధారణలోకి కొనసాగుతూ పరిపాలనా వ్యవస్థని నాశనం చెయ్యటానికి పెంపొయ్యలేదు అని,

3. లక్షమందికి పయిగా జైళ్ళలోకి పంపించారు అని,

4. తమకి వ్యతిరేకమయిన అభిప్రాయ ప్రకటనకి అవకాశం లేకుండా చేశారు అని,

5. తమకి నచ్చినట్లు ఎన్నికలు జరిగేటట్లు చేశారు అని,

6. తమకి నచ్చిన విధంగా రాజ్యాంగాన్ని మార్చివేశారు అని,

ఇవేమీ చెప్పినట్లు కాదు. కొన్నిటి విలువలని మాటలలో చెప్పటం కష్టం. అయినా, రెండు వాక్యాలు రాయకతప్పదు.

1. ప్రజాస్వామ్య వ్యవస్థ కొనసాగ నిస్తుని ప్రభుత్వాలు కూడా లేమనితాము ప్రజాస్వామ్యదేశాల ప్రభుత్వాలుగా పర్యవసించుకుంటూ ఉంటాయి.

2. యూరోపులో ఫ్రాన్సు దేశపు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ మార్చాయిస్ సాధ్యాన్య దేశాలలో వాడుకలోకి వచ్చిన వ్యక్తి స్వతంత్ర్యాలు ఎంతో త్యాగం, కృషి ఫలితంగా వచ్చినవి, వాటిని పోగొట్టుకోవటం సరికాదు అంటున్నారు.

ఇంత జరిగిన తరువాత శ్రీమతి గాంధి చేత మెయిలుకి కారణం ఏమిటి లేకుండానే వదలబడిన వారు (వారిలో ఒకరయిన జయప్రకాశ్‌నారాయణ్ శ్రీమతి గాంధి ఆశీర్వాదం కోసం వెళ్ళి చూడటం ఒక విశేషం) ఎన్నికలలో గెలిచి అత్యవసర పరిస్థితి లేక ఎమర్జెన్సీ కాలంలో జరిగిన కొన్ని అత్యాచారాలని గురించి విచారణలు జరుపుతున్నారు.

శ్రీమతి గాంధి కుమారుడు శ్రీ సంజయ్‌గాంధి ఈ విచారణలో ఇరుక్కొనటానికి ఈ అత్యాచారాలే కారణం అంటే సత్యదూరం కాదేమో! ఇంతకి ముందే అన్నట్లు పరిలగి అంకెలో కొనటం సరికాదని అనిపిస్తుంది. శ్రీ కాంతి దేశాయ్ వేల రూపాయిలు అక్రమంగా అర్జించిన లేస్తే, శ్రీ సంజయ్ గాంధి అక్రమంగా అంతకన్నా ఎక్కువ డబ్బు గడించినా తప్పే.

ఎప్పుడో ఒకప్పుడు మరొకసారి శ్రీ కాంతిదేశాయ్ వ్యాపార కార్యకలాపాలు దీర్ఘదృష్టితో పరిశీలనకి రాకపోవు. టిలో బాటు బాబూ జగజీవన్‌రామ్ ఇన్‌కమ్ టాక్సు వ్యవహారం, శ్రీ ఎం. వి. రామచంద్రన్ సంపదలు, శ్రీ మాలవీయా వ్యాపార సంబంధాలు, శ్రీ బిజూపట్నాయక్ వాణిజ్య కార్యకలాపాలు వంటివి కూడా అలుపుతీరకపోతే గురి కాగలవని అంటారు.

శ్రీ కాంతిదేశాయ్ వ్యవహారానికి సంబంధించిన అంశాలు కొన్ని ఇటీవలే బయటికి వచ్చాయనే అన్నారు. కొన్ని పత్రికలలో శ్రీ బిజూపటేల్, శ్రీ మొరార్జీదేశాయిలకి సంబంధం లేదని, బినామీపార్టీలో వ్యవహారాలు లగ్గటం లేదని, రికార్డులు వ్యాఖ్యలు పడులూ ఉంటాయని చెప్పబడుతూ ఉంటుంది. శ్రీ మొరార్జీదేశాయికి వ్యతిరేకంగా వచ్చే రచనలు శ్రీ సింగ్ ప్రోత్సాహం కాకపోయినా ఆయనకి అనుకూలంగా ఉండే వారి ద్వారా ప్రచారంలోకి వస్తున్నాయని కొందరి అనుమానం.

అన్యాయాలు చేసేవారిని ఒకప్పుడు రాజకీయ మరొకప్పుడయినా ప్రజలు అదిచారం తొలగించగలరు. ప్రజాస్వామ్యంలో అది బాలట్ పెట్టెల ద్వారా నిలుపుతుంది. ఈ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తే దురాచారాలకి పాలుపడే పాలకులు హింస లేకుండా (తాము కూడా హింసకి గురి కాకుండా!) పదవుల నుంచి తొలగిపోయే అవకాశాలు ఉంటాయి. శ్రీమతి గాంధి, ఆమె వర్గంలో కొందరు తమ స్వంత ప్రయోజనాల కోసం దేశంలో కొనసాగుతూ వచ్చిన వ్యవస్థని మార్చివేయటానికి నీవగ్రాహం చేసారట్లేదు. అది కారానికి అడ్డులేకపోతే అది దిక్కుతోచనిదిగా దారితీసే ప్రమాదం [illegible] అని పాకిస్తాన్ ముందు బయట పడుతున్నదంతా తెలుపుతూనే ఉంది.

(అయిపోయింది.)

- ఒక విలేఖరి.

శాసనసభ ఎన్నికల

కృష్ణా జిల్లాలో అభ్యర్థుల, పార్టీల బలాబలాలు

(స్వకీయ విలేకరి)

బందరు, ఫిబ్రవరి 10 : శాసనసభకు జరుగనున్న ఎన్నికల గడువు యిక 20 రోజులేవుంది. పోటీలోవున్న అభ్యర్థులు 86 సీట్లు 17. పార్టీల వారీగా కాంగ్రెసు 16 సీట్లకు, జనతా 14 సీట్లు, ఇందిరాకాంగ్రెసు 17 సీట్లకు, మార్క్సిస్టు 3, రిపబ్లికన్ పార్టీ రెండు సీట్లలో పోటీచేస్తున్నారు. అవనిగడ్డ నియోజక వర్గం ఇందిరా కాంగ్రెసు అభ్యర్థికి ఆ పార్టీ చిహ్నం కేటాయింపుకు అనుమతి పత్రం 4వ తేదీనాటికి రాసుండుట (లాసు) గుర్తు కేటాయించారు.

ప్రస్తుతం ఎం. ఎల్. ఏ.లు 16లో పదిమంది అధికార కాంగ్రెసు వున్నారు కైకలూరు, మల్లేశ్వరం, బందరు, నిడుమోలు, అవనిగడ్డ, జగ్గయ్యపేట, విజయవాడ పశ్చిమం, కంకిపాడు, మైలవరం, తిరు ఉరు నియోజక వర్గాల్లోనూ, జనతా లక్షుడు ముదినేపల్లి, మైలవరం, ఇందిరాకాంగ్రెసు పక్షంలో గుడివాడ నియోజకవర్గంలో పోటీలో వున్నారు.

గన్నవరం, గుడివాడ, నిడుమోలు నియోజకవర్గాల్లో సి.పి.ఎం. పోటీకి ఒప్పందం వల్ల జనతాపోటీ చేయటంలేదు. ఉయ్యూరు సీటుకు అధికార కాంగ్రెసు పోటీ చేయటం లేదు.

బందరు 6, మల్లేశ్వరం 4, అవనిగడ్డ 6, ముదినేపల్లి 5, కైకలూరు 9, గుడివాడ 5, ఉయ్యూరు 2, గన్నవరం 3, కంకిపాడు 6, విజయవాడ తూర్పు 7, విజయవాడ పశ్చిమం 6, జగ్గయ్యపేట 5, నందిగామ 3, మైలవరం 4, తిరువూరు 6, నూజివీడు 5, నిడుమోలు 4 గురు పోటీలో వున్నారు.

ఉయ్యూరులో ముఖాముఖి పోటీ, గన్నవరం, నందిగామ ముక్కోణపోటీ, మైలవరం, మల్లేశ్వరం, నిడుమోలు సీట్లలో 4 గురేసి, నూజివీడు, జగ్గయ్యపేట, గుడివాడ, ముదినేపల్లి యిద్దరుగురు, బందరు, కంకిపాడు, అవనిగడ్డ, విజయవాడ పశ్చిమం, తిరువూరులో ఆరుగురు పందుకు, విజయవాడ తూర్పులో 7 గురు, కైకలూరు సీటుకు తొమ్మిదిమంది పోటీ చేస్తున్నారు.

పోటీ ప్రధానంగా జనతా, అధికార కాంగ్రెసు, ఇందిరాకాంగ్రెసుల మధ్యనే వున్నా, రెండు సీట్లలో యిండిపెండెంట్లు కూడా గట్టి పోటీ ఎదుర్కొనవచ్చునని, తిరు ఉరు, నందిగామ సీట్లు జనతా గెలుచుకోవచ్చని, ఉయ్యూరు, నూజివీడు సీట్లు ఇందిరాకాంగ్రెసు గెలిచే అవకాశాలున్నాయని ప్రస్తుతం అంచనా వేస్తున్నారు.

తూర్పు కృష్ణా ఏడు సీట్లలో కైకలూరు, బందరు, అవనిగడ్డ, కాంగ్రెసు సులభంగా గెలుచుకుంటుందని, ముదినేపల్లి, మల్లేశ్వరం లేదా పోటీలు అయినాయని, అలాగే నిడుమోలు, గుడివాడ నియోజక వర్గాలు కూడా ముదినేపల్లి, మల్లేశ్వరం నియోజక వర్గాలు వాటిలో కాంగ్రెసు చేతుల్లో పుండక పోవచ్చని ఆయా గ్రామాల్లోని అధిక సంఖ్యాకులు రైతుజీవులు, హరిజన జనతా వర్గాలు యిక్కడ కాంగ్రెసు పట్ల తీవ్ర అసంతృప్తి వెలిబుచ్చుతున్నట్లు వారితో చర్చించటంలో వ్యక్తం అవుతున్నట్లు.

మొత్తంమీద అన్ని పార్టీలు ప్రజాస్వామ్యం గురించి ప్రసంగాలు ఎంత గట్టిగా చేస్తున్నా, ఆచరణలో కులాల, మతాలకే ప్రాధాన్యం ఎక్కువగా అగుపిస్తున్నది. ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపిక కూడా దీనికనుగుణంగానే జరిగినట్లున్నదని, ఒకే కులానికి చెందిన పోటీదారులు ఎక్కువగా వున్న ప్రాంతంలో ఆకులన్నులు కాని అభ్యర్థులను ఎంపిక చేస్తున్నట్లుండును, అధిక పోటీదారులకు చెందినవారు ఇండిపెండెంటులుగాను, యితర పార్టీల తరపున పోటీకు తిరిగినట్లు, ఈ విధాన గత 30 ఏండ్లుగా మార్పు లేకుండా సాగిపోతున్నట్లు కూడా వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.

ఎవరు ఎంత జోరుగా తిరిగి ప్రచారం చేసినా గ్రామీణ, శ్రామిక, హరిజన, దళిత వర్గాల్లోమాత్రం — అధికార కాంగ్రెసు— ఇందిరాకాంగ్రెసుల పేర్లు మాత్రమే వినిపిస్తున్నవి.

మొర్రో మీరా ఈ ఎన్నికల ఫలితాలు గురించి ఎంత రాజకీయం, ఎన్నికల అనుభవం వున్నవారు సహితం ఫలితాలు గురించి గట్టిగా చెప్పలేక పోతున్నారు. గట్టి అభ్యర్థులనుకున్నవారు పోటీదారు అభ్యర్థి లేదనుకున్నారు.

పోటీదారుల సంఖ్య ఎక్కువగా వున్నందున అభ్యర్థి 25 వేలు దాటి సాధించుకున్నప్పుడు విజయ పొందగలరని, ఈ ఎన్నికల్లో పోలు శాతం 80 వరకు, యంకా ఎక్కువగా కూడా జరిగే వీలుందని అంచనా వేస్తున్నారు.

పరో పదిరోజుల అనంతరం లేదా ఇందిరాగాంధి పర్యటన అనంతరమే పరిస్థితి మదింపు చేయటానికి వీలుంటుందని నిజ్జలు భావించుతున్నారు.

మద్రాస్ మార్కెట్

మద్రాసు, ఫిబ్రవరి 10:

	రు. పై
వేరుశనగ పప్పు 80కి.	265—00
వెరుశనగనూనె రెండి ప్పం.	710—00
అమ్మంపప్పుతో సహా వేరుశనగ	
నూనెవిల్లరధర కిలో	7—80
కనపతి 16.5కి డబ్బా	
అమ్మకం పప్పుతో సహా	152—00
కొబ్బరినూనె, 16.6కి డబ్బా	
ఇముదం క్వింటం మద్రాసు	
గోడవున వద్ద	500—00
ఇముదం 10.5కి డబ్బాలో	90—00
గింజలార్క	212 00
విల్లంధర డబ్బా	13—50
నువ్వులనూనె	148 -150
విల్లరధర	9—50
వేరుశనగచెక్క, 20కి బస్తా	91-00
పంచదార	310 - 313
బార్ సిల్వర్	1275 00
రిఫైన్	12 85
లోకల్ సిల్వర్	1275 00
బంగారం	708 00
22 కారెట్ బంగారం	66 25

వెండి, బంగారం ధరలు

హైదరాబాదుమార్కెట్

బంగారం అపెక్స్ ధర 10 గ్రా. రు.	687.00
బంగారం కొనే ధర 10 గ్రా	685.00
వెండి అపెక్స్ ధర కిలో	1260.00
వెండి కొనే ధర కిలో	1250.00
వెండి 10 గ్రా.	13.00
లండాయి మార్కెట్టు	
వెండి ధర	1238 00
బంగారం ధర	686 —00
కలకత్తా మార్కెట్టు	
వెండి ధర	1227—00

ప్రకాశం బరాజ్ వద్ద కృష్ణానది నీటి కొలతలు

విజయవాడ ఫిబ్రవరి 9:

ఈ రోజు ఉదయం 6 గంటలకు		
బరాజ్ వద్ద నీటి మట్టం	350 సం. మీ.	
కృష్ణా - తూరు కాలువ నీటి మట్టం	338 సం. మీ.	
కృష్ణా - బుడమేరు నీటి మట్టం	339 సం. మీ.	

ఘంటసాల

అయ్యా! ఫిబ్రవరి 11 వ ఘంటసాల వారి వర్ధంతి పండుగగా ఈ ఉత్తరం రాస్తున్నాను. పరిశీలించ ప్రార్థన. తెలుగువాడికి మరపురాని అనుభూతి పంచిన అమర గాయకుడు ఘంటసాల. తెలుగు పంగీతానికి, గీతానికి విశిష్టతను చెకూర్చిన అసమాన గాయక చక్రవర్తి ఘంటసాల. బహుశికాయ నిత్య విస్మరణీయుడు తెలుగువారి హృదయాలలో చిరంజీవి. అయన పాడి ప్రజాదరణ పొందని పాటలు లెక్కించడం అతి సులభం.

భక్తి, శృంగారం, వైరాగ్యం ఏదైనా తన గొంతుకతో అప్రతిమం చేశారు. గ్రామఫోన్ రికార్డులున్నంతకాలం అయన పాడిన ఏడుకొండలవాడా, బుజా దూరపు బాటసారి మొదలైన పాటలుంటాయి. పాటను అనుభవిస్తూ పాడడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. ఆ ప్రస్తుతం [illegible] ఈనాటి గాయకులలో [illegible] ఇదే. పటుడి [illegible] అనుసరించి పాడడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. పాప్ పాటలకు, పాడి, వారి పద్ధతుకు వన్నె తెచ్చిన మధుర గాయకుడాయన. (ఉదా: హాయిగా బజారు, పాతాళ భైరవి మొ.) ఎవరూ ఏమి అనుకొనంటే మరోమాట ఈనాడు వాణీజయరామ్ చిత్రాలలో ఏదో వెలితి కన్పిస్తున్నదంటే అది ముఖ్యంగా ఘంటసాల వాణి వినిపించకపోవడమే! ఆ మహనీయుని పంచ్ భౌతికి చేయవలసిన దెంతో ఉంది. హైదరాబాద్‌లో కొన్ని సంస్థలు అయన జయంతి వర్ధంతులు జరుపుతున్నారు. ఆ విధానాలు అభినందనీయులు. అయితే ఇలాటి ఉత్సవాలు ప్రతిచోటా జరగాలి. ఘంటసాల పాడిన పాటలను భావితరాల వారికోసం భద్రపరచవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇది కొంతవరకు గ్రామఫోన్ కంపెనీ వారిపై ఆధారపడివుంది. అయిన గీతాలను వర్గీకరించి లాంగ్ ప్లే రికార్డులుగా విడుదలచేస్తే అమ్మకం విషయంలో ఏ మాత్రం అనుమానం ఉండదు. కీ. శే. వాగయ్యగారి చిత్రాలు, ఘంటసాల వారి గీతాలు నా దృష్టిలో తెలుగుదనాన్ని వాలుగుమూలం చాటి చెప్పగల అద్భుతమైన పాటలు.

ఇక రేడియోవారు స్టైగల్ జయంతులు, వర్ధంతులు జరుపుకోగలరు. మన గాయకులకి సముచిత స్థానం కల్పిస్తే లేరు. ఈసారైనా చక్కగా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారేమో చూడాలి. భక్తి రంజని కార్యక్రమాలు అంత ఆసక్తి దాయకంగా (అమాటకొస్తే — రేడియో కేంద్రాల ప్రసారాలు ఎన్నో ఆసక్తి దాయకంగా లేవు) లేవు. ఇటీవల ఉదయం భక్తిరంజని కార్యక్రమంలో విధిగా పది నిమిషాలపాటు ఘంటసాల గారి భక్తిగీతాలు ప్రసారం చేస్తే కార్యక్రమానికి జీవం వస్తుంది. మా వంటి అభిమానుల కోరిక తీరుతుంది.

మన జాతి సంపదను భద్రపరుచుకోవలసిన బాధ్యత మనపై ఉంది. మనమన్న ప్రతి తెలుగువాడూ ఘంటసాలగారిని ఏదో విధంగా గర్తుకు తెస్తూ ఉండాలి. అయిన తంపెట్టిన సంగీత కళాశాల స్థాపన విషయమై తీవ్రమైన కృషి జరగాలి. ప్రభుత్వం ఈ విషయంలో చర్య తీసుకుంటుందనిఆశించవచ్చా? అయినాపోయిన అప్పుడే కాలుగేళ్ళు కావస్తోంది.

అయినా ఘంటసాల వాణి, వాణి ఎప్పుడూ వినిపించాలని, వినిపిస్తుందనీ నా ఆశ.

అతడు కోటి వెలుగుల ఎడ
అంచుల పూగిన పాయల
తియని గాంధర్వ హేల
గాయకమణి ఘంటసాల

—సి. నాథ్.

ఆ మహనీయునికి శ్రద్ధాంజలి ఘటిస్తూ,

—వి.వి.బాలకృష్ణ, 18/591 భవానీ నగర్, తిరుపతి—517501.

ప్రజాసేవకులెలా అవుతారు

అయ్యా, తన అధికారాన్ని నిలబెట్టుకొనేందుకు— పవిత్రమైన కాంగ్రెస్ సంస్థను రెండుసార్లు విభజన విషయాన్ని అందరికీ తెలిసిన విషయమే. తన తప్పులను ఎత్తి చూపిన వారిని నిర్దాక్షిణ్యంగా అట్టడుగుకు తొక్కి ఆఖరికి జైలుకు కూడా పంపిన శ్రీమతి ఇందిరాగాంధి బీద ప్రజల అభ్యున్నతికి పాటుపడగలరా? ఎమర్జెన్సీ ప్రకటించి పదిగేళ్ళు 12 సిండ్లు కాలం బీద ప్రజలకు మేలు చేసేందుకు పిలుకాలేదా? మోసపు మాటలు ఏమీ తెలియని అమాయక బీద ప్రజలు వింటారని అపోహ. ఇంతవరకు తమ శక్తి నిజాయితి సేవలను చెప్పి ప్రజల దగ్గరకు వెళ్లి వోట్లు సంపాయించలేక ఇందిరమ్మ పేరులో వోట్లు సంపాయించి వీళ్ళు ప్రజా సేవకులా? పదవులు వస్తాయి పోతాయి. శాశ్వతమైనది విజాయిలి, ప్రజాసేవ కాని మంత్రి పదవులుకాదు. మహాత్మా గాంధి, లాల్ బహదూర్ శాస్త్రి పుట్టిన పుణ్య భూమి ఇది. ప్రజాస్వామ్యం ప్రపంచ దేశాల్లో అదర్శంగ ఎంచి ఈ దేశంలో ఎవరు వూహించని ఎమర్జెన్సి తన కుమారుడికి పట్టాభిషేకం తన అధికారాన్ని పటాయించేందుకు కుట్ర పన్ని విధించిన ప్రజాస్వామిక దేశాల్లో, ఇండియాలో ఇక ప్రజా పరిపాలన రాదా? అనే స్థితి తెచ్చిన విషయాలు ఎమర్జెన్సికాలం జరిగిన ఘోరాతి ఘోరమైన సంఘటనలు ఒక్కొక్కటి బయటకు వస్తూ వున్నాయి న్యాయ నివారణ మందు పవిత్రమైన ప్రమాణంచేసి తన నిజాయితీని పకటించుకొన్నవి చెప్తితే ప్రమాణం చేసి సాక్ష్యం ఇవ్వను అని తిరగబడిన ఇందిరాగాంధి లేదు ప్రజా ప్రభుత్వాన్ని నడుపుతుందో ఆలోచించవలసిన విషయం కాదా? ఓటర్ మహాశయులు వోటు హక్కును సద్వినియోగం చేసుకొనే శక్తి భగవంతుడు ప్రసాదించమని కోరుతున్న నాలో చేరుకడివి.

డి. భాస్కరరావు, బండిమోటు, బళ్ళారి

11 వ తేదీ శనివారం సా, 5—30కు చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో విజయవాడ రేట్ పేయర్స్ ఆధ్వర్యంలో బహిరంగ సభ జరుగుతుంది. పోటీలోవున్న అభ్యర్థులు పాల్గొని సందేశాలు సంఘం విజ్ఞప్తి చేసింది.

తమరు, భువనపావనియైన ఆ లోకమందు నిమిత్తమాత్రమే మనిషి వస్త్రాన్ని ధరించి పురవాసం కల్గిన ఎప్పుడు పనగానే భావిస్తాను.

ప్రపంచం ఎన్నాళ్ళు కల్పితమయిన జీవిత సంకేతాలతో ఉంటుంది. ఈ వస్త్రాసం నిత్యస్వరూపిణియైన వస్త్రంతో సంతోషపెట్టుతూంది.

నా బాహ్య జీవితానికి వెలుగుపెట్టుతూ మనస్సుకు చిగురింప చేసేవి యీ చిత్రకూటం, గంగావతి

అంతరజీవిత సౌభాగ్యంనీ ప్రేమపూరిత దర్శనములో ఉంది.)

(సశేషం)

మన సినిమాలు

(రు.10 బహుమతిపొందిన రచన)

ఎ. సి. థియేటర్ల తీరు

మన సినిమా థియేటర్లు పేర్లు విషయంలో మాత్రం ఏ. సి. థియేటర్లు, మూవర్ జీలక్సులు. వీటికి రేట్లు కూడా ఎక్కువే. సౌకర్యం మాత్రం చలికాలంలో చలిగాను, వేసవిలో వేడిగాను ఉంటాయి!

కె. అప్పారావు, వీరాస్వామి కుమార్తు, పర్సింహారావుపేట, కొరువారి వీధి, జిమ్మూరు పోస్టు, నర్సాపురం తాలూకా, (ప. గో.).

దినఫలం

11 2 1 78 శనివారం

శక సం. 1899 మాఘ మాసం 22

★ మేషం : శ్రమకలుగుతుంది. ధైర్య కార్యాలు నెరవేరతాయి. సామాజిక వ్యవహారాల్లో పక్షం రాణిస్తుంది.

★ వృషభం: సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. మిత్రుల సహాయం లభిస్తుంది.

★ మిథునం : ప్రయోజనకరంగల వస్తువులను కల్పుకొంటారు. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి.

★ కర్కాటకం : అనుకూలమైన వార్తలను వింటారు. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు.

★ సింహం : ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. కుటుంబ వ్యవహారాల్లో విరోధాలు ఏర్పడతాయి.

★ కన్య : రావలసిన డబ్బు సమయానికి అందకపోయినా బంధు మిత్రులను కల్పుకొంటారు.

★ తుల : రాజకీయ వ్యవహారాల్లో విరోధులు ఏర్పడతాయి. వ్యాపారంలో పోటీదారి పోటీ పెరుగుతుంది.

★ వృశ్చికం : మీ కార్యక్రమాలు విరామంకంగా నెరవేరతాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

★ ధనుస్సు : ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. బంధువుల వ్యవహారాల్లో మీ కృషి ఫలిస్తుంది.

★ మకరం : అధికారులవలన జరగవలసిన వ్యవహారాల

క్రీడారంగం:

హాకీలో ఎస్.ఆర్.ఆర్. జట్టుపై ఆంధ్ర లయోలా జట్టు గెలుపు

విజయవాడ, ఫిబ్రవరి 10: ఇక్కడ నుమిసిపల్ స్టేడియంలో జరుగుతున్న విశ్వవిద్యాలయ అంతర్ కళాశాల ఆటల పోటీలో (విజయవాడ జోన్) పోటీలో నిన్న ఆంధ్ర లయోలా కళాశాల జట్టు జోన్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకొన్నది. లయోలా జట్టు ఎస్. ఆర్. ఆర్. సి. వై. ఆర్. ప్రభుత్వ కళాశాల జట్టును వోడించి ఫైనల్స్‌కు చేరుకొన్నది.

టెబుల్ టెన్నిస్‌లో ఆంధ్ర లయోలా జట్టు సిద్ధార్థ కళాశాల జట్టును వోడించి ఫైనల్స్‌కు చేరుకొన్నది. సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల జట్టు ఎస్. ఆర్. ఆర్. సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల జట్టును వోడించి ఫైనల్స్‌కు చేరుకొన్నది.

క్రికెట్ సెమీ ఫైనల్స్‌లో ఆంధ్ర లయోలా కళాశాల జట్టు సిద్ధార్థ కళాశాల జట్టు పై 59 పరుగులతో విజయాన్ని సాధించింది. లయోలాకు 40 వోవర్లలో 9 వికెట్లకు 123 పరుగులు కాగా, సిద్ధార్థకు 40 వోవర్లలో 9 వికెట్లకు 64 పరుగులు మాత్రమే సాధించాయి.

వదరంగం పోటీలు

కొవిన్, ఫిబ్రవరి 10: ఇక్కడజరుగుతున్న జాతీయ చదరంగం పోటీలో ఏడవ రవుండ్‌లో అనంతకుమార్ మొదటి బోర్డులో వోడించాడు. ఇరవైరెండు రవుండ్లలో పై చేయిగా వున్న నజీర్ అలీ, ఎస్. రవికుమార్, బాబాలలో ఏడవ రవుండ్‌లో వోడి పోవడం విశేషం.

మహిళల విభాగంలో జాతీయ ఛాంపియన్ రోహిణీఖాడిల్కర్ రాజేష్ బహదూర్‌తో డ్రా అయింది.

ఈతలో కొత్త రికార్డు

బ్రిస్బేన్, ఫిబ్రవరి 10: ఆస్ట్రేలియన్ బాలిక బ్రూసీఖాన్ 1500 మీటర్ల ఈతలో 16 నిముషాల 14.93 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని కొత్త రికార్డును నెలకొల్పింది. విఖాన్ వయస్సు 15 సంవత్సరాలు. ఇదివరకటి రికార్డు 16 నిముషాల 24.6 సెకన్లు.

గుంటూరు టెన్నిస్ పోటీలు

గుంటూరు, ఫిబ్రవరి 10: ఇక్కడ జరుగుతున్న సిటి టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నిన్న ఆర్. నారాయణసింగ్ ఆస్పార్ ఆలీబేగ్ కలసి ఎస్. కళవతి జైన్ జి. వి. వారవరెడ్డిలను 10.6 స్కోరులోను, ఎం. మోహనశాస్త్రావు, పి. మధుసూదన్ రావు పి. రవిశాస్త్రిరావు, ఆర్. జేడ్‌సింగ్‌లను 10-8 స్కోరులోను వోడించారు.

మొదటి పాయింటాలు ఎస్. ఎస్. సింగిల్స్ జూనియర్ టోర్నమెంట్‌లో పి. వి. రమణరావు, ఇమ్మే ఎడ్రిస్‌లను 10-5 స్కోరులోను, ఎం. ఎస్. మీర్జా, అఫ్రోజ్ అలీబేగ్‌లను 10-6 స్కోరులోను, పాండు రంగయ్య, ఎం. వి. కృష్ణకుమార్‌లను 10-3 స్కోరులోను, జి. వీరభద్రరావు, ఆర్. జేడ్‌సింగ్‌లను 10-1 స్కోరులోను డి. మోహన్‌రావు, టి. ఎస్. ప్రద్యుమ్నలను 10-5 స్కోరులోను, డి. శ్రీకాంతారావు, పి. బి. ఎస్. వరప్రసాదులను 10-6 స్కోరులోను వోడించారు. జూనియర్స్ సింగిల్స్‌లో కె. అరుణకుమార్, పాల్ మనోహర్‌లను 8-3 స్కోరులోను, ఎస్. సీతారామ్ ఎస్. కృష్ణన్‌లను 8-0 స్కోరులోను వోడించారు.

జగ్గయ్యపేటలో బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 10: ఆంధ్రా బాల్‌బాడ్మింటన్ అసోసియేషన్, స్థానిక నెహ్రూ యువకమండలుల సంయుక్త ఆధ్వర్యంలో జగ్గయ్యపేట ఎస్. ఆర్. ఆర్. సోలర్ క్లబ్ ఆవరణలో ఫిబ్రవరి 4, 5, 6 తారీఖులలో స్త్రీ, పురుషులకు అంతర్—జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు జరిగాయి.

పురుషుల విభాగంలో విశాఖ, విశాఖపట్నం, గోదావరిజిల్లాలు, — స్త్రీలలో కర్నూలు, విశాఖజట్లు ప్రథమ, ద్వితీయ స్థానాలను పొందాయి.

వచ్చేనెల రెండవ తేదీనుంచిబెంగుళూరులో జరుగనున్న జాతీయ పోటీలో పాల్గొనడానికి ఈ క్రిందివారిని ఎన్నిక చేశారు. స్త్రీయుతులు కె. వి. రెడ్డి (కర్నూలు), జి. బలరాం (ఎకాకం), ఎం. ఎ. దిలీప్ కుమార్, బి. రామారావు పి. రాజకుమార్, కె. వెంకటేశ్వర్లు (పశ్చిమ గోదావరి), అప్పలరాజు (విశాఖ).

మహిళలలో స్త్రీయుతులు కల్పకం (పశ్చిమ గోదావరి), మధ (వైజాగ్), రాధ (కృష్ణా), కుసుమగుప్తా (గుంటూరు), ఉషాదేవి (వైజాగ్) భాగ్యలక్ష్మి (తూర్పు గోదావరి) పద్మ (కర్నూలు) ఎన్నికైనారు.

ఈ పోటీల ముగింపు సందర్భంగా జరిగిన సభకు రాష్ట్రయువజన సర్వీసుల డైరెక్టరు శ్రీ ఎం. వి. ఎస్. ప్రసాదరావు అధ్యక్షులవహించారు. శ్రీయుతులు పి. హరనాథబాబు, పి. సుదర్శనం, జి. వాసన్ ప్రసంగించారు. నెహ్రూ యువకమండలి అధ్యక్షుడు శ్రీ సామినేని ఉపేంద్రరావు స్వాగతం చెప్పారు. శ్రీ బంధి బాబాజీ వినోదిక చదవగా శ్రీ టి. బి. రాజారావు వందనసమర్పణ చేశారు.

సభలో సీనియర్ బాడ్మింటన్ క్రీడాకారులు శ్రీయుతులు పిచ్చయ్య, రాజారావు మున్నగువారు పాల్గొనారు. (స్వ. వి.)

భారత విదేశాంగమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజపేయి 8వ లాహోర్‌లో మహారాజా రంజిత్‌సింగ్ సమాధిపై పుష్పగుచ్ఛాన్ని సమర్పించి అంజలి ఘటిస్తున్న దృశ్యం.

నడికుడి - బీబీనగర్ మార్గానికి అదనపు నిధులు

హైదరాబాదు, ఫిబ్రవరి 10: రైల్వేల ఆధునీకరణకు మూడు, లేక నాలుగు స్వంత విద్యుదుత్పత్తి కేంద్రాలు నెలకొల్పే పథకాలను రైల్వేమంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నదని శ్రీ మధుదండావతే నిన్న ఇక్కడ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమస్యలు తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ రైల్వే మంత్రి ఈ విషయం తెలిపారు. అనేక మార్గాలను ముందు ముందు విద్యుదీకరించవలసిన రాష్ట్రములలో కాలరీ వద్ద రైల్వేలు సొంత విద్యుదుత్పత్తి కేంద్రాలు నెలకొల్పాలని అంటకు ముందు సమాన్య అధ్యక్షులు శ్రీ హరిశ్చంద్రప్రసాద్ తమ సాగతోపన్యాసంలో మాట్లాడారు.

ఈ పథకం వివరంగా నిర్ణయం అయిన తరాత ప్రణాళిక సంఘం ఆమోదానికి పంపనున్నట్లు శ్రీ దండావతే తమ ప్రసంగంలో చెప్పారు.

బీబీనగర్— నడికుడి రైలు మార్గం నిర్మాణ కార్యక్రమం సత్వరం సాగేందుకు అదనపు నిధులు సమకూర్చగలమని, ఈ విషయంలో ఎట్టి చిక్కు వుండబోదని శ్రీ దండావతే హామీ ఇచ్చారు.

హైదరాబాదు— విశాఖపట్నం మధ్య కనీసం రైలుమార్గం అవసరమని సమాన్య చేసిన విజ్ఞప్తిని ప్రస్తావించి, 1970 సం. బడ్జెట్ సరళిలో ఈ మార్గం వల్ల 3.8 శాతం లాభం మాత్రమే వుంటుందని తేలిందని (కనీసం ఎనిమిది శాతం వుండాలి),అటి ఏమైన ఈ విషయం తిరిగి పరిశీలించవచ్చని ఆయన అన్నారు.

హైదరాబాదు- బొంబాయి మధ్య సూపర్ ఫాస్ట్ రైలు ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనను సమీపభవిష్యత్తులో పరిశీలించగలమని కూడా శ్రీ దండావతే హామీఇచ్చారు.

—o:o—

గుంటూరు జిల్లా జనతాపార్టీ కార్యదర్శి రాజీనామా

విద్యుత్రోలు, ఫిబ్రవరి 10: గుంటూరు జిల్లా జనతాపార్టీ కార్యదర్శి శ్రీ వాలి గురవారెడ్డి పార్టీకి రాజీనామా చేశారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన గల కాంగ్రెసులోచేరి బాపట్ల నియోజక వర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ మొదుకూరి జాన్సన్‌కు మద్దతుగా పని చేస్తున్నామన్నారు.

ముద్రాసు రేసులు శనివారం ఎంపికలు

ముద్రాసు, ఫిబ్రవరి 10: 11వ తేదీ శనివారం ముద్రాసురేసుల్లో పాల్గొనేఅశ్వాలు ఎంపికలు క్రింద ఇస్తున్నాము:

మంత్రిస్టేట్ :— హాక్‌ఫిన్, టెంబువిల్, పంక్టీ డంక్టీ, సుమ్‌క్రయిడ్ (1)— స్టార్ హోస్టెస్ (3), వాండరర్, నలాగర్(2), కాంక్వెస్ట్. ది జడ్జిమెంట్, లోరింగ్‌స్టార్4, బాదిర్.

ఏర్పు క్లబ్‌కప్ :— ఎలిషియమ్ (2), అర్యభట్ట, యంగ ఎంపరర్, అన్ ఎలిమెంటల్(1) దోబీ విజన్.

కైరోష్ స్టేట్ :— టైటనింగ ఎంటర్ ప్రయిజ్, ది పెర్మిట్ (1), అట్కీవిస్, హార్ట్- గోల్డెన్‌అస్క్(3) వోహాక్, రమ్మీ అండ్ సో- నాబుల్‌ఫ్రెండ్, పర్పుల్‌కైట్స్ (2).

బాట్మండు స్టేట్ : డార్క్‌టెమండ్ పమ్మీస్టీన్, సోవార్‌కే- ఆస్ట్రోటర్(2, ప్యూపర్ ఫ్లాష్ (1), ట్రెవాన్, బ్లాక్ టర్విన్, విలియం టెల్ (3)

సిలిగురి స్టేట్ :- ఇనోవా (3), కదీర్ షా, క్రవుస్‌లోర్డ్ (1), లూమినస్ (2), గ్రోయింగ్ కాన్ఫిడెన్స్, స్కైవింక్, అహం స్టీల్, కాయిర్‌టర్స్, అనాలీ, పైనరీ విత్ హెల్మ్, రెడ్‌వీలో.

నానాలాండ్ స్టేట్ :- స్వీట్ రెవెంజ, డియరెస్ట్, (2), ప్లాష్ అప్‌డాష్ (3), ఫీవర్‌లేడి, బాబు, హెడెన్ ట్రెజరీ (1), అవర్ వెక్టర్.

మంత్రిస్టేట్- 11 :- గోల్డెన్‌టిర్, ప్యూర్‌క్లాస్ (1)- ఇండియన్ పిన్, పాపాఫినో మోరిటోహార్(3), పోటిషిలా(2), ద్యాన్‌రా, పలిసుమతి, మిక్కెల్, నైట్ ఎంబర్.

జాక్‌పాట్ :- 2, 3, 4, 5 6 రేసులు
మొదటి ట్రెబుల్ :- 1, 2, 3రేసులు
రెండవ ట్రెబుల్ :- 4, 5, 6 రేసులు
మొదటిఎనాలా :- 3వ రేసు.
రెండవఎనాలా :- 5వ రేసు.
మొదటి డబుల్ :- 3, 4 రేసులు
రెండవ డబుల్ :- 5, 6 రేసులు.

—:o:—

జగజీవన్‌రామ్ 13న విజయవాడకు రాక

విజయవాడ, ఫిబ్రవరి 10 : కేంద్ర రక్షణశాఖామంత్రి శ్రీ జగజీవన్‌రామ్ 13వ తేదీన ఉదయం 10 గంటలకు కర్నూలు నేట, 11గంటలకు గుంటూరు, 12- 30 గంటలకు అవనిగడ్డ, 3- 00 గంటలకు విజయవాడలోను బహిరంగ సభలలో ప్రసంగిస్తారు.

నిల్వలు పేరుకొనిపోవడంతో పొగాకు రైతుల ఇక్కట్లు

నెల్లూరు, ఫిబ్రవరి 10 : పొగాకు నిల్వలను కొనుగోలు చేసేందుకు ఏ కంపనీలు ముందుకు రాకపోవడంతో ఈ ఏడాది పొగాకు రైతులు రాష్ట్ర సమస్యలను ఎదుర్కొంటున్నారని జనతా నాయకుడు శ్రీ టి. సి. కొండయ్య పేర్కొన్నారు.

పరకుపు కొనుగోలు చేయడంలో ఇంత జాప్యం జరిగినట్లయితే అసలు రంగు తగ్గి ఉపయోగం కాకుండా పోగలదని ఆయన ఆందోళన వెలిబుచ్చారు.

పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టినందున రైతులు అత్యంత దైన్య పరిస్థితిలో ఉన్నారని, చివరకు కార్మికులకు వేతనాలుకూడా చెల్లించలేక పోతున్నారని ఆయన చెప్పారు.

వెంటనే జోక్యంచేసుకొని బోర్డుద్వారానాని ఎస్. టి. సి.ద్వారా కాని సరకును కొనుగోలు చేసే ఏర్పాట్లు చేయాలని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మోహన్‌ధారియాకు తంతి సందేశాలు ఆయన పంపించారు.

వైశ్యుల నిర్ణయం

రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు శ్రీ కె. రాధాకృష్ణయ్య, ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. మద్దారావు, కార్యదర్శి శ్రీ బి. వేణుగోపాల్ ఇతర కార్యవర్గ సభ్యులు ఇక్కడకు వచ్చి, వచ్చే ఎన్నికలలో తమ వర్గంవారు తీసుకొనతగు వైఖరిని గురించి చర్చలు జరిపారు. అనంతరం జరిగిన సమావేశంలో ఏ పార్టీ వారయినప్పటికీ వైశ్య అభ్యర్థులను సమర్థించాలని నిర్ణయించారు.

ఏ రాజకీయపార్టీగాని వైశ్యులకు తగిన ప్రాతినిధ్యం కల్పించడంలేదని సమావేశం అభిప్రాయపడింది.

నెల్లూరులో అధికార కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న అభ్యర్థి శ్రీ మద్దాల గోపాలయ్య వైశ్యవర్గానికి చెందినవారు. (స్వ.వి.)

తాడేపల్లిగూడెం నియోజక వర్గం: శ్రీమతి మజెమ్మ వివరణ

ఏలూరు, ఫిబ్రవరి 10: తాడేపల్లిగూడెం అసెంబ్లీ స్థానానికి తొలుత ఇందిరాకాంగ్రెసు అభ్యర్థినిగా నియమితురాలైన శ్రీమతి ప్రతి మజెమ్మ, చివరి నిమిషంలో పోటీనుండి తప్పనివరిగా విరమించుకోవలసి వచ్చింది. ఇదే స్థానానికి మాజీ మంత్రి శ్రీ మూర్తిరాజు అభ్యర్థిత్వాన్ని , అదేస్థాన వర్గం భాయం చేయడంతో శ్రీమతి మజెమ్మ ఒక ప్రకటనలో ఇలా పేర్కొన్నారు.

రాష్ట్ర ఎన్నికల కమిటీచే ఏకగ్రీవంగా ఆమోదించబడి, అఖిలభారత కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుచే అంగీకరించబడి అన్ని దినపత్రికలలో తాడేపల్లిగూడెం నియోజక వర్గం ఇందిరాకాంగ్రెసు అభ్యర్థిగా ప్రకటించబడి, నా పేరుతో రిటర్నింగ్ ఆఫీసరుకు ఎ ఫారం కూడా వచ్చింది.

జనవరి 31 వ నామినేషన్ దాఖలు చేశాను. నా పోటీలు తీసుకుని, నా భర్త ప్రముఖ సర్వోదయ నాయకుడు శ్రీ ప్రతి శేషయ్యను హైదరాబాద్ రావలసిందిగా, శ్రీమూర్తిరాజు వత్తమానం చేయగా, వారు హైదరాబాదు వెళ్లారు. అయితే శ్రీ మూర్తిరాజు హైదరాబాద్ నుండి ఫిబ్రవరిన నామినేషన్ వేసి, తన అనుయాయిని ఇంటికి నన్ను కబురు పంపి, నా అభ్యర్థిత్వం ఉపసంహరించుకొనే విధంగా చేయించారు. నా అభ్యర్థిత్వం నేను పదులకోసంటూ, నేను సమర్థించుకొంటూ, ఎదురుతిరగడంతో, శ్రీ మూర్తిరాజు తిరిగి హైదరాబాదు వెళ్లి నా అభ్యర్థిత్వం రద్దు చేయించి 4 వ తేదీన చివరి క్షణాలలో రిటర్నింగ్ ఆఫీసరు ఎదుట వత్రములు అయిన సమర్పించడంతో, రిటర్నింగ్ అధికారి కూడా ఇందిరాకాంగ్రెస్ విప్పాం నాకు ఇచ్చుటకు నిరాకరించినందున గత్యంతరం లేక నా నామినేషన్ ఉపసంహరించుకున్నాను.

శ్రీమతి మజెమ్మ భర్త శ్రీ ప్రతి శేషయ్య మంత్రి ప్రకటనలో శ్రీ మూర్తిరాజు నిర్వహిస్తున్న దుష్ట రాజకీయాలకు విరవరగా, శ్రీమతి మజెమ్మ అభ్యర్థిత్వం చెడు పద్ధతుల ద్వారా అపహరించినందులకు నిరసనగా తాము ఈ నెల 16 నుండి 25 వరకు శ్రీ మూర్తిరాజుకు వ్యతిరేకంగా నిరాహారదీక్ష చేయుటకు నిర్ణయించారు. (స్వ. వి)

ఏజంట్లు కావలెను

ఈ క్రింది ఊళ్లలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతులకు వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్‌వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
వరిచేరు	గుంటూరు
తాడేపల్లి	"
కుంచినపల్లి	"

మేనేజరు,
"ఆంధ్రపత్రిక"

రాజకుమారి A/C (44785 5)
మద్రాసు
12.2.78 ఆదివారం ఉ. 10.30.
కృష్ణా, గుంటూరు
మాయదారి మల్లిగాడు
కలర్

నేడే ద్వితీయ వర్ధంతి
ఆత్మూరి సూర్యనారాయణ
విజయవాడ
వ్యవస్థాపకులు :
ఆత్మూరి రామారావు & కో
పెక్సో మిర్రర్ ఇండస్ట్రీస్
ప్లయిఉడ్ సిండికేట్

వారిని గౌరవంతో ఆరాధించే
కుమారులు – బంధుమిత్రులు

నేడే ప్రారంభం!
గుంటూరు :
శ్రీ విజయలక్ష్మిలో
ముష్టియుద్ధాలు, పెక్సీన్స్, రేసీన్స్, వంటివి లేని ఉత్తమ ప్రణయ గాథాచిత్రం!
చిన్నా, పెద్దా కుటుంబ సభ్యులు అంతా కలిసి చూడదగ్గ చిత్రం!

విజయవాడలో అనివార్య కారణముల వలన చిత్రప్రదర్శన పొడిగించ వీలుకానందువల్ల పుర్రజనులు కోరికపై మరల ప్రదర్శించ బడునని తెలియజేస్తున్నాము.

Suvarna

రాష్ట్రంలో చిన్న రైతులకు భూమి శిస్తు రద్దు: మధులిమాయే వివరణ

విశాఖపట్నం, ఫిబ్రవరి10:రాష్ట్రంలో జనతాపార్టీ అధికారంలోకి వస్తే ఐదు ఎకరాల లోపు భూములు గల రైతులకు భూమి శిస్తును రద్దు చేస్తామని,ముమ్మర మైన కార్యక్రమాల ద్వారా నిరుద్యోగ సమస్యను నివారిస్తామని జనతా పార్టీ కార్యదర్శి శ్రీ మధులిమాయే పేర్కొన్నారు.

అనకాపల్లి, ఎర్రిపట్టణం, పక్కపల్లి, కొత్తకోట, చోడవరం, మాడుగుల, యలమంచిలి, విజయనగరం, భీమునిపట్టణం కె. కోటపాడుమున్నగు ప్రాంతాల్లోజరిగిన ఎన్నికల ప్రచార సభల్లో శ్రీ లిమాయే ప్రసంగించారు.

రాష్ట్ర జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ ప్రజా జీవన పరిస్థితులు మెరుగు చేసేందుకై జనతా ప్రభుత్వం నూతనమైన ఆర్థిక విధానాలను అవలంబిస్తున్నదని, ఇతర రాష్ట్రాలు కేంద్రంతోపాటు ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక, అస్సాం రాష్ట్రాల్లో కూడా జనతా పాలన ఏర్పడాలని, జాతీయ జీవన స్రవంతిలో భాగంగా ఆంధ్ర ఉంటూవచ్చినట్లయితే రాష్ట్రములో కూడా జనతాకు అధికారం లభించగలదని విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు.

ఎర్రపు , క్రిమినల్ కోడ్ మండలులు ముమ్మరగ పనిచేసి ఎక్సయిజు సుంకాలను కేంద్రం రద్దు చేయనున్నదని, దాని మూలాన రైతులకు ఆ వస్తువు లక్కువ ధరలకు లభించగలదని ఆయన అన్నారు.

హరిజనులు, తదితర షెడ్యూల్డ్‌జాతులు పై అత్యాచారాలను నిరోధించేందుకు వారి సంక్షేమం కోసం ప్రత్యేకమైన షెడ్యూల్డ్ లరగులు కమిషన్‌కు కేంద్రం పరిష్కారం చేస్తుందని, శ్రీ లిమాయే వెల్లడించారు.

పవర్‌లూమ్‌లు, చేనేత మగ్గాల పరిస్థితిని రిజర్వేషన్‌లను అభివృద్ధిగా అమలు చేస్తామని దీనివలన ఉపాధిఅవకాశాలు మెరుగు పడగలవని ఆయనఅన్నారు

వ్యవసాయం, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి లేదా పార్టీ పెద్ద ఎత్తున కృషి చేస్తుందని, సభ్యులు అగ్గి పెట్టెలు మున్నగు వస్తువులు కుటీర పరిశ్రమల ద్వారా ఉత్పత్తి కాగలవని, నిరుద్యోగ సమస్య నివారింప బడగలదని ఆయన అన్నారు.

మచిలీపట్నం టౌన్ హాడ్‌కానిస్టేబుల్ మీర్‌అహమ్మద్‌అలీ విశిష్ట సేవలకు 1978లో రాష్ట్రపతి పోలీసు పతకం అందుకున్నారు

పోటీనుండి నంది ఎల్లయ్య విరమణ

హైదరాబాద్, ఫిబ్రవరి 10: హైదరాబాదు బిల్లాలోని ఇబ్రహీంపట్నం నియోజక వర్గానికి ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన శ్రీ నంది ఎల్లయ్య తమ నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు.ఆయన శ్రీ చెన్నారెడ్డి ప్రోత్సాహంతో, ఇందిరాకాంగ్రెస్ మంత్రి అభ్యర్థి శ్రీమతి సుమిత్రాదేవికి అనుకూలంగా తమ నామినేషన్‌ను ఉప సంహరించుకున్నారు

శ్రీమతి గాంధీ, సి. పి. ఐ. ల వైఖరి: రవీంద్రవర్మ తీవ్ర విమర్శ

అనకాపల్లి, ఫిబ్రవరి 10 : దేశంలో ఒక బ్రహ్మాండమైన మార్పు అనంతరం రాష్ట్రంలో శాసన సభకు తొలిసారిగా ఎన్నికలు జరుగుతున్నాయని, నియంతృత్వ పాలన ఉరికిన శ్రీమతి గాంధి ప్రజలకు ఒక సవాలు విసరగా, ప్రజలు అందుకు తగిన విధంగా జవాబు చెప్పి జనులాకు కేంద్రంలో అధికారం అప్పగించారని కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ రవీంద్ర వర్మ పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచార బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రజాపక్కులను శ్రీమతి గాంధి ఒక్కటొక్కటే హరించి వేశారని, జ్యుడిషియరీలో వ్యవస్థను కూడా పీడించగా పోని జరిపారని ఆయన విమర్శించారు.

నియంతృత్వ పాలన జరిపిన శ్రీమతి గాంధి నేడు ప్రజాస్వామ్యం, స్వేచ్ఛలను వర్ణించడాన్ని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు.

కమ్యూనిస్టు పార్టీ కూడా తన చరిత్రలో ఎప్పుడూ నియంతలను బలపరిచిన మర్చిపోతూ సమర్థిస్తుందని స్పష్టమైనని ఆయన విమర్శించారు.

శ్రీమతి గాంధిని కూడా సి.సి. ఐ. సమర్థించినదని, మొదట తప్పులు చేస్తూ, తరువాత పిరికిపంద చేశామని చెప్పడం వారి అలవాటేనని ఆయన అన్నారు.

పెనాత్మాగాంధిని కూడా నిందించు చేయడంలో వారు తప్పుగా వ్యవహరించి 1942 లో దానిని గుర్తించారని ఆయన చెప్పారు. అదే విధంగా అత్యవసర పరిస్థితిని సమర్థించి, తరువాత పొరపాటేనని ఇప్పుడు అంటున్నారని ఆయన వివరించారు. అటువంటి వారికి పోట్లు అడిగే హక్కు లేదని, శ్రీ చెలపతిరావుకు స్థానికపోటర్లు గుర్తుతువిధి గెలిపించాలని ఆయనని జ్ఞప్తి చేశారు. (స్వ.వి)

జనతాపార్టీ నాయకుడు శ్రీ నానాజీ దేశ్‌ముఖ్ బిసీపం పండర్పురంలోనికి వచ్చినప్పుడు గన్నవరం విమానాశ్రయంలో శ్రీ గొట్టిపాటి మురళీమోహన్ ప్రభృతులు స్వాగతమిచ్చారు.

ఈనాడు

విజయవాడ యూనిట్‌లోని మెషిన్ విభాగంలో పని చేయడానికి ఈ క్రింది సిబ్బంది కావాలి.

ఫోర్మన్ : స్టీరియో రోటరీ ముద్రణకు సంబంధించి కనీసం పది సంవత్సరాల అనుభవం అభ్యర్థులకు ఉండాలి. "ఓల్డ్ ప్లామాగ్ యంత్ర నిర్వహణ పరిజ్ఞానం ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది. మెషిన్ విభాగాన్ని స్వతంత్రంగా నిర్వహించగలిగే సామర్థ్యం అభ్యర్థులకు ఉండడం కూడా అవసరం.

షిఫ్ట్ ఇన్‌చార్జ్ : పై ఉద్యోగానికి ఉండవలసిన అర్హతల్తో బాటు, వార్తా పత్రిక ముద్రణ విభాగంలో కనీసం ఐదేళ్ళ అనుభవం ఉండడం అవసరం.

మెషిన్ హెల్పర్స్ : అభ్యర్థులకు ఏదైనా వార్తా పత్రిక మెషిన్ విభాగంలో కనీసం మూడేళ్ళ అనుభవం ఉండాలి.

ఎలక్ట్రీషియన్లు : ఎన్నికయ్యే అభ్యర్థులు అన్ని అర్హతలూ ఉన్న ఎలక్ట్రీషియన్లు అయి వుండాలి. వార్తా పత్రిక విభాగాలకు సంబంధించి అన్ని విద్యుత్ పరికరాల నిర్వహణలోనూ కనీసం ఐదేళ్ళ అనుభవం ఉండాలి.

పూర్తి వివరాలతో, పాస్ పోర్టు సైజు ఫొటోతో వారం రోజుల్లోగా ఈ క్రింది చిరునామాకు అభ్యర్థులు తమ తమ దరఖాస్తులు పంపుకోవాలి.

మేనేజర్,
ఈనాడు దిన పత్రిక, పటమట,
విజయవాడ.

దక్షిణ మధ్య రైల్వే

వేదాయపాలెం రైల్వే స్టేషన్ (నెల్లూరు సమీపం) వద్ద నెం. 38 ముద్రాసు-హౌరా జనతా ఎక్స్‌ప్రెస్ నిలిచియున్న స్టేషనరి గూడ్సు రైలు నెం. జె. బి. డి. 11ను వెనుకభాగాన్ని గుద్దుకోగా సంభవించిన ప్రమాద విషయంలో శ్రీ పి. ఎం. ఎస్. మూర్తి, అడిషనల్ కమిషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ, వెస్టన్ సర్కిల్, బొంబాయి (మినిస్ట్రీ ఆఫ్ టూరిజం అండ్ సివిల్ ఏవియేషన్, భారత ప్రభుత్వము) వారిచే నెల్లూరు రైల్వేస్టేషన్ వద్ద 1978 ఫిబ్రవరి 13 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుండి చట్టబద్ధమైన విచారణ జరుపబడును.

ఈ ప్రమాదానికి సంబంధించిన విషయాలు మీలో ఏ యే వ్యక్తులకైనను తెలిసివున్నచో, మరియు సమవారం రుజువుగోరువారు నెల్లూరు స్టేషన్ వద్దను 1978 ఫిబ్రవరి 13 వ తేదీన హాజరై తెలుపవచ్చును. లేదా అడిషనల్ కమిషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ (సదర్న్ సర్కిల్), నెం. 7, శేషాద్రి రోడ్, గాంధినగర్, బెంగుళూరు వారికి వ్రాయవచ్చును.

జనరల్ మేనేజర్,
సికింద్రాబాద్.

Pub—492/77—78





కెనరా బ్యాంకు - నోటీసు

ఇందుమూలముగా మా ఖాతాదారులకు మరియు మిగిలిన వారందరికి తెలియజేయునది ఏమనగా మావద్ద నిత్యనిధి డిపాజిట్ (ఎస్.ఎన్.డి.) మరియు బాలల్కోసం డిపాజిట్(బి కెడి) నిబంధనుగా పనిచేయు శ్రీ వి. శ్రీనివాసరావు, పూర్ణానందమేట, విజయవాడ 27—12—77 నుండి మా నిత్యనిధి మరియు బాలల్కోసం డిపాజిట్ నిబంధనుగా పనిచేయుట మానివేశారు. కావున శ్రీ వి. శ్రీనివాసరావు గారితో 27—12—77 నుండి జరిపిన లావాదేవీలకు కెనరాబ్యాంకు వారికి ఎట్టి బాధ్యతయు లేదని తెలియ చేయుచున్నది.

మేనేజరు, కెనరా బ్యాంకు,

బస్సు సెంటరు, విజయవాడ—1.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

స్పెసిఫికేషన్ నెం. 92/77

టెండర్లు అందుకొను గడువు తేదీ పొడిగింపు

స్పెసిఫికేషన్ నెం. 92/77 ప్రకారం 132 కె.వి. పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు సప్లయి చేయుటకు సంబంధించి టెండర్లు అందుకొను గడువు తేదీ మరియు సమయం తి. 28—2—78 నాడు సా. 2గంటల వరకూ పొడిగించబడినది. పైవరు టెండర్లు అదే దినమున సా. 3—30 గం. లకు చెరువ జరుగును.

పోస్ట్ : నం. 30506.
ఎక్స్‌టెన్షన్ — 251.
గ్రామము : 'APTETEC'
నేత అంతస్తు, విద్యుత్ భవన్, హైదరాబాద్—500049.
Lr No. 1482/77-2.

సూపరింటెండింగ్ ఇంజనీరు,
టెక్నికల్ (ప్రాజెక్టులు)

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. B/E/1/78

ఈ దిగువ తెలిపిన పనికి సీల్డు పబ్లిక్ టెండర్లను 4—3—78 సా. 3—00గంటల వరకు ఈక్రింది సంతకపు దారువిచే కోరబడుచున్నవి.

టెండరు నెంబరు	పని వివరణ	సుమారు విలువ	ధరావతు మొత్తం
B/E/1/78	విజయవాడ — నిర్మించ తలపెట్టిన సిబ్బంది గృహములు టైపు—I 64 యూనిట్లు (4 బ్లాకులు)— —ఎలెక్ట్రిఫికేషన్.	రు. 40,000	రు. 1,000

నిర్ణీత టెండరు ఫారములను డివిజనల్ సూపరింటెండెంట్ (ఎలెక్ట్రికల్) దక్షిణ మధ్యరైల్వే, విజయవాడ—520001 వారి ఆఫీసు నుండి పొందవలెను. ఇందునిమిత్తం రూ. 10 లను డివిజనల్ క్యాషియర్ (సే), దక్షిణమధ్య రైల్వే, విజయవాడ వారికి లేదా దక్షిణమధ్య రైల్వేలోని ఏ స్టేషనుమాస్టరుకైనా చెల్లించి (పోస్టుద్వారా కావలసిన వారు రు. 15లను), పొందివారికిమరు ఈక్రిందినంతకపుదారువి ఆఫీసుకు టెండరు ఫారము నిమిత్తము పంపవలెను. టెండరు ఫారముల ఖరీదు తిరిగి యివ్వబడదు. టెండరు ఫారములు మరియొకరికి చెల్లవు.

టెండరు ఫారములు జారీచేయుటకు ఆఖరు తేది : 2—3—78 సా. 5 గం.

టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేది 4—3—78 సా. 3 గం.

టెండర్లు తెరచుతేది, సమయము : 4—3—78 సా. 3—30.

డివిజనల్ సూపరింటెండెంట్ [ఎలెక్ట్రికల్]
(విజయవాడ)

Pub-485/77-78

దక్షిణ మధ్య రైల్వేకు ప్రత్యేక సర్వీసు కమీషన్: దండావతే ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10: రాష్ట్రంనాలో లోపిడి, రైల్వేఉద్యోగుల పిల్లలకు రైల్వే ఉద్యోగాల్లో ప్రాధాన్యత యిచ్చు విషయాన్ని కేంద్ర ప్రభుత్వం సానుభూతితో పరిశీలిస్తున్నదని, రైల్వేమంత్రి శ్రీ మధుదండావతే నిన్న చెప్పారు. దక్షిణ మధ్య రైల్వే సర్వీస్‌కమిషన్ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక సర్వీసుకమిషన్ కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ శ్రీ టి.ఎం. థామస్ అధ్యక్షత వహించారు.

ప్రత్యేక రైల్వే సర్వీస్‌కమిషన్ కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రజల కోర్కెను అన్ని ప్రభుత్వం అనుమతించిందని శ్రీ దండావతే తమ ప్రసంగం కొనసాగిస్తూ చెప్పారు. రాష్ట్రంలో మెరుగుపడిన ప్రాంతాలలోని ఉద్యోగులకు ఈ సర్వీస్‌కమిషన్ వల్ల ప్రయోజనం కలుగగలదని ఆయన చెప్పారు.

తాము ప్రతిపక్షంలో వున్నప్పుడు కమిటీలోనే సంతోషాలే డివిజన్‌దక్షిణమధ్యరైల్వే మండలంలో చేర్చాలని వాదించామని, తాను మంత్రి అయ్యాక, ఆ కార్యక్రమం ఆచరణలోపెట్టామని శ్రీ దండావతే వివరించారు.

దక్షిణమధ్య రైల్వే ప్రాంతంలోఉద్యోగులను ఎంపికచేయడానికి ముఖ్యంగా సికింద్రాబాద్ రైల్వే సర్వీసు కమిషన్ పనిచేస్తుందని, శ్రీ కందాళ సుబ్రహ్మణ్యం లింక్ పంటి విద్యార్హత, సామర్థ్యం గల అభ్యర్థులు మాత్రమే ఈ కమిషన్ నిజ, మైన సర్వీసు వారికి ఇలోకిక సేవ చేయగలరని శ్రీ దండావతి ఆశాభావం వెలిబుచ్చారు.

రైల్వే సర్వీస్‌కమిషన్ పరీక్షలో పాల్గొనిన పరీక్ష మార్కులను 50 నుండి 100 కు పెంచవలసిందిగా తాము సూచించామని ఇందుమూల్ల రైల్వే సిబ్బంది పిల్లలకు ప్రయోజనం పొందగలరని శ్రీ దండావతేఅన్నారు.

రైల్వే సర్వీస్ కమిషన్ వారు ఉద్యోగాలకు అభ్యర్థులనుండి దరఖాస్తులు స్వీకరించడానికి, అభ్యర్థులను ఎంపిక చేయడానికి మధ్య ఎక్కువ వ్యవధి లేకుండా చూడాలని శ్రీ దండావతే కోరారు.

డక్షిణమధ్య రైల్వే మండలం జనరల్ మేనేజర్ శ్రీ థామస్ అధ్యక్షోపన్యాసం ఇస్తూ, ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టడంలో మండలం సాధించిన ప్రగతిని వివరించారు. రైల్వే సర్వీస్‌కమిషన్ ద్వారా ఏటా 1500 మందిని ఉద్యోగాలకు ఎంపిక చెయుడంజరుగుతుందని ఆయన అన్నారు.

రైల్వేబోర్డు అధ్యక్షుడు శ్రీ కె.ఎన్. రాజన్ పంపిన సందేశాన్ని, హైదరాబాద్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. ఎస్. మహింత్ చదివారు.

సికింద్రాబాద్ రైల్వే సర్వీస్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ కందాళ సుబ్రహ్మణ్యం లింక్ పండర సమర్పణ చేశారు.

ఎగుమతిదార్ల కృషికి మోహన్ ధారియా ప్రశంస

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలు "స్వీయరక్షణవాద దోరణులు అవలంబించినప్పటికీ, ఎగుమతులకు సంబంధించి సర్వతోముఖాభివృద్ధిని సాధించడానికి ఎగుమతిదారులు చేసిన కృషిని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మోహన్‌ధారియా నేడు ప్రశంసించారు.

ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతి అభివృద్ధి మండలి 22వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభిస్తూ, వర్తమాన ఆర్థిక సంవత్సరంలోని తొలి ఎనిమిది మాసాలలోను (1979 ఏప్రిల్‌నుంచి నవంబర్ వరకు) భారత్ మొత్తం మీద 3472.41 కోట్ల రూపాయల విలువగల ఎగుమతులు చేయడం ప్రోత్సాహకరంగా వున్నదని, యిది కడచిన సంవత్సరం యిదే కాలంలో జరిగిన ఎగుమతుల కన్నా 9.3 శాతం ఎక్కువని ఆయన వివరించారు.

యరక్షణవాద దోరణులు అభివృద్ధి చెందిన దేశాలలో బలపడుతున్నాయని ఈ దేశాలతో వర్తకాన్ని పెంచుకోవలసిన వర్తమాన దేశాలు ఈ దోరణులు కనిపించని పనిచేస్తున్నాయని మండలి అధ్యక్షుడు చెప్పారని శ్రీ ధారియా అన్నారు.

కడచిన అయిదు సంవత్సరాలలోఎగుమతులకు సంబంధించిన వివరాలు పరిశీలించగా, ఎగుమతయ్యే మొత్తం ఇంజనీరింగ్ వస్తువులలో యంత్రాలపాలు పెంచుకోవడం తగ్గినట్లు కనిపించిందని శ్రీ ధారియా తెలిపారు.

ప్రపంచంలో ఎగుమతుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని చూచినట్లయితే ఎగుమతుల రంగంలో భారత్ సాధించినది ఎక్కువకుండా చెప్పుకోవడానికేనని ఆయన అన్నారు.

సినాయ్‌పట్ల ఇజ్రేల్ వైఖరి అమెరికా తీవ్ర ప్రాతికూల్యం

న్యూయార్క్, ఫిబ్రవరి 10: పశ్చిమాసియాలో శాంతిసాధనకు ఈజిప్టు, ఇజ్రేల్ మధ్య ప్రారంభమై మధ్యలో నిలిచిపోయిన చర్చలు తిరిగి ప్రారంభమయ్యేట్లు చెయ్యడం గురించి అమెరికాఅధ్యక్షుడు జిమ్మీకార్టర్ అమెరికన్ కాంగ్రెస్ వాయకులతోను విస్తృతంగా చర్చలు జరిపిన అనంతరం ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ సాదత్ నిన్న అమెరికా నుంచి స్వదేశానికి బయలుదేరారు. ఆయన విమానం ఎక్కడానికి సిద్ధమవుతూ అవుతూ ఉండగానే, అమెరికన్ వాయకులతోచర్చలకు ఇజ్రేల్ విదేశాంగమంత్రి శ్రీ మోషేదయాన్ అమెరికా వచ్చారు.

శ్రీ కార్టర్‌తో శ్రీ సాదత్ చర్చల వివరాలు చెప్పడించబడలేదు. అయితే శ్రీ సాదత్ వాషింగ్టన్ యాత్ర రెండుఫలితాలు కలుగజేసింది.

ఆక్రమిత అరబ్ ప్రాంతాలలో ఇజ్రేల్ స్థావరాల పొడిగింపు పట్ల అమెరికాప్రభుత్వం తన వ్యతిరేకతను గట్టిగా పునరుద్ఘాటించడం ఈ ఫలితాల్లో ఒకటి.

పశ్చిమాసియా సంప్రతింపులలో ప్రతిష్టంభనను అంతమొందించాలని శ్రీ సాదత్ చేసిన విజ్ఞప్తులను అంగీకరించి, కెయిరో, టెహరాన్ మధ్య షటిల్‌పద్ధతి తిరిగి ప్రారంభమవుతుందని శ్రీ కార్టర్ ప్రకటించడం రెండవ ఫలితం.

అమెరికా విదేశాంగ శాఖలో సమీప ప్రాచ్య వ్యవహారాల శాఖ మాజీ సేవకమంత్రి శ్రీ అల్‌ఫ్రెడ్ ఆథర్‌టన్ శాంతిసాధనకు సూత్రాల ప్రకటన తయారీకి గల అవకాశాల అధ్యయనానికి మరో రెండువారాల్లో ప్రయత్నాలు ప్రారంభిస్తారు. శ్రీ సాదత్ యాత్రపై శ్రీ డయాన్‌కు వివరించడంతో జరుగుతుందని ప్రారంభిస్తారు.

ఇజ్రేల్‌ను అమెరికా ప్రభుత్వం, కాంగ్రెస్ గట్టిగా బలపరుస్తున్నప్పటికీ, ప్రస్తుతం పుష్కలస్థావరాలను, ముఖ్యంగా సినాయ్‌ప్రాంతంలోని వాటిని శాంతిచర్చలు జరుగుతూన్న సమయంలో విస్తరించాలన్న ఇజ్రేల్ విధానం అమెరికాలో తీవ్ర విమర్శకు గురిఅయింది.

స్థావరాల విషయంలో ఇజ్రేల్ విధానం పట్ల తన వ్యతిరేకతను కార్టర్ ప్రభుత్వం పునరుద్ఘాటించడం శ్రీ సాదత్‌కు చూపబడిన మర్యాదగా భావించబడుతున్నది. అంతేగాక, శ్రీ డయాన్ రాకతో కలసి వచ్చినట్లుగా ఇజ్రేల్‌కు చురక అంటించడంగా కూడా యిది పరిగణించబడుతున్నది.

—oo—

సంజయ్‌సభకు విద్యార్థులసమీకరణ: డి.ఇ.ఒ. సర్క్యులర్స్ స్వాధీనానికి విమద్‌లాల్ ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 10: సంజయ్ గాంధి కొత్తగూడెం రాక సందర్భంగా 1976 నం. డిసెంబరు 25వ తేదీ సభకు విద్యార్థులనుబలవంతపు చేయ, రాదాలని విద్యాశాఖ స్కూళ్లకు అధికారులను ఆదేశించినట్లు సమాచారం లభించిన సాక్ష్యం చెప్పిన కొత్తగూడెం ప్రభుత్వ హైస్కూలు (రావు వరం) ఉపాధ్యాయుడు శ్రీ వి. కృష్ణమూర్తి నిన్న విమద్‌లాల్ కమిషన్‌కు తెలుపుతూ, ఇంటికు సంబంధించి విద్యాశాఖాధికారి జారీ చేసిన సర్క్యులర్ రాసినట్లు తెలిపాడు.

ఈ కాపీని సాక్ష్యధారంగా స్వీకరించడం పిలుచేసిన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు న్యాయవాది శ్రీ జగద్భాధరరావు తెలిపిన అభ్యంతరాన్ని అంగీకరిస్తూనే, ఈ కాపీని ఒరిజినల్ డాక్యుమెంట్లను కొత్తగూడెం విద్యా విద్యాశాఖాధికారి కార్యాలయం నుంచి, రావువరం హైస్కూలు నుంచి స్వాధీనం చేసుకోవలసిందిగా ఇన్‌స్పెక్టోరేట్ అధికారులకు విమద్‌లాల్ ఆదేశించారు.

అంతకుపూర్వం మహబూబాబాదు తరపున కొత్తగూడెం పట్టణ యువజన కాంగ్రెసుకు సంజయ్ పర్యటన కాలంలో అధ్యక్షులుగా వున్న శ్రీ కాశిరెడ్డిని ముఖ్యమంత్రిన్యాయవాది శ్రీ జగద్భాధరావు, సింగరేణి కార్మిక్ తరపు న్యాయవాది శ్రీ సత్యనారాయణ క్రాస్ పరీక్ష చేశారు.

మహబూబాబాదు తరపు న్యాయవాది శ్రీ శివరామశాస్త్రి ఎగ్జామినేషన్‌లో 1977 నం. డిసెంబరు ఒకటవ తేదీన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఆయన చాంబర్స్‌లో విశ్రాంతి చేయ సమావేశంలో పాల్గొన్నానని (శ్రీ కాశిరెడ్డి చెప్పారు. (ఈ సమావేశంలో శ్రీ కాశిరెడ్డి పాల్గొనలేదని ముఖ్యమంత్రి తన సాక్ష్యంలో చెప్పారు) ఈ సమావేశంలో యువజన కాంగ్రెసు విభాగ అధ్యక్షులు జిల్లా యువజనకాంగ్రెస్ అధ్యక్షులు, కొత్త నూడాం పట్టణకార్యదర్శి శ్రీ సైదులు, శ్రీ రామస్వామి కార్మికులు అధికారులు పాల్గొన్నారని శ్రీ కాశిరెడ్డి చెప్పారు.

జిల్లా అధికారులు శ్రీ సంజయ్ పర్యటనతో పూర్తి సంబంధం ఉన్నదని యువజన కాంగ్రెస్ ప్రతినిధుల సభకు పిలిచి సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ హోదాలో శ్రీ సైదులు జారీ చేశారని అంటూ ఆ పేపర్లను ఆయన కమిషన్‌కు అందజేశారు.

శ్రీ జగద్భాధరావు క్రాస్ పరీక్షకు ఆయన కాంగ్రెస్ ముద్రించలేదని, ఖర్చుకు డబ్బు పార్టీ ట్రస్ట్యీ ఏదీ వేజ్‌స్ట్రేట్ ఎస్.డి.ఓ. జారీ చేశారని అంటూ ఆ పేపర్లను ఆయన కమిషన్‌కు అందజేశారు.

శ్రీ జగద్భాధరావు క్రాస్ పరీక్షకు ఆయన కాంగ్రెస్ ముద్రించలేదని, ఖర్చుకు డబ్బు పార్టీ ట్రస్ట్యీ ఏదీ వేజ్‌స్ట్రేట్ ఎస్.డి.ఓ. జారీ చేశారని అనడం నిజంకాదని శ్రీ కాశిరెడ్డి అన్నారు.

మహబూబాదారులో ఒకరైన శ్రీ చిమూరి కాశయ్య, ప్రేరణతో తాను ఈ ఆరోపణలు చేయలేదని, శ్రీ కాశయ్య ఎన్నికల ఫలితాలు ప్రకటించక ముందే జనతాలో చేరాలని తాను 1977 మే వరకు కాంగ్రెస్‌సభ్యుడనని శ్రీ కాశిరెడ్డి అన్నారు.

1976 డిసెంబరు ఒకటవ తేదీ సమావేశం గురించి తన అఫిడవిట్‌లో పేర్కొనక పోవడానికి ఆ విషయం ముఖ్యమంత్రి సాక్ష్యములోగాని ప్రస్తావనకు రాకపోవడమే కారణమని ఆయన అన్నారు.

కొత్తగూడెంలో తాను న్యాయవాద వృత్తిలో ఉన్నానని శ్రీ కాశిరెడ్డి చెప్పినవుడు ఆ తేదీన (డిసెంబరు 1, 1976) ఆయన అక్కడకోర్టుకు హాజరైనారేమో నిర్ధారించుకొనవలసిందని శ్రీ విమద్‌లాల్ అడ్వకేట్ జనరల్‌ను సూచించారు.

కార్మికుల తరపు న్యాయవాది శ్రీ సత్యనారాయణ క్రాస్‌పరీక్షలో ఆయన కొన్ని అవసరమైన ప్రశ్నలు ప్రశ్నిస్తున్నారని భావించిన శ్రీ విమద్‌లాల్ సంజయ్‌కు ఇచ్చిన విందులో పద్దించిన రట్‌లెట్‌లో ఏమేమి ఉన్నాయని అడగరని ఆశిస్తాను. అని వక్రోక్తిగా అన్నారు.

సంజయ్ డిసెంబరు పర్యటనకు రంగం సిద్ధంచేసేందుకు సుదీర్ఘంగా జరిగిన యూత్ కాన్ఫరెన్సు సందర్భంగా పడితేల మండికి సింగరేణి కార్మిక్ భోజన సమావేశాలు మరియు ఆలోచనలు శ్రీ కాశిరెడ్డి క్రాస్ పరీక్షలో వివరించబడ్డాయి.

డిసెంబరులో జరిగిన సభలు సందర్భంగా భోజన సమావేశాలు 5 లక్షలు గాక, రు 32 వేలు మాత్రమే కార్మికులకు ఖర్చయినవని, బిల్లులు అన్నవి, అందరికన్న సమీపాన ఆయనకు మాత్రమే అయినవని శ్రీ కాశిరెడ్డి తీసిన రసీదులు వివరించారు. అలాగే ఏది లక్షలు బిల్లులు గాక పదిహేను బిల్లులు మాత్రమే అన్నవి అన్నారని సూచనలు కూడాలభించిన తిరస్కరించారు.

స్వగృహ ద్వారాలకు అంటకుండడానికి (మిగతా 5 వ కాలంలో)

మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడ్‌సప్ విరేపనముతో చికిత్సను పొందండి —శస్త్రచికిత్స అవసరములేదు!

ఎమర్జెన్సీ విధించడం తప్పు: జయప్రకాశ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10: ఎమర్జెన్సీ విధించడం తప్పు అని జయప్రకాశ్ నారాయణ్ అన్నారు. ఎమర్జెన్సీ విధించడం తప్పు అని ఆయన అన్నారు. ఎమర్జెన్సీ విధించడం తప్పు అని ఆయన అన్నారు.

విమద్‌లాల్ దర్యాప్తు మార్చికి వాయిదా

హైదరాబాదు, ఫిబ్రవరి 10: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, ఇతర మంత్రులపై వచ్చిన ఆరోపణలను దర్యాప్తుకు ఈ నెల మొదట తేదీనుంచి హైదరాబాదులో విచారణ జరుపుతున్న జస్టిస్ విమద్‌లాల్ కమిషన్ శుక్రవారంలో అక్కడి సమావేశాలు ముగించవచ్చు.

వచ్చేవారం రెండవ తేదీనుంచి బొంబాయిలో తిరిగి విచారణ ప్రారంభించాలని భావిస్తున్నామని, సింగరేణి కాలరీస్ న్యాయవాది అభిప్రాయం విన్న పిదప సర్వాత రేపు శుక్రవారం విప్పడంగా ప్రకటించగలమని శ్రీ విమద్‌లాల్ నేడు విచారణ ప్రారంభించేముందు చెప్పారు.

(8 వ కాలం తరువాయి)

మామిడి ఆకులు తెప్పించుకు కంటెనీ పదిలాలీలు పంపించడానికి వాగ్దానాలాడుతూ, ఆ లాలీలు పిజ్జర్లు సెంటర్లు చెప్పగలరా? అని శ్రీ సత్యనారాయణ ప్రశ్నించినపుడు శ్రీ విమద్‌లాల్ జోక్యం చేసుకుని, మీరు ఇప్పుడు స్వంత కారులో వచ్చారా, వేరే కారయితే నెంబరు చెప్పగలరా? అని ఆయనను అడిగారు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తిమండలి తరపు న్యాయవాది శ్రీ కుళంచరెడ్డి క్రాస్‌పరీక్షలు, కొత్తగూడెం—యానాం బలదారిలో కాలరీస్, విద్యుచ్ఛక్తిమండలి ఖర్చులో స్వాగత ద్వారాలు నిర్మించాలని శ్రీ ఎన్. సంజయ్య అఫిడవిట్ గురించి శ్రీ కాశిరెడ్డిని ప్రశ్నించారు. తాను వ్యక్తిగతంగా ఆ మార్గంలో పయనించ లేదని తరువాత పరిపాలనలవరకు విద్యుచ్ఛక్తిమండలి స్వాగత ద్వారాలు నిర్మించలేదని శ్రీ కాశిరెడ్డి చెప్పారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radha krishna, Vijayawada.
Phones: 75667 & 75226.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనుల (రహదారులు మరియు భవనములు) శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) వారి కార్యాలయము, వరంగల్ సర్కిల్, హనుమకొండ.

టెండరు నోటీసు నెం. 45/77-78 తేది 2-2-1977

ఈ దిగువ పనులు చేయుటకు రిజిస్టర్డ్ పొందిన కాంట్రాక్టర్లు మరియు పేరుపొందిన సంస్థలనుండి సీలు చేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి వరంగల్ సర్కిల్ : హనుమకొండ. వారి కార్యాలయములో ఈ దిగువ తెలిపిన తేదీలలోపు మ. 3—30 గంటల వరకు అందుకొనబడునట్లు కోరబడుచున్నవి. పైవరు టెండర్లు అదే దినమున భారత కాలమానం ప్రకారం సా. 4 గంటలకు తెరువబడును. టెండరుదార్లు అధీకృత ప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడెదరు.

క్రమ సంఖ్య	పనిపేరు	కాంట్రాక్టు వ్యవధి	ధరావత్తు సొమ్ము మొత్తం: డి.డి. లేదా చలాన ద్వారా 1½% శాతం లోబడి డిపాజిట్	ధరావత్తు సొమ్ము మొత్తం: అగ్రిమెంటు బదులు పూర్తి అగు సమయంలో డి.డి. ద్వారా 1% లోబడి డిపాజిట్	టెండరు షెడ్యూళ్ళు ఖరీదు ఆండ్ ధరావతు సొమ్ము ఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేరు మీద చెల్లించవలసి వచ్చు	పని పూర్తికి కాల పరిమితి	అమ్మకపు పన్నులతోసహా టెండరు ఒకటికి టెండరు డాక్యుమెంటు ఖరీదు	టెండరు షెడ్యూళ్ళు జారీకై దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేదీ (టెండరు షెడ్యూళ్ళు పంపు తేదీ)	టెండరు డాక్యుమెంట్లు అమ్మబడు తేదీ	టెండరు అందుకొను & తెరువ బడుతేది	టెండర్లు పెట్టుటకు ఆర్హులైన కాంట్రాక్టర్ల తరగతి
1	2	3	4	5	6	7	8	9	10	11	12
1.	వరంగల్ జిల్లా వరంగల్ హనుమకొండ—జమ్మికుంట్లకు కి.మీ 59/0 నుండి 65/0 వరకు ప్రత్యేకమరమ్మతులు చేయుట, (2 వ పిలుపు)	ఎల్.ఎన్	రు. 3,300	రు. 2 200	ఇ. ఇ. ఆర్ అండ్ బి డివిజన్, వరంగల్	12 నెలలు	రు. 52—50	4.3.78	9.3.78 నుండి 10.3.78	15.3.78	III వ తరగతి అండ్ అపైన
2.	జమ్మికుంట్ల నందు దమ్మాపేట — పెద్దంపల్లి రోడ్డు కి.మీ 9/3 నుండి 17/0 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట. (1 వ పిలుపు)	ఎల్.ఎన్	8,500	5,700	ఇ. ఇ. ఆర్ అండ్ బి స్పెషల్ డివిజన్ జమ్మం.	డిటో	—డిటో—	—డిటో—	—డిటో—	—డిటో—	II వ తరగతి అండ్ అపైన

1. టెండరు షెడ్యూళ్ళకై పంపు దరఖాస్తులకు పై పనికి టెండరు పెట్టు అర్హత గల్గివున్నట్లు రెజిస్టరు చేయబడిన సర్టిఫికేట్ తప్పక జతపర్చి పంపవలెను.
2. టెండరు డాక్యుమెంట్లు ఖరీదును పనిచేయరుగా 6 వ కాలంలో తెల్పిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ : ఆర్ అండ్ బి డివిజన్, వారి పేర్న పనిని ప్రభుత్వ ఖజానాలో లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు మరియు దాని బ్రాంచీలయందు ఈ దిగువ తెలిపిన హెడ్ ఆఫ్ అకౌంట్ క్రింద జమ కట్టి అట్టి పొందిన చలాను/డిమాండ్ డ్రాఫ్టును టెండరు షెడ్యూళ్ళకై పంపుకొను దరఖాస్తులకు తప్పక జతపర్చవలెను. ఎట్టి పరిస్థితులలోను టెండరు డాక్యుమెంట్లు ఖరీదు వాపసు చేయబడదు.

"882 Cash remittances and adjustments between officers rendering accounts the same Accountant General, P. W. Remittances III other remittances (b) item adjustable by P. W. Amount towards Cost of Tender Documents"

3. పైనమలు మరియు స్పెసిఫికేషన్లతో పాటు టెండరు డాక్యుమెంట్లను పైన తెల్పిన విధముగా ఈ క్రింద సంతకందారుని కార్యాలయమునుండి ఏ పని నిమిత్తమైనా పొందవచ్చును. పోస్టు ద్వారా ఇవి పంపబడవు.
4. ధరావత్తు సొమ్మును 6 వ కాలంలో చూపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి డివిజన్ వారి పేర్న ఈ దిగువ తెలిపిన హెడ్ ఆఫ్ అకౌంట్ క్రింద జమకట్టవలెను. చెక్కులు అంగీకరించబడవు.

"K. Deposit and advances (b) deposits not bearing interest 843 civil deposit security deposit amount towards E. M. D."

5. ఏ కారణమునుబట్టి తెలుపకుండగనే ఏదైనా లేక అన్ని టెండర్లను తిరస్కరించుటకు అధికారమున్నది. టెండర్లు అంగీకరించుటకు అధికారికి గలదు.

(సం) పి. వెంకన్న,
సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి,
వరంగల్ సర్కిల్ : హనుమకొండ.

పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంక్

బహుమతి ప్రోత్సాహక పథకం,

కొత్త ఢిల్లీలో 31 జనవరి, 1978 నాడు జరిగిన

ఎనిమిదవ డ్రా ఫలితములు

	అఖిలభారత సంకేతసంఖ్య	పో. ఆ. సేవింగ్స్ బాంక్ ఖాతా సంఖ్య	పోస్టాఫీసు/ హెడ్‌పోస్టాఫీసు
మొదటి బహుమతి (రు. 1,00,000)	4676200	580179	ఢిల్లీ (ఉ. ప్ర)
రెండవ బహుమతి (రు. 50,000 వంతున ఐదు బహుమతులు)	1812940	4200262	లూధియాన (పంజాబ్)
	4112881	2070328	ఆర్.ఎన్. పురం (తమిళనాడు)
	5169755	539906	మధురై (ఉ. ప్ర)
	1760944	42045	షిల్లాంగ్ (మేఘాలయ)
	2796724	1375355	పాడి గడ్వాల్ (ఉ. ప్ర.)
మూడవ బహుమతి (రు. 20,000 వంతున పది బహుమతులు)	4501745	551291	బీహార్ షరీఫ్ (బీహార్)
	1574634	31691	నల్గొండ (ఆం. ప్ర.)
	3553845	585700	పాట్నా జి పి ఒ. (బీహార్)
	3530305	261082	పాట్నా జి పి ఒ. (బీహార్)
	4932914	326236	పర్భ (మహారాష్ట్ర)
	4964616	330375	బుటాడ్ (గుజరాత్)
	4018526	93723	జోర్‌హాట్ (అస్సాం)
	5400114	1082061	రాయ్‌పూర్ (ఉ. ప్ర.)
	4679003	506531	ఆల్మోడా (ఉ. ప్ర.)
	3874240	522934	మీరట్ (ఉ. ప్ర)

నాలుగవ బహుమతి (ఒక్కొక్కటి రు. 5,000 వంతున 100 బహుమతులు)
బహుమతి లభించిన ఖాతాల అఖిలభారత, సంకేత సంఖ్యలు, పూర్తి పేర్లు.

3478250	పిల్లంధ్రి	4891197	బస్తి	6070122	బిజనూర్	2658944	జబల్‌పూర్
4576187	వారణాసి	1658050	పూటి	2431040	ఆనూరాం	1110829	పీహార్
3749164	ఈటా	3590745	ధన్‌బాద్	4719905	మధుబని	3432968	కలకత్తా జి.పి.ఒ.
3333834	బర్వాన్	3472526	కతార	4499449	బీహార్‌షరీఫ్	5229596	న్యూఢిల్లీ
1336114	టాంక్	5872164	అలీఘడ్	4441427	సుల్తాన్‌పూర్	3510940	పనిపత్
4630940	గోండియా	4391207	ఢిల్లీ జి.పి.ఒ.	1196861	నలోదర్	1961774	మర్వాన్
2055877	తూరా	5893052	సతార	5689289	లమ్రాలి	4611779	ముజఫర్‌నగర్
2543450	పత్రనంతిట్ట	1552436	కర్నూల్	4051164	భాంధ్వ	4194449	జగత్‌పి. పూనా
3485243	ఇరింజాలకుడ	4279877	బరంపూర్	1917605	లూధియానా	3958228	కల్యాణ్‌పట్
1395217	నూరత	6096636	ఉస్మానాబాద్	4476962	న్యూఢిల్లీ	3377822	లూడికి
4499929	బీహార్‌షరీఫ్	5733257	అకోలా	1272009	జామ్‌నగర్	5851669	బర్ధవాన్
1736119	విశాఖపట్టణం	3598316	ఔరంగాబాద్	1844215	జబల్‌పూర్	2474972	బిల్లిమోర
3717606	మెయిన్‌పురి	3450209	జాగ్రాన్	3468248	పతార	5847124	ఐంపెపూనా
3346617	జస్వాన్	5982944	పాల్కి	3808656	బరంపురం	6015720	పిలిబీత్
1973448	నవాబ్‌గంజ్	1271476	జామ్‌నగర్	5641047	చిత్తోర్‌ఘడ్	1238100	రాంపుర్
3075280	ఫిరోజాబాద్	4199760	పోలీపూర్	2134120	బలార్‌షూరీ	5510974	జలగాం
1175202	విజయవాడ	4171741	గుర్‌దాస్‌పూర్	5400604	రాయ్‌పుర్	5658928	అమ్రోహ
3928520	కట్ని	5280272	అహమ్మదాబాద్	6090940	ఈటా	5762646	హీరాపూరి
3108720	పాగల్‌కాంటి	2536547	దుమ్కా	4048279	భాంధ్వ	1789824

"తమ పొరపాట్లకు బాధ్యతను అధికారులపై నెట్టేవారికి రాజకీయాల్లో స్థానంలేదు"

బ్రహ్మానందరెడ్డి, ఇందిరాగాంధీలపై చంద్రశేఖర్ నిశిత విమర్శ

బార్‌పేట, అస్సాం, ఫిబ్రవరి 10: జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ నిన్న అస్సాంలో జరిగిన పెక్కు సభలలో ప్రసంగించినప్పుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీమతి ఇందిరాగాంధీ వాయుకత్వాన పున్న రెండు కాంగ్రెస్ పార్టీలను నిశితంగా విమర్శించారు.

అధికారంలో వుండంగా తమ పొరబాట్లను తాము బాధ్యతవహించకుండా అధికారులపై నేరం మోపడానికి ప్రయత్నించిన వారికి రాజకీయాలలో కొనసాగేందుకు హక్కు లేదని ఆయన అన్నారు.

శ్రీ సిద్ధార్థశంకర్‌రే తనకు తుమ్పునలపాయిచ్చినందువల్ల ఇను ఎమర్జెన్సీని విధించవలసివచ్చిందంటూ శ్రీమతి గాంధి పదే పదే పదినెలల తరువాత ప్రజలకు చెప్పడం చాలా వింతగా పున్నదని ఆయన పేర్కొన్నారు.

ఆమె ఎంతటి అపాయకురాలు? ఆమె నిమయినా నిన్నటిల్లా? ఆమె ఎన్నడయినా ఇతరులపంపిను పాటించారా? అని ఆయన పలికుల పార్టీవ్యాపారం మధ్య అడిగారు.

శ్రీ చంద్రశేఖర్ నిన్న ఎనిమిది గ్రామాలలో ప్రసంగాలు చేశారు. ప్రతిచోటా యువజనులు విశేషంగా ఈ సభలకు హాజరయ్యారు.

తనకు ఎమర్జెన్సీలో ఎలాంటి సంబంధమూ లేదని అస్సాంముఖ్యమంత్రి శ్రీ అతీంద్రప్రసాద్, కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ డి. కె. బరువా అనడం కూడా విచిత్రంగానే వున్నదని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు.

శ్రీమతి గాంధి శ్రీ ఆర్. కె. ధవన్‌ను తీర్థయాత్రకు తీసుకపోవడం మినహా తీమకు ప్రధానమంత్రి పదవిలో కొనసాగేందుకు ఎలాంటి అర్హతలు లేవని ఆయన అన్నారు. అదే విధంగా వారు పరిపాలించడంలో ఎందుకు వ్యవహరించారు? అవాజీ రాజీనామా చేయలేకపోయారా? ఏదవుల్లో వుండిపోండని ఎవరు వారిని బలవంతం చేశారు? అని ఆయన ప్రశ్నించారు.

శ్రీమతి ఇందిరాగాంధి విన్నపించారు. ప్రధానిగా వున్న 11 సంవత్సరాల కాలంలో ఆమె ప్రజాస్వామ్యాన్ని రూపాన్ని అంతమొందించినంత ఎదిగారు. వ్యక్తిగతవిజయాలు త్యాగాన్ని కోల్పోయారు. 19 మాసాల ఎమర్జెన్సీలో ప్రతిపక్షాలను తుడిచిపెట్టి పట్టు ఆమె కేవలం ప్రకాశం పంతులు హయాంలోనే భావించారు. ఎన్నికలు పెడితే తమకు విజయం తథ్యమని నమ్మి, 1977 లో సార్వత్రిక ఎన్నికలను ప్రకటించారు అని ఆయన పార్టీవ్యాపారాల మధ్య పేర్కొన్నారు.

జనతాపార్టీ సాధించిన విజయాలను ఆయన ఉటంకిస్తూ, ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగిందని అన్నారు. అయితేలక్ష్యిక వ్యవస్థ నిరుద్యోగం, గృహవసతి మొదలయిన పెక్కు సమస్యలు యింకా పరిష్కారం కావలసి వున్నాయని ఆయన చెప్పారు.

జనతా పార్టీ జాతిని కలసి కట్టుగా నడిపించలేదు: శ్రీ రెడ్డి వివరణ

చెన్నై, ఫిబ్రవరి 10: "ఎన్నుచేయని నాయకుడు లేడు. కాని చేసిన తప్పులు దిద్దుకోవాలి. మేము దిద్దుకోవాలని ప్రయత్నిస్తున్నాము. సమష్టి నాయకత్వం అవసరం. నిరంకుశ వాదం పనికిరాదని చెప్పాను. కాని ఇందిరాగాంధి వినలేదు" అని నిన్నరాత్రి ఇక్కడ కేంద్రసహకార బ్యాంకు ఆవరణలో జరిగిన పెద్ద బహిరంగ సభలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు.

ఆయన ఇలా అన్నారు: "కుమారుని ఏకఛత్రాధిపతిగా చేయడానికి అతని తురలోనపలని ప్రోత్సహించడం శ్రీమతి గాంధి చేసిన పెద్దతప్పు. కాంగ్రెస్‌ను నీర్వలపిన అవసరం ఏమి వచ్చింది?

"జనతాపార్టీకి సిద్ధాంతాలు కార్యక్రమం లేదు. ఇది జాతిని కలిసికట్టుగా నడిపించజాలదు. ధరలు పెరిగిపోతున్నాయి. జీవనప్రమాణం స్తంభించి పోతున్నది.

"ఈ దేశాభివృద్ధికి కాంగ్రెస్ ఒక్కటే కృషి చేయగలదు. కాంగ్రెస్‌లోని తప్పులు కొన్ని మరచిపోతే ఈ సంస్థ ఒక్కటే ప్రజలకు నిర్దిష్టమైన సేవచేసింది. ఇతర రాజకీయ పక్షాలు ఏవి చేయలేకపోయాయి" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొంటూ కాంగ్రెస్‌ను గెలిపించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జిల్లాపరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీ మేవకూరు గోపాలకృష్ణారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ ప్రగడ కొటయ్య ప్రసంగిస్తూ, ఇందిరాగాంధి వల్ల హరిజనులకు, పేదలకు పాస్తవంగా మంచి అనేది జరగలేదని, అంధ్రకేసరి ప్రకాశం పంతులు హయాంలోనే హరిజనోద్ధరణ ప్రారంభమయిందనిమహాత్మా గాంధి అడుగుజాడల్లోనే కాంగ్రెస్ పయనిస్తోందని, ప్రజల ఆశయాలను కష్టాలను తీర్చడంలో జనతాపార్టీ విఫలమయిందని అన్నారు. (స్వ. వి.)

శ్రీమతి గాంధీ వర్గంపై దళితవర్గాల ఆందోళన

ఫిబ్రవరి 15 న నిరసనదినం: శ్రీ రామ్‌ధన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10. షెడ్యూలు కులాలు, బలహీనవర్గాల ఎడ శ్రీమతి గాంధి ఆమె పార్టీ చూపుతున్న అవమానకర ప్రవర్తన, కులతత్వ వైఖరికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 15న నిరసన దినం జరపాలని అఖిల భారత దళితవర్గాల లీగ్ అధ్యక్షులు ఎం. పి. శ్రీ రామ్‌ధన్ ప్రజానీకానికి ముఖ్యంగా దళితవర్గాల వారికి విజ్ఞప్తి చేశారు.

జనవరి 24న జరిగిన వారణాసి సంఘటన మను ఖండిస్తూ ఆందాయి దేశమంతా శాంతియుతంగా ఎదిర్చునలు బహిరంగ సభలు జరపాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

శ్రీ జగజీవన్‌రాం, డా. సంపూర్ణానంద్ విగ్రహాన్ని ఆవిష్కరించినందువల్ల కాంగ్రెసు పార్టీ అతిథి పర్యటన వల్ల విగ్రహం మైలపడిందని చెప్తూ శ్రీమతి గాంధికి చెందిన పత్రికలలో వచ్చిన విద్యార్థి సంస్థ జనవరి 24న ఆ విగ్రహాన్ని గంగాజలంతో కడిగి శుద్ధికార్యక్రమం జరిపింది.

షెడ్యూల్డు కులాలు బలహీన వర్గాల ఎడ శ్రీమతి గాంధి, ఆమె పార్టీ ప్రవర్తనను తీవ్రంగా విమర్శిస్తూ శ్రీ రామ్‌ధన్ — ఆమె 20—25 మాత్రాల కార్యక్రమం బలహీనవర్గాలపార్టీ ఉద్ధరణవధకం అన్నారు. గానీ, ప్రభుత్వం పెట్టిన ఖర్చులో 11 శాతం ప్రయోజనం మాత్రమే 20 శాతం అట్టడుగు వర్గాలకు అందాయని ప్రణాళికా సంఘం ఇటీవల ఒక పరిశీలనలో ఐట్టబయలు చేసింది అన్నారు శ్రీ రామ్‌ధన్.

—:o:—

కాంగ్రెస్‌కు కె. కె. వి. సత్యనారాయణ రాజు రాజీనామా

విశాఖపట్నం, ఫిబ్రవరి 10: విశాఖపట్నం జిల్లా యలమంచిలికి చెందిన శాసనసభ్యుడు శ్రీ కె. కె. వి. సత్యనారాయణ రాజు కాంగ్రెసుపార్టీకి రాజీనామా చేశారు.

ముటా రాజకీయాలు పార్టీలో ప్రవేశించినందున తాము రాజీనామా చేస్తున్నామని రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షునికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

శాసనసభ ఎన్నికలలో పోటీ చేయడానికి శ్రీ రాజుకు కాంగ్రెసు అభ్యర్థిత్వం లభించింది. ఆయన ఎన్నికల్లో పోటీ చేయడం లేదు.

వేదాయపాలెం ప్రమాదంలో మృతులసంఖ్య 9కి పెరుగుదల

నెల్లూరు, ఫిబ్రవరి 10: ఇక్కడకు సమీపంలోని వేదాయపాలెం వద్ద నిన్న మద్రాసు — పాసుంజనినా ఎక్స్‌ప్రెస్, గూడ్సు రీ కొన్న ప్రమాదంలో మృతుల సంఖ్య తొమ్మిదికి పెరిగింది. ఐదుగురి మృతదేహాలు గుర్తింపబడ్డాయి.

ప్రమాదం వార్త తెలియగానే, రైల్వే మంత్రి శ్రీ మధు దండావతే నిన్న ఇక్కడకు వచ్చారు. మృతుల కుటుంబాలకు ఆయన తమ ప్రగాఢ సానుభూతి వెల్లడించారు.

శ్రీ దండావతే రు. 1000 లను మృతుల కుటుంబాలకు, తీవ్రంగా గాయపడ్డవారికి రు. 750, స్వల్పంగా గాయపడ్డవారికి రు. 250 ఎక్స్‌గ్రేషియా సహాయం ప్రకటించారు.

ఈ ప్రమాదంపై, నెల్లూరులోనే పౌర మానవహక్కుల, టూరిజం కమిటీ ఈరోజు 13 నుండి దర్యాప్తు జరగగలదని, ఇది రైల్వేలకు సంబంధంలేని స్వతంత్రమైన దర్యాప్తు అని శ్రీ దండావతే పత్రికల వారికి చెప్పారు.

చనిపోయిన వారి బంధువులకు సహాయంగా రు. 50 వేల సహాయం లభిస్తుందని, దీనిని క్లెయిమ్‌లు విచారించే సంఘం నిర్ణయించగలదని ఆయన స్పష్టం చేశారు.

ఇది విధ్వంసకర్య కాదని చెబుతూ, మీయిన్ లైన్‌లోకి రావలసిందిగా సిగ్నల్ ఇవ్వగా, రైలు లూపులైను మీదకు వచ్చిందని ఆయన అన్నారు.

గాయపడిన వారిలో 11 మందిని, నెల్లూరు ఆస్పత్రిలో చేర్చారు. వారు ప్రాణభయం నుండి తప్పించుకున్నారు.

దక్షిణరైల్వే, దక్షిణమధ్యరైల్వేలకు చెందిన డాక్టర్లు, వైద్య పరికరాలతో ప్రమాద స్థలికి వచ్చారు. స్థానిక డాక్టర్లు, నర్సులు వచ్చి వైద్యసహాయం అందించారు. ఎ. న. సి. సి. వ్యాగెట్లు, వైద్యసిబ్బంది, రక్షణ, సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

ఇంజన్లు, బోగీలను తొలగించడానికి రెండు క్రేన్లు వచ్చాయి.

ప్రమాదంలో మృతులయిన వారిలో ఐదుగురిని గుర్తించడం జరిగిందని దక్షిణ రైల్వే ప్రధాన కార్యాలయంకు వచ్చిన సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

గుర్తించబడిన మృతుల పేర్లు: 1. ఎ. నటరాజన్, రిక్షాడ్రైవరు, నెల్లూరు. 2. శ్రీమతి జయశ్రీ ఎ. ఎస్. ప్రసిడ్ భార్య హవల్‌దార్, ఇ. ఎం. ఇ సర్కిస్టు, 3. ఎల్లారావు (రైలులోపల అండర్ గార్డు), 4. జి. వి. సుబ్బారావుపై లట్ అండర్ గార్డు బిట్రగుంట, 5. గోపాల్ భాస్కరరావుపేట, కాకినాడ.

గాయపడిన వారి పేర్లు:— 1. కళ్యాణం, శ్రీ రామాచార్య కుమారుడు, రంగనాయకపేట నెల్లూరు, 2. మోహరుద్దీన్, రాడర్ ఖాన్ భార్య, గుమాస్తా, దక్షిణరైల్వే పుత్రుడు, 3. కుమారి చంద్ర, ఎం. ఎ. ముఖర్జీ కుమార్తె, ఒరిస్సా, 4. టి. వాసు కూలి, ఒంగోలు, 5. వై. రంగారావు గార్డు, బిట్రగుంట, 6. శ్రీమతిలక్ష్మి, రంగకరంగారు పేట, 7. సేక్‌మీరాసాహెబ్, లండర్ గార్డు, బిట్రగుంట, 8. చిన్నయ్యతిరుపాల్ కుమారుడు, బర్మా. 9. ఎం. ఎ. నరేష్ పెయింట్స్‌మన్, బిట్రగుంట. 10. ఎం. సుబ్రహ్మణ్యం, అక్కిరుమారుడు, కూలి తిరువళ్ళూరు. పరిచయస్థులు కూలి తేలప్ సుకుమార్ పంపిణ్ణారు, కడప.

ప్రధాని నేడే సిడ్నీ పయనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: ఆస్ట్రేలియా, పసిఫిక్ ప్రాంతం దేశాలలో పర్యటించేందుకు ప్రధాని నేతల సమావేశంలో పాల్గొనేందుకు ప్రధాని మొరార్జీ దేశాయి నేడు 11 న రాత్రి న్యూఢిల్లీనుండి సిడ్నీ బయలుదేరి వెళతారు.

కాంగ్రెస్‌కు వేసే ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు: రవీంద్రవర్మ హెచ్చరిక

(స్వకీయ విలేకరి)

ఆకివీడు, ఫిబ్రవరి 10: కాంగ్రెసుకు వేసే ప్రతి ఓటు, ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని కేంద్రపారిశ్రామిక మంత్రి శ్రీ రవీంద్రవర్మ నేడు ఇక్కడ హెచ్చరించారు.

ఉంటి నియోజక వర్గ జనతా అభ్యర్థి శ్రీ ఇందుకూరి అచ్యుతరామరాజు విజయాన్ని కోరుతూ నేడు ఆకివీడు పద్దార్ వాక్‌లో బహిరంగసభ జరిగింది. కేంద్ర పారిశ్రామికమంత్రి శ్రీ రవీంద్రవర్మ ఈ సభకు విచ్చేశారు. గ్రామ సర్పంచ్ శ్రీ నీరమల్లు రామకృష్ణారావు అధ్యక్షతవహించారు.

శ్రీ రవీంద్రవర్మ మాట్లాడుతూ, దేశంలో అరాజకం ప్రబలించినట్లుగా శ్రీమతి గాంధి అత్యవసర పరిస్థితి ప్రకటించి, కోర్టులకు, ప్రజలకు, పత్రికలకు ఉన్న హక్కులను సర్వనాశనం చేసి, దేశాన్ని మరింత క్లిష్టస్థితికి తీసుకొని పోయారని విమర్శించారు. నిరుద్యోగ సమస్య నిర్మూలించలేక పోయారని, అధికారం లేకుండా వుండగా ఎన్నికలు జరిపించినా ప్రమాదం లేదనే ధైర్యంతో శ్రీమతి గాంధి ఎన్నికలు జరిపి చిత్తుగా ఓడిపోయారని, తాను ఆమె కుమారుడు దేశానికి అధికారం లేని భావంలోనే దేశాన్ని సర్వనాశనం చేయడానికి వెనుకాడలేదని, ఇందుకు గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు ఏవిధంగా గుణపాఠం చెప్పినదీ మీకు తెలియనదికాదని, ఆయన అన్నారు. శ్రీ వెంగళరావు చేసిన పేరాలపై దర్యాప్తు చేస్తున్న సంగతి మీఅందరికీ తెలుసు. త్వరలోనే వెంగళరావు పేరుమీదుగా మీముందు నిజజీవితం వస్తుంది. కనుక అటువంటి వారికి చేయూతనిస్తే ప్రజాస్వామ్యానికి దోహదకారుడు. ఉంటి నియోజక వర్గ జనత అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ ఇందుకూరి అచ్యుతరామరాజును పోటీ చేసి, రాష్ట్రంలో జనతాప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రానికి కావలసిన సహాయం అందించి, ఉంటి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడానికి కృషి చేస్తానని శ్రీ వర్మ విజ్ఞప్తి చేశారు.

పప్పులేదనకు శ్రీమతి గాంధి అడుగులకు మడుగులొత్తిన శ్రీ బ్రహ్మానందరెడ్డి, మాజీ అసెంబ్లీ కాంగ్రెస్ అంటూ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, ఈ రెండువర్గాలకు సరైన గుణపాఠం చెప్పగలమన్నఆశాభావాన్ని శ్రీవర్మ వ్యక్తం చేశారు.

వత్సవగోదావరి జిల్లా జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ శీర్ల బ్రహ్మయ్య, శ్రీ జాన వాగేశ్వరరావు, శ్రీ జి. రవీంద్ర, ఆకివీడు సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ వి. ఎ. ఎస్. తిమ్మరాజు శ్రీ జంతులూరి బాపిరాజు మొదలగువారు జనతా అభ్యర్థిని గెలిపించవలసిందిగా కోరుతూ ప్రసంగించారు.

స్థానిక జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ కొల్లి సీతారెడ్డి వందనసమర్పణ చేశారు.

——)0(——

వార్తాపత్రికలకు అదనంగా న్యూస్ ప్రింటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: దేశరాష్ట్రాలలోను, ఒకకేంద్ర పాలిత ప్రాంతంలోను జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, పెరిగిన సర్క్యులేషన్, అవసరాలు తీరుకునేందుకుగాను, వార్తాపత్రికలకు, పత్రికలకు, రేడియో సమాచార శాఖ అదనపు న్యూస్ ప్రింటును కేటాయిస్తుంది.

ప్రస్తుతం నడుస్తున్న రెండునెలలకు ఎంత న్యూస్ ప్రింటు అదనం కావాలో లెక్క గట్టి, దానిపై 20 శాతం అదనంగా న్యూస్ ప్రింటు కోటాను ఇస్తారు.

ఈ అదనపు కేటాయింపుకోరుతూ ఫిబ్రవరి 24 లోగా వార్తా పత్రికలు రిజిస్ట్రారుకు దరఖాస్తు పెట్టుకోవాలి.

విమానాల కొనుగోలు వ్యవహారం: జగజీవన్‌రామ్ వివరణ

మద్రాసు, ఫిబ్రవరి 10: దాడి చేయడానికి ఉపయోగించే విమానాలను పరిపరి చేయడానికి మూడుదేశాలు ముందుకు వచ్చినవని ఆ విమానాల శక్తి సామర్థ్యాలను కనిపెట్టి తీరకుండా కోనేమనని రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ మొన్న "మద్రాసు ప్రెస్‌క్లబ్" సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

భారతప్రతినిధి వర్గం వర్యటించి అవిమానాలను ఎంపికచేసిన ధరపైనా, ధర పెట్టింపు పద్ధతిపైనా కూడా చర్చలు జరుపగలదని నిజానికి ఇంతవరకు విమానాల కొనుగోలుపై నిర్ణయం గైకొనలేదని మంత్రి తెలిపారు. పాతవిమానాల స్థానంలో కొత్తగాటని చేర్చేముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఆయుధసమగ్రి ఉత్పత్తిలో స్వయం సమృద్ధి కావడానికి ఎనదేశం గట్టిగా కృషి చేస్తున్నదని, అలుతే మారు శాతం స్వావలంబన అనేది సాధ్యమవుతుంది శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు.

పదాతిదళాలకు, విమానదళాల అధికారులు చర్చించి తేల్చుకోవలసిందిగా సూచించినట్లు ఆయన తెలిపారు.

ఎదాతిదళం కోసమని విమానదళం ఒక విభాగాన్ని కేటాయించి పుచ్చుదని, అందువల్ల దీనిలో వివాదం రాదని తాను భావిస్తున్నానని మంత్రి అన్నారు.

మన రక్షణ రంగానికి నిపుణులు చాలా మంది కలరని ఆయన తెలిపారు.

పరిపాలనలో పరిస్థితిపై రక్షణ మంత్రిత్వ శాఖకు, విదేశాంగ మంత్రిత్వ శాఖకు మధ్య విభేదాలేమీ లేవన్నారు.

——(0)——

మహారాష్ట్రలో 15 మంది జనతా తిరుగుబాటుదారుల పోటీ

బొంబాయి— ఫిబ్రవరి 10: 15 మంది జనతాపార్టీ తిరుగుబాటుదారులు మహారాష్ట్రలోపార్టీ అధికార పక్షాలకువ్యతిరేకంగా పోటీ చేస్తున్నారు.

ఇవి చెదురు మదురుగా జరుగుతున్నవేనని, పెక్కు మంది తిరుగుబాటుదార్లు పోటీనుంచి విరమించుకొన్నారని రాష్ట్ర సంఘం కార్యదర్శి శ్రీ వసంతరావ్ తెలిపారు.

తక్కిన వారు కూడా ఉపసంహరించుకొని పార్టీ అధికార అభ్యర్థులు విజయానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

జనతాపార్టీ 204 స్థానాలలో స్వయముగా పోటీచేస్తూ, 84 స్థానాలలో ఇతరులకు మద్దతు తెలుపుతున్నదని ఆయన చెప్పారు

జనతాపార్టీ అభ్యర్థులలో 14 మంది ముస్లింలు 12 మంది షెడ్యూల్డు జాతులకు చెందినవారు కాగా— 8 మంది మహిళలు కూడా వున్నారు.

ఆర్. సి. ఇ (భోపాల్‌గడ్) వర్గం వారికి 25 మందికి— లోక్. డి. ఇ. (కొల్హాపూర్ వర్గం) వారికి 9 మందికి పిల్లుబ పార్టీ వారికి 19 మందికి మార్క్సిస్టులకు 12 మందికి— సోషలిస్టు కాంగ్రెసుపార్టీకి చెందినతొమ్మిది మందికి నాగవిదర్భ నవిలికికి చెందిన ఆరుగురికి— ముస్లిం లీగ్ (బుహారి వర్గం వారికి ఇద్దరికి— ఇద్దరు ఇండిపెండెంట్‌లకు జనతా పార్టీ మద్దతు ఇస్తున్నట్లు ఆయన చెప్పారు.

కాళ్ళనాళికపై నివేదిక సుందర్‌కు సమర్పణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: పార్లమెంటరీ సంఘం అధ్యక్షుడు శ్రీ యర్ల దత్తల్ల నేటి మధ్యాహ్నం కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ పి. సి. సుందర్‌కు కలుసుకొని కాళ్ళనాళికపై తమ నివేదికను అందజేశారు.

ఈ నివేదికను పార్లమెంటులో సమర్పించిన తర్వాత అందులోని వివరాలు బహిర్గతం చేస్తారు.

కొత్తరకం టాంకు

మద్రాసు— ఫిబ్రవరి 8: ఆవడిలోని యుద్ధ శకటాల పరిశోధన— అభివృద్ధి సంస్థల కొత్త రకం టాంకును తయారు చేస్తున్నారు. దీని డిజైన్‌పూర్తిగా మన దేశంలోనే రూపొందించారు. ఇటువంటి కు ప్రపంచంలోని ఇతర దేశాల టాంకుల కుదిటుగా ఉంటుంది.

నేడిక్కడ జరిగిన రక్షణ శాఖ సలహా సంఘం సమావేశంలో రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ టాంకు అత్యధికంగా స్వదేశంలో తయారవ్వడానికి ఉపయోగపడుతుంది.

జనతాపార్టీ నుండి గౌతమరావు, గోపాలరావు బహిష్కరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టులకు చెందిన శ్రీ గౌతమరావు, శ్రీ డి. ఆర్. గోపాలరావులను పార్టీ నుండి అనర్హులుగా ప్రకటించినట్లు జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ ఒక ప్రకటన చేశారు.

అసెంబ్లీ ఎన్నికలలో అధికార పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్నకారణంగా వీరిపై ఈ చర్య తీసుకున్నట్టు తెలుపబడింది.

బేరూట్‌లో కాల్పుల విరమణ

బేరూట్, ఫిబ్రవరి 10: ఎనిమిదు లోపలపాటు క్రీస్తుమైన పోరాటం అనంతరం పిరియా తెబనాన్ దళాలు, పేదు కాల్పుల విరమణ కుదురుకొన్నవి.ఐదు మూడువార్లు పోరాటంలో 150 మంది మరణించారని 250 మంది గాయపడ్డారని తెలుస్తున్నది.

సిరియాలో 70 మంది చనిపోయిన 150 మంది గాయపడ్డారని, క్రిస్టియన్ వాలుమలు, కెనాల్ రోడ్ ఆధిపత్యప్రతినిధి ఒకరు అన్నారేగాని, ఇది పాలుచేసి చెప్పిన లెక్కలని విలేకరులవర్గాలవారు అన్నారు.

బేరూట్‌లోని క్రిస్టియన్ రంగంలోని మూడు నివాస ప్రాంతాలలో జరిగిన పోరాటంలో ఎక్కువగా బాధపడ్డది శ్రీ జె. పి. ఎస్. ఇమాన్‌కు చెందిన నేషనల్ లిబరల్ పార్టీలు స్వైనిక లీగ్ పార్టీ (సిరియా) అని పేర్కొనబడింది.

ఈయూర్‌కుమాన్ లోని నివాసప్రాంతంలో జరుగుచున్నవున్న రాత్రి, యుద్ధం ఏర్పడి కంటలూ, విభుర్లు జరిపుచున్న విధిలాలు, నెత్త పేటర్పుచే అట్టి, అక్కడ జరిగిన రక్షణ పోరాటం అర్థం అవుతున్నది. సోమవారి యోలో కొన్ని ఏడ్ స్నైపర్ దాడులు జరిపి 600 స్కిర్మిష్ పురాణ రక్షణ చేపట్టడం జరుగుతూ, సిరియాసైన్యం ఆధీన మాంతాలు, అనేక రాకెట్లు మరియోగించి తతస్థ వర్గం కురిపించగల సాధనాలూ నిరిచుకున్నట్లు వుంటారు.

ఎమర్జెన్సీ నుంచి క్రొత్తదనం

స్వాతంత్ర్యతక్కిగలది

K

నీలిరంగు డిటర్జెంట్ ఉతికే పౌడర్— అమోఘ చర్యతో కాంతివంతం చేసేది

మహాశక్తి గల కొత్త 'కీ' బట్టలను ప్రతి ఉతుకుతో సువింత తెల్లగా, కాంతివంతంగా చేస్తుందని లేబొరేటరీలో చేసిన పరీక్షలు నిరూపించాయి. 'కీ'లో అమోఘ చర్యతో కాంతివంతం చేసే ప్రత్యేకమయిన పదార్థం ఉంది. 'కీ' బట్టల లోపలికి చొచ్చుకుపోయి మురికిని పూర్తిగా వదలిస్తుంది

పోయిగా, పరిమళం చిందించే 'కీ' నమ్మకంతోనయినా బట్టే కరిగి నమ్మదిగా నుదుగు నిస్తుంది— ఉప్పు నీళ్ళలో అయినాసరే— 'కీ' బట్టలకు సురక్షితమైనది. పాలిని ఉతికే చేతులపై కూడా సున్నితంగా ఉంటేది.

మీ యింట్లో ఉతికే అన్ని బట్టలలోనూ దీన్ని వాడండి

50 గ్రా., 200 గ్రా.ల పొట్లాలలో, 500 గ్రా., 1 కే.జి. పోలిప్యాక్‌లలో దొరుకుతుంది.

గోద్రేజ్ ఉత్పాదన

ఉచితం టర్కిష్ టవల్

హాయిని గొల్పే ఆ కొత్తదనం— వాడి చూడటమే మరి దానికి నిదర్శనం.

బొగ్గుపొడిని నీళ్ళ మీద జల్లండి. దాని మధ్య బినాకా టూత్ క్రావడం ఒక చుక్క జల్లండి. బినాకా టూత్ ఎంత త్వరగా అన్ని వైపులకి వ్యాపించి నీళ్ళలోని మురికినంతా పక్కపక్కకి నెట్టుతూ నీటిని స్వచ్ఛంగా తేలగా ఎలా చేస్తుందో మీరే చూడండి.

మీ నోటిలో కూడా బినాకా టూత్ పరిగ్గా ఇలాగే పనిచేస్తుంది. దాని తోటి దెబ్బలు వ్యాపించేందే ప్రత్యేకమైన పదార్థమే నోటిలో నలు మూలలా జల్లే వ్యాపించి దంతక్షయాన్ని కలిగించే మాక్క క్రిములను నిర్మూలించి నోటినుంతి దుర్వాసనలు రాకుండా కాపాడుతుంది.

బినాకా టూత్ పేస్ట్

Binaca top

మీకు సంపూర్ణ నోటి రక్షణ నిస్తుంది.

ANB-CBT-1-14-78-TL

కడుపు నొప్పి బాధకు సరియైన ఔషధం!

మరియు దగ్గు, జలుబు, కలరా, మలేరియా మరి ఏ వ్యాధినైన నివారిస్తుంది.

ఒక ఔన్సు నీటిలో 8 చుక్కలు

జిందా తిలిస్మాత్

ను పోసి త్రాగండి

జిందా తిలిస్మాత్ 50 సంవత్సరముల నుండి ప్రఖ్యాతి గాంచిన ఔషధం మీరు కూడా దీనిని ఉపయోగించండి

aa/ZT/77

విజయవాడలో నేటి సినిమాలు

అలంకార్	—	నిలో కృష్ణుడి
అప్సరా	—	సర్కస్ కిలాడీలు
అమర	—	డ్రైవ్‌గారల్ (హిం
దుర్గా కళామందిరం	—	తాయుడు బాబు
జైహింద్	—	ఇంద్రధనుస్సు
„ 11 గం.		ఏక్‌సే బఢ్‌కర్ ఏక్(హిం)
కళ్యాణి, కవిత	—	బ్రంక్స్‌ఆఫ్ డెత్(ఇం)
కనకదుర్గ	—	విప్రనారాయణ
„ 11 గం.	—	బంగారుపాప
లక్ష్మి	—	పట్టపాపం
లిలామహల్	—	లాగన్స్‌గన్ (ఇం
మయూరి	—	కొంగుకొలువు
నవజీవన్	—	భువనసుందరి కథ
నేచా	—	ఇంకుమనిషి
పద్మరంగా	—	జీలాబాబ (హిం
రాధ	—	స్వాతి ఆయ్యప్ప
రాజకుమారి	—	అనుకున
రామా	—	దేవుడిలా కనిపించాడు
శాంతి	—	తల్లి చల్లని తైవం
„ 12 గం		హమ్ కిసీసే కమ్ నహీం (హిం)
సప్తగిరి	—	పుణ్యవంతుడు
శివనాగ్	—	ధర్మయుద్ధం
„ 11 గం.		స్వాతి ఆయ్యప్ప
సిరిగల	—	పోలా 70 గం ఎ (హిం
సుందర్ థియేటర్	—	దేవుడుచేసిన మనుషులు
విజయ	—	పూర్వజన్మబంధువులు
వినోద	—	భావావిజయం
„ 12 గం		ఎర్రకోట దీరడ

పటమాట

మురా మహాలక్ష్మి	—	అమెరిక
జ్యోతి	—	నాం టీసీ కంబడి
కిరణ్ దాస	—	మెరుపుదాడి
రామకృష్ణ	—	నటసార్వభౌ

గొల్లపూడి

రామచంద్ర	—	అమరదీపం
		గుణదల
సంగీత	—	యువగాం
		పోరంకి
జివిరా	—	కడవరామిడి

నలుగురు బందిపోట్లతో పోరాడిన వృద్ధుడు

ఒడిశా, ఫిబ్రవరి 10: ఇక్కడ సమీపంలోని సురపు గ్రామంలో 65 ఏళ్ల వృద్ధుడొకరు ఒంటరిగా నలుగురు బందిపోటు దొంగలతో పోరాడి — తన ఇంట్లో జరిగే దోపిడీ ప్రయత్నాన్ని విఫలం చేయగలిగాడు.

వరండాలో పడుకుని వున్న శ్రీ శివ ప్రసాదు మిశ్రా ఇంట్లో అలికిడిక లేచి చూచేసరికి దొంగ పిస్టలు గురిచేసి, పలో దొంగ టార్చి లైటుతోను కనిపించారు. దొంగపై విరుచుకు పడి పిస్తోలును మిశ్రా లాక్కొనగా — మరో దొంగ మిశ్రాను కత్తితో గాయపరిచాడు. గాయపడిన మిశ్రా ప్రతిఘటనలో దొంగలముగురూ పలుగురు తప్పించుకొని పారిపోయారు. మిశ్రా పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

శ్రీమతి గాంధీ వర్గంపై దళితవర్గాల ఆందోళన

ఫిబ్రవరి 15 న నిరసనదినం: శ్రీ రామ్‌ధన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10. షెడ్యూలు కులాలు, బలహీనవర్గాల ఎడ శ్రీమతి గాంధి ఆమె పార్టీ చూపుతున్న అవమానకర ప్రవర్త

ఫిబ్రవరి 24 విడుదల! ఉదయం ఆటతో

వసంత నవ్విందంటే పున్నమి కావాల
కోసంత చూసిందంటే కడతేరే పొంగాల

కె.నరసింహం నాయుడు సమర్పించు
యువ చిత్ర

సీతామాలక్ష్మి

దర్శకత్వం
కె.విశ్వనాథ్ B.Sc.,
నిర్మాత
కె.మురారి
సంగీతం కె.వి.మహాదేవన్

లక్ష్మీ ఫిలింస్

రాయలసీమ శ్రీరమణా మూవీస్ విశాఖపట్నం జిల్లా విజయ నిర్మల పిక్చర్స్ మైసూరు మంజునాథ కంబైన్స్ తమిళనాడు: సెవన్ హిల్స్ బిస్సా, నార్త్ ఇండియా: రవిశంకర్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్

కృష్ణా జిల్లా హక్కుదార్లు: లక్ష్మీ పిక్చర్స్ ఎంటర్ ప్రైజెస్, విజయవాడ. నెల్లూరు జిల్లా హక్కుదార్లు: శ్రీ మాధవతి ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్, కోవూరు.

ఈ మధ్యకాలంలో విడుదలై అనే పరీక్షలో 100/100 మార్కులు తెచ్చుకున్న తొలి బ్లాక్ & వైట్ సినిమాస్కోప్ చిత్రం

గిరిబాబు సమర్పించు

50 వ రోజు

జయభేరి ఆర్ట్ పిక్చర్స్

తెనాలి రామకృష్ణ బి.ఎ., బి.ఎల్.

సినిమాస్కోప్

సంగీతం చక్రవర్తి
కాయ దేవరాజ్
మాటలు జంధ్యాల
కూర్పు కందస్వామి

తూర్పుగోదావరి జిల్లా హక్కుదార్లు: సుధా చరిత ఫిలింస్ (విజయవాడ)
గుంటూరు, నెల్లూరు జిల్లాలకు: కరూధిని ఎంటర్ ప్రైజెస్ (బంగోలు)
బిస్సా: సాయిలక్ష్మి ఫిలింస్
మైసూరు: ప్రసాద్ మదారీస్

కథ, స్క్రీన్ప్లే, దర్శకత్వం: కొమ్మినేని

నిర్మాతలు: మాగంటి వెంకటేశ్వరరావు, అన్నంగి నాగేశ్వరరావు సహనిర్మాతలు: యర్రాప్రగడ గిరిరావు, జి.జి.సత్యనారాయణ

THARAKARAMA

మీ అభిమానులతో గిరిబాబు సమర్పించు మరొక అద్వితీయ కానుక సినిమాస్కోప్ చిత్రం

త్వరలో భారీ ఎత్తున ప్రారంభం

తారకరామ
నవభారత్.... శ్రీ తారకరామ

కథ: గిరిబాబు స్క్రీన్ప్లే-దర్శకత్వం: కొమ్మినేని మాటలు: జంధ్యాల సంగీతం: చక్రవర్తి